www.aakshitha.com

People's voice

అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

AKSHITHA TV

ప్రతిక్షణం... ప్రజాపక్షం

epaper.aakshitha.com

akshithanews akshithatelugudaily

సంపుటి : 14 సంచిక : 252 | శనివారం 18, మే 2024 | చీఫ్ ఎడిటర్ : యం.దాస్ | నల్లగొండ | హైదరాబాద్ | ఖమ్మం | వరంగల్ | మహబూబ్‌నగర్ | అమరావతి | పేజీలు : 8 , + ట్యాబ్ 8 వెల : రూ.5.00




# మేం హ్యాట్రిక్ విజయం సాధించబోతున్నాం

- ఇండియా కూటమి బలహీనతే మా బలం
- రామాలయాన్ని బుల్‌డోజర్లతో కూలుస్తామంటున్నారు
- అలాంటి వారికి ఓటర్లు బుద్ధి చెప్పాలి
- బుల్‌డోజర్ల ఉపయోగం యోగి నుంచి తెలుసుకోవాలి
- యూపి ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోడీ విమర్శలు

రాయబరేలి ప్రజలు ప్రధానిని ఎన్నుకుంటారంటూ కాంగ్రెస్ నేత ఒకరు చెప్పడాన్ని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఎద్దేవా చేశారు. మోదీ ప్రభుత్వం 'హ్యాట్రిక్' సాధించి తీరుతుందని అన్నారు. ప్రజలు అభివృద్ధికి పట్టం కడతారని అన్నారు. 'ఇండియా' కూటమి నేతలు ఒక్కొక్కరే జారుకుంటున్నారని అన్నారు.

వివరాలు 2లో..





## కేజ్రీవాల్ క్షమాపణలు చెప్పాలి: కేంద్ర మంత్రి సీతారామన్

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

ఆమ్ ఆద్మీ పార్టీ ఎంపీ స్వాతి మాలివాల్‌పై దాడి జరిగిన ఘటనలో ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ క్షమాపణలు చెప్పాలని కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ డిమాండ్ చేశారు. ఇవాళ ఆమె ఢిల్లీలో మీడియాతో మాట్లాడారు. మాలివాల్‌పై దాడికి పాల్పడిన వ్యక్తి బిభవ్ కుమార్‌తోనే సిగ్గులేకుండా కేజ్రీవాల్ తిరుగుతున్నట్లు మంత్రి ఆరోపించారు. ఆమ్ ఆద్మీ పార్టీ కన్వీనర్ ఈ అంశంపై పెదవి విప్పాలన్నారు. ఆయన క్షమాపణలు చెప్పాలని కోరారు. మహిళలకు వ్యతిరేకంగా ఆమ్ ఆద్మీ పార్టీ ఉన్నట్లు ఆమె ఆరోపించారు.



## కవితపై రాజకీయ దురుద్దేశ్యంతో కేసులు

ఆమె ధైర్యంగా ఉన్నారన్న ప్రవీణ్ కుమార్ ఉదయం తీహార్ జైలులో కవితతో భేటీ

వార్త 2లో

## హైదరాబాద్‌లో కారు భీభత్సం.. ఒకరు మృతి



**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

మాదాపూర్‌లో కారు బీభత్సం సృష్టించింది. శుక్రవారం తెల్లవారు జామున అతివేగంతో దూసుకొచ్చి కారు రోడ్డుపై పాలు అమ్ముతున్న వారిపైకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో ఒకరు మృతిచెందగా, మరొకరికి తీవ్ర గాయలయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకున్నారు. క్షతగాత్రుడని దవాఖానకు తరలించారు. డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నారు. అతడు మద్యం మత్తులో ఉన్నట్లు అనుమానిస్తున్నారు.

## అమేథీ నుంచే రాజకీయ ఓనమాలు

- తనకు ఈ ప్రాంతంతో విడదీయరాని అనుబంధం
- అమేథీతోనే ఉన్నాను.. ఉంటాను కూడా
- ఎన్నికల ప్రచారంలో రాహుల్ ఉద్వేగం

వార్త 2లో





కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ అమేథీపై తనకున్న అభిమానాన్ని చాటుకున్నారు. అమేథీ నుంచే తాను రాజకీయాలు నేర్చుకున్నానని, తాను వారితోనే ఉన్నానని, ఉంటానని చెప్పారు. ఉత్తరప్రదేశ్‌లోని అమేథీలో కాంగ్రెస్, ఇండియా కూటమి అభ్యర్థి కేఎల్ శర్మ తరపున శుక్రవారంనాడు ఎన్నికల ప్రచార సభలో రాహుల్ గాంధీ పాల్గొన్నారు. రాహుల్‌తో పాటు అఖిలేష్ కూడా ప్రచారానికి హాజరయ్యారు.

## ఉత్తరప్రదేశ్‌లో మా కూటమి 40 సీట్లు గెలుస్తుంది : డీకే శివకుమార్

ఈ లోక్‌సభ ఎన్నికల్లో ఉత్తరప్రదేశ్‌లోని మొత్తం 80 లోక్‌సభ స్థానాలకుగాను తమ కూటమి 40 స్థానాలు గెలుస్తుందని కాంగ్రెస్ సీనియర్, కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ అన్నారు. ఉత్తప్రదేశ్‌లో కాంగ్రెస్ పార్టీ, ఇండియా కూటమి మంచి స్థితిలో ఉన్నాయి. ఈ లోక్‌సభ ఎన్నికల్లో మేం 40 సీట్లు గెలుస్తాం' అని ఆయన వ్యాఖ్యానించారు.

వార్త 2లో

## సులభతర వాణిజ్యానికి కట్టుబడి ఉన్నాం: మంత్రి శ్రీధర్‌బాబు

**హైదరాబాద్,**

పెట్టుబడిదారులు, నిర్మాణ సంస్థలు, రియల్ ఎస్టేట్ రంగానికి ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. సులభతర వాణిజ్య విధానానికి కట్టుబడి ఉన్నామన్నారు. ప్రతి పౌరుడూ లబ్ధి పొందేలా తమ కార్యక్రమాలు ఉంటాయని, దీర్ఘకాలిక వ్యూహాలతో ముందుకెళుతున్నామని చెప్పారు. ఓ ప్రాపర్టీ షోలో మాట్లాడుతూ.. గ్రీన్ బిల్డింగ్స్ గురించి కొనుగోలుదారులకు నిర్మాణ సంస్థలు అవగాహన కల్పించాలని సూచించారు. 2003లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో వీటి నిర్మాణం ప్రారంభమైంది. ప్లాస్టిక్ వినియోగంపై కేంద్రంలోని నాటి మన్మోహన్ సింగ్ నేతృత్వంలోని నాటి కాంగ్రెస్ సర్కార్ కఠిన చట్టాలను తీసుకొచ్చిందని గుర్తుచేశారు. గతంలో తాను పౌర సరఫరాల శాఖ మంత్రిగా ఉన్నప్పుడు ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించేందుకు ఆకస్మిక తనిఖీలు చేశాననీ శ్రీధర్ బాబు గుర్తుచేశారు.



## ప్రజలు లబ్ది పొందేలా రియల్ ప్రోత్సాహకాలు

వార్త 8లో





## ప్రాంతీయ భావోద్వేగాలను తక్కువ చేయరాదు

- దక్షిణాదిలో ప్రాంతీయ పార్టీలదే ప్రాబల్యం
- బిఆర్ఎస్‌కు అనుకూలంగా విజయశాంతి వ్యాఖ్యలు

వార్త 2లో

## నేడు తెలంగాణ కేబినేట్ భేటీ

సచివాలయంలో సిఎం రేవంత్ అధ్యక్షతన సమావేశం రుణమాఫీ, విభజన అంశాలతో పాటు పలు సమస్యలపై చర్చ

వార్త 2లో



# కవితపై రాజకీయ దురుద్దేశ్యంతో కేసులు

### ఆమె ధైర్యంగా ఉన్నారన్న ప్రవీణ్ కుమార్

### ఉదయం తీహార్ జైలులో కవితతో భేటీ

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

లిక్కర్ స్కామ్‌లో అరెస్టై జైల్లో ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితతో బీఆర్ఎస్ నేతలు ములాఖత్ అయ్యారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, బాల్క సుమన్ పది గంటలకు తీహార్ జైలుకు వెళ్లి ఆమెతో మాట్లాడారు. జైలులో కవితతో సమావేశం అనంతరం మీడియాతో మాట్లాడిన ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్...' కవిత చాలా ధైర్యంగా ఉన్నారు. నిర్దోషిత్వాన్ని నిరూపించుకుంటాననే నమ్మకంతో ఉన్నారు. రాజకీయ దురుద్దేశంతో పెట్టిన కేసులని లాయర్‌కి నోటీసులు ఇవ్వకుండా సీబీఐ అరెస్టు చేసిరంటేనే ఎంత దారుణంగా ఉన్నారో అర్థం అవుతుంది. రాత్రికి రాత్రి జడ్జిని మార్చారు. రాష్ట్ర ఆదాయాన్ని పెంచుకోవడానికి ఆ ప్రభుత్వాలు పాలసీలు రూపొందిస్తారు, అందులో ఉన్నవాళ్ళందరిని దోషులుగా చేరుస్తామంటే ఎలా?. రైతు చట్టాలు సహా అనేక పాలసీలు మోడీ తీసుకొచ్చారు. అవి ఎవరి ప్రయోజనాలకోసం తీసుకొచ్చారని అన్నారు. కవిత దగ్గర నుంచి ఒక్క రూపాయి డబ్బు దొరక్కుండా పీఎంఎల్‌ఏ ఎలా వర్తిస్తుందని ప్రవీణ్‌కుమార్ ప్రశ్నించారు. లంచం డిమాండ్ చేసినట్లు ఆధారాలు లేవని... అవినీతి నిరోధక చట్టం ప్రకారం సీబీఐ ఎలా అరెస్ట్ చేస్తారని నిలదీశారు. వాళ్ళ పేర్లు, వీళ్లా పేర్లు చెప్పండి అంటూ కవితపై అధికారులు ఒత్తిడి తెస్తున్నట్లుగా కవిత చెప్పారు. ఈడీ దుర్మార్గంగా వ్యవహరిస్తోంది. బీజేపీ లో చేరినవారిపై ఒకలా, చేరనివారిపై మరోలా సెలెక్టివ్ గా ఈడీ వ్యవహరిస్తోంది. విపక్షాల గొంతు నొక్కేందుకు సీబీఐ, ఈడీ ని బీజేపీ వాడుకుంటుంది. బాల్క సుమన్ మాట్లాడుతూ... 'కవిత మానసికంగా బలంగా ఉన్నారు. విపక్ష నాయకులను అణిచివేయలనే అన్యాయంగా కవితను ఈకేసులో ఇరికించారు. న్యాయస్థానలపై నమ్మకం ఉంది, న్యాయం జరుగుతుందనే ఆశాభావంతో ఉన్నారు. బీజేపీకి ఎవరు ఎదురు ఉండకూడదనే ప్రతిపక్షాలను భయభ్రాంతులకు గురిచేసింది. ఢిల్లీ లిక్కర్ కేసు కేసే కాదు, అదొక పాలసీ... దాన్ని బూచిగా చూపించి తెలంగాణలో బిఆరెస్, ఢిల్లీలో ఆప్ పార్టీని దెబ్బతీసే కుట్ర. లిక్కర్ పాలసీతో ఢిల్లీ ప్రభుత్వానికి లాభమే జరిగింది. బీజేపీ వంటకాన్ని వండి....సీబీఐ, ఈడీని ఆప్, బిఆరెస్ మీదకి వదిలింది. ఇలాంటి కేసులతో మమ్మల్ని భయభ్రాంతులకు గురి అవుతామనే భ్రమలో బీజేపీ నేతలు ఉన్నారు, కానీ భయపడే ప్రసక్తే లేదు. దేశంలో పాసిస్ట్ పాలన నడుస్తుంది. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ ఘోరంగా దెబ్బతిన్నది. బీజేపీ 220 సీట్లు దాటదు. వచ్చేది సంకీర్ణ ప్రభుత్వమే. ప్రతిపక్షాల నేతలను జైల్లో పెట్టి ప్రజాతీర్పును వారికి అనుకూలంగా మార్చుకునే ఎత్తుగడలకు ప్రజలు సరైన రీతిలో తీర్పు చెప్పనున్నారు. బీజేపీ కి వ్యతిరేకంగా ఎన్ని కేసులు పెట్టిన తలవంచకుండా పోరాటం చేస్తాం. మొండిగానే పోరాడుతామని కవిత చెప్పారు.

# ఉత్తరప్రదేశ్‌లో మా కూటమి 40 సీట్లు గెలుస్తుంది : డీకే శివకుమార్

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

ఈ లోక్‌సభ ఎన్నికల్లో ఉత్తరప్రదేశ్‌లోని మొత్తం 80 లోక్‌సభ స్థానాలకుగాను తమ కూటమి 40 స్థానాలు గెలుస్తుందని కాంగ్రెస్ సీనియర్, కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ అన్నారు. ఉత్తప్రదేశ్‌లో కాంగ్రెస్ పార్టీ, ఇండియా కూటమి మంచి స్థితిలో ఉన్నాయి. ఈ లోక్‌సభ ఎన్నికల్లో మేం 40 సీట్లు గెలుస్తాం' అని ఆయన వ్యాఖ్యానించారు. తాను తమ పార్టీ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేను ఇప్పుడే కలిశానని, మా 10 గ్యారంటీల గురించి ఆయన ముందు ప్రస్తావించానని డీకే చెప్పారు. ఈ సందర్భంగా ఖర్గే మరో హామీని ప్రకటించారని తెలిపారు. పేదలకు ప్రతి నెల అదనంగా 10 కిలోల ఉచిత బియ్యం ఇవ్వనున్నట్లు ప్రకటన చేశారని వెల్లడించారు. మేం ఇచ్చిన హామీలన్ని ప్రజాసంక్షేమానికి ఉపకరించేవిగా ఉన్నందున లోక్‌సభ ఎన్నికల ఫలితాలు మాకే అనుకూలంగా ఉండబోతున్నాయని అన్నారు. కాగా, ఉత్తరప్రదేశ్‌లో మొత్తం 80 లోక్‌సభ స్థానాలు ఉన్నాయి. బీఎస్పీకి, సమాజ్‌వాదీ పార్టీకి, బీజేపీకి ఎక్కువ ఓటు బ్యాంకు ఉంది. ఇప్పుడు సమాజ్ వాదీ ప్రతిపక్ష ఇండియా కూటమిలో భాగస్వామిగా ఉంది. ఈ నేపథ్యంలో ఈ ఎన్నికల్లో తమ కూటమికి 40 సీట్లు వస్తాయని డీకే ధీమా వ్యక్తం చేశారు. 2019లో బీఎస్పీ, ఎస్పీ, ఆరెల్డీ కలిసి కూటమిగా బరిలో దిగాయి. ఆ కూటమికి 15 సీట్లే వచ్చాయి. ఎన్డీఏ కూటమి 64 స్థానాల్లో విజయం సాధించింది. కాంగ్రెస్‌కు ఒక్క సీటు మాత్రమే వచ్చింది. ఈసారి కాంగ్రెస్, ఎస్పీ ఇండియా కూటమిగా బరిలో ఉన్నాయి. బీఎస్పీ ఒంటరిగా పోటీ చేస్తున్నది.

# ప్రాంతీయ భావోద్వేగాలను తక్కువ చేయరాదు

### దక్షిణాదిలో ప్రాంతీయ పార్టీలదే ప్రాబల్యం

### బిఆర్ఎస్‌కు అనుకూలంగా విజయశాంతి వ్యాఖ్యలు

**హైదరాబాద్,అక్షిత ప్రతినిధి :**

రాజకీయాల్లో కొంత కాలంగా సైలెంట్ గా ఉన్న విజయశాంతి హఠాత్తుగా బీఆర్ఎస్‌కు మద్దతుగా తెరపైకి వచ్చారు. పార్లమెంట్ ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ ఉండదని కిషన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను విజయశాంతి ఖండించారు. ప్రాంతీయ భావోద్వేగాలు ప్రజా మనోభావాలను వారి ఆత్మాభిమానం వైపు నడిపిస్తూనే వస్తుండడం దక్షిణాది రాష్ట్రాల సహజ విధానమననారు. ఈ దక్షిణాది స్వీయ గౌరవ అస్థిత్వ సత్యం కాంగ్రెస్ అర్థం చేసుకున్నట్లు, బీజేపీ కనీసం ఆలోచన చెయ్యని అంశం బహుశా కిషన్ రెడ్డి గారి ప్రకటన భావం అని చెప్పుకొచ్చారు. నిజానికి ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ ఉండదని బీజేపీ నేతలే కాదు కాంగ్రెస్ నేతలు కూడా విమర్శలు గుప్పిస్తున్నారు. అయితే విజయశాంతి కాంగ్రెస్ పార్టీ అర్థం చేసుకుందని.. బీజేపీ నేతలే అర్థం చేసుకోలేదన్నట్లుగా సోషల్ మీడియాలో స్పందించారు. ప్రస్తుతం విజయశాంతి కాంగ్రెస్ పార్టీలో ఉన్నారు. గత ఎన్నికలకు ముందు ఆమె బీజేపీ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరారు. కానీ కాంగ్రెస్ పార్టీ ఆమెను పట్టించుకోలేదు. అసెంబ్లీ ఎన్నికల్లో పోటీకి ఆమె పేరు పరిగణనలోకి తీసకోలేదు. పార్లమెంట్ ఎన్నికల్లోనూ పట్టించుకోలేదు. కనీసం ప్రచారానికి కూడా పిలువలేదు. కాంగ్రెస్ తీరుపై ఆమె అసంతృప్తిలో ఉన్నట్లుగా ప్రచారం జరుగుతోంది. విజయశాంతి సొంత పార్టీ ద్వారా రాజకీయాల్లోకి వచ్చినప్పటికీ తర్వాత తన పార్టీని టీఆర్ఎస్ లో విలీనం చేశారు. మెదక్ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి టీఆర్ఎస్ తరపున ఎంపీగా గెలిచారు. పెద్ద ఎత్తున తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నారు. పార్లమెంట్ లో పోరాడారు. తెలంగాణ ఇస్తే.. టీఆర్ఎస్ ను కాంగ్రెస్ లో విలీనం చేస్తామని కేసీఆర్ ప్రకటించారు. అయితే తెలంగాణ ఏర్పాటు తర్వాత అలా చేయలేదని విజయశాంతి బీఆర్ఎస్ ను వీడి కాంగ్రెస్ లో చేరారు. కాంగ్రెస్ తరపున మెదక్ అసెంబ్లీకి పోటీ చేసి ఓడిపోయారు. ఆ తర్వాత ప్రత్యక్ష రాజకీయాల్లో పాల్గొనకపోయినప్పటికీ.. కాంగ్రెస్ లోనే కొనసాగారు. 2018 ముందస్తు ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రచార కమిటీ చైర్మన్ గా ఉన్నారు. అయితే ఆ ఎన్నికల్లో కాంగ్రెస్ ఓడిపోయింది. ఆ తర్వాత బీజేపీలో చేరిపోయారు. బీజేపీలో చేరినా ఎన్నికల వరకూ ఉండలేదు. బీఆర్ఎస్ ను ఓడించే పార్టీ కాంగ్రెస్సేనని అనుకుని మళ్లీ ఆ పార్టీలో చేరారు. ఇన్ని పార్టీలు మారడం వల్ల ఆమెకు రాజకీయాల్లో ప్రాధాన్యత తగ్గుతూ వచ్చింది. తాజాగా బీఆర్ఎస్ కు మద్దతుగా మాట్లాడుతూండటం ఆసక్తికరంగా మారింది.

# మేం హ్యాట్రిక్ విజయం సాధించబోతున్నాం

### ఇండియా కూటమి బలహీనతే మా బలం

### రామాలయాన్ని బుల్‌డోజర్లతో కూలుస్తామంటున్నారు

### అలాంటి వారికి ఓటర్లు బుద్ధి చెప్పాలి

### బుల్‌డోజర్ల ఉపయోగం యోగి నుంచి తెలుసుకోవాలి

### యూపి ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోడీ విమర్శలు





**లక్నో,అక్షిత ప్రతినిధి :**

రాయబరేలి ప్రజలు ప్రధానిని ఎన్నుకుంటారంటూ కాంగ్రెస్ నేత ఒకరు చెప్పడాన్ని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఎద్దేవా చేశారు. మోదీ ప్రభుత్వం 'హ్యాట్రిక్' సాధించి తీరుతుందని అన్నారు.ప్రజలు అభివృద్ధికి పట్టం కడతారని అన్నారు. 'ఇండియా' కూటమి నేతలు ఒక్కొక్కరే జారుకుంటున్నారని అన్నారు. సమాజ్‌వాదీ పార్టీ రాజకుమారుడు అఖిలేష్ యాదవ్ ఒక కొత్త ఆంటీ (మమతా బెనర్జీ) గొడుగు కింద చేరారు. ఆ కొత్త ఆంటీ పశ్చిమబెంగాల్‌లో ఉంది. మీకు బయట నుంచి మద్దతు ఇస్తామని ఆ కొత్త ఆంటీ ఇండియా కూటమికి చెబుతోందని మోదీ వ్యాఖ్యానించారు. దేశాన్ని మెరుగుపరచేందుకు బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే ఒకవైపు, దేశంలో అస్థిరత సృష్టించేందుకు ఇండియా కూటమి ఒకవైపు ఉందని, ఎన్నికలు నడుస్తున్న కొద్దీ ఇండియా కూటమి నేతలు ఒక్కొక్కరే కూటమి నుంచి జారిపోరుతున్నారని చెప్పారు. కేంద్రంలో రాబోయే కొత్త ప్రభుత్వంలో పేదలు, యువకులు, మహిళలు, రైతుల కోసం ఎన్నో పెద్దపెద్ద నిర్ణయాలు తీసుకోనున్నామని మోదీ చెప్పారు. జాతీయ ప్రయోజనాలకు బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే అంకితమైందని చెప్పారు. ఇండియా కూటమి నేతలు ప్రధానులవుతామంటూ పగటి కలలు కంటున్నారని ఎద్దేవా చేశారు. తాను 'హ్యాట్రిక్' కొట్టేందుకు, సమాజంలోని అన్నివర్గాల కోసం పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నానని చెప్పారు. 500 ఏళ్ల తర్వాత రామాలయం కల సాకారమైందంటే దానికి ప్రజల ఓటు బలమే అందుకు కారణమని అన్నారు. రామమందిరంపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును తోసిరాజనేందుకు, మందిరంపై బుల్‌డోజర్ నడిపేందుకు కాంగ్రెస్ సిద్ధంగా ఉన్నట్టు తమకు తెలిసిందని, న్యాయబద్ధంగా బుల్డోజర్ నడిపించడం ఎలాగో యోగి ఆదిత్యనాథ్ నుంచి కాంగ్రెస్ వాళ్లు తెలుసుకోవాలని సూచించారు. ఇండియా బ్లాక్‌కు ప్రజలు ఓటు వేసి అధికారం ఇస్తే, ఎస్సీ, ఎస్టీ, ఆదివాదీ, ఓబీసీల రిజర్వేషన్లను లాక్కొని తమ ఓటర్లకు ఇవ్వడం ద్వారా బుజ్జగింపు రాజకీయాలకు పాల్పడుతుందని హెచ్చరించారు. ప్రధానమంత్రి యూపీలోని ఫతేపూర్, హమీర్‌పూర్‌లోనూ శనివారంనాడు బహిరంగ సభల్లో పాల్గొంటున్నారు.

# నేడు తెలంగాణ కేబినేట్ భేటీ

### సచివాలయంలో సిఎం రేవంత్ అధ్యక్షతన సమావేశం

### రుణమాఫీ, విభజన అంశాలతో పాటు పలు సమస్యలపై చర్చ

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

కొద్ది రోజుల విరామం తరవాత తెలంగాణ మంత్రి వర్గం శనివారం సమావేశం అవుతోంది. పార్లమెంట్ ఎన్నికలనేపథ్యంలో ప్రభుత్వ కార్యకలాపాలకు అంతరాయం ఏర్పడింది. కోడ్ కారణంగా ఏ పనీ చేయలేక పోయారు. ఎన్నికలు ముగియడంతో ఇప్పుడు సిఎం రేవంత్, మంత్రులు సచివాలయం నుంచి తమ విధులను నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో శనివారం రాష్ట్ర కేబినేట్ సమావేశం జరుగనుంది. ఇందులో ప్రధానంగా రైతుల రుణమాఫీ, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం తదితర అంశాలపై చర్చించి నిర్ణయం తీసుకోనున్నారు. రాష్ట్ర పునర్విభజన జరిగి పదేండ్లు పూర్తి కానుండటంతో పునర్విభజన చట్టానికి సంబంధించి పెండింగ్‌లో ఉన్నవి, తెలంగాణ, ఏపీ మధ్య అపరిష్కృతంగా ఉన్న అంశాలపై కేబినేట్‌లో చర్చించనున్నారు. . ఉద్యోగులు, ఆస్తులు, అప్పుల విభజనపై నివేదిక ఇవ్వాలని సీఎం రేవంత్.. ఇప్పటికే అధికారులను ఆదేశించారు. రెండు రాష్ట్రాల సయోధ్యతో ఉద్యోగుల బదిలీ సమస్యను పరిష్కరించాలన్నారు సీఎం రేవంత్. క్లిష్టమైన అంశాలపై రాష్ట్ర ప్రయోజనాలు కాపాడేలా కార్యాచరణ ఉండాలని అనుకుంటున్నారు. దీనికి సంబంధించి కేబినెట్ లో కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది. అలాగే ఆగస్ట్ 15లోపు రైతుల రుణమాఫీ చేసి తీరాలని ముఖ్యమంత్రి ఇప్పటికే అధికారులను ఆదేశించారు. అందుకు సంబంధించిన నిధుల సమీకరణపై చర్చించి కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది. తెలంగాణలో దాదాపు 40 లక్షల మంది రైతులు రుణమాఫీ కోసం ఎదురు చూస్తున్నారు. రూ. 2 లక్షల వరకు రుణాలు మాఫీ చేస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చింది. దీని కోసం రూ. 34 వేల కోట్ల వరకు నిధులు అవసరం అవుతాయని అంచనా. రైతు సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి రుణమాఫీ చేస్తామని రేవంత్ రెడ్డి చెబుతున్నారు. ఇంత పెద్ద మొత్తంలో నిధులు ఎక్కడి నుంచి వస్తాయన్న దానిపై రేవంత్‌కు క్లారిటీ ఉందని కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి. ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని అనుకుంటున్నారు. ఆ దిశగా నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది. ధాన్యం కొనుగోళ్ల పురోగతిని సమీక్షించి, వచ్చే ఖరీఫ్ పంటల ప్రణాళికపై చర్చ జరుగనుంది. రాష్ట్ర ఆదాయం పెంచుకునే దిశగా వనరుల సమీకరణ, ఆదాయ పెంపు ప్రత్యామ్నాయాలపై కేబినేట్ లో చర్చిస్తారు. కుంగిపోయిన మేడిగడ్డ, అన్నారం బ్యారేజీల రిపేర్లకు సంబంధించి నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ ఇటీవలే మధ్యంతర నివేదికను సమర్పించింది. నివేదికలోని సిఫారసులు, తదుపరి చేపట్టాల్సిన కార్యాచరణపై ఈ సమావేశంలో చర్చించాలని ముఖ్యమంత్రి నిర్ణయించారు. జూన్ నుంచి కొత్త విద్యాసంవత్సరం ఆరంభమవుతుంది. స్కూల్, కాలేజీల ప్రారంభానికి ముందే అవసరమైన సన్నాహక చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి నిర్ణయించారు. విద్యార్థుల నమోదు, పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్ల పంపిణీ తదితర అంశాలను చర్చించనున్నారు. అలాగే కార్పోరేట్ స్కూళ్ల ఫీజుల నియంత్రణపైనా చర్చించే అవకాశం ఉంది. గత ప్రభుత్వం హయాంలో ఈ విషయంలో అస్సలు పట్టించుకోలేదు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వంద రోజుల పాలన అనంతరం ఎన్నికల కోడ్ వచ్చింది. ఈ వంద రోజుల్లోనే ఐదు గ్యారంటీలను హడావుడిగా అమలు చేశారు. ఆ పథకాల అమలు తీరుపైనా కేబినెట్ లో చర్చించే అవకాశాలు ఉన్నాయి. లోటు పాట్లు ఉంటే సరిదిద్దుకునేందుకు చర్చించనున్నారు. అలాగే నెరవేర్చాల్సిన హామీలు.. స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు.. లోక్ సభ ఎన్నికల పోలింగ్ సరళిపైనా మంత్రులతో .. కేబినెట్ భేటీ అనంతరం రేవంత్ చర్చించే అవకాశం ఉంది.

# అమేథీ నుంచే రాజకీయ ఓనమాలు

### తనకు ఈ ప్రాంతంతో విడదీయరాని అనుబంధం

### అమేథీతోనే ఉన్నాను..ఉంటాను కూడా

### ఎన్నికల ప్రచారంలో రాహుల్ ఉద్వేగం

**అమేథీ, అక్షిత ప్రతినిధి :**

కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ అమేథీపై తనకున్న అభిమానాన్ని చాటుకున్నారు. అమేథీ నుంచే తాను రాజకీయాలు నేర్చుకున్నానని, తాను వారితోనే ఉన్నానని, ఉంటానని చెప్పారు. ఉత్తరప్రదేశ్‌లోని అమేథీలో కాంగ్రెస్, ఇండియా కూటమి అభ్యర్థి కేఎల్ శర్మ తరఫున శుక్రవారంనాడు ఎన్నికల ప్రచార సభలో రాహుల్ గాంధీ పాల్గొన్నారు. రాహుల్‌తో పాటు అఖిలేష్ కూడా ప్రచారానికి హాజరయ్యారు. ఐదో విడత పోలింగ్‌లో భాగంగా మే 20న అమేథీలో పోలింగ్ జరుగనుంది. రాహుల్ తన ప్రసంగంలో 42 ఏళ్ల క్రితం తన తండ్రి రాజీవ్ గాంధీతో కలిసి అమేథీకి వచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. రాజకీయాల గురించి తాను ఏది నేర్చుకున్నా అది ఇక్కడి (అమేథీ) నుంచే నేర్చుకున్నానని, ప్రజలే తనకు నేర్పారని చెప్పారు. తాను తొలిసారి అమేథికి వచ్చిన సమయంలో అప్పుడు రోడ్లు కానీ, అభివృద్ధి కానీ లేదన్నారు. తన తండ్రికి, అమేథీ ప్రజలకు మధ్య ఉన్న ప్రేమానుబంధానికి తానే సాక్షినని చెప్పారు. తాను కూడా ఇదే తరహా రాజకీయాలను పాటిస్తున్నానని తెలిపారు. తాను రాయబరేలి నుంచి పోటీ చేస్తున్నప్పటికీ అమేథీతో మొదట్నించీ తనకున్న అనుబంధం చెక్కుచెదరరదని, ఎప్పటికీ అమేథీ ప్రజల వెన్నంటి ఉంటానని చెప్పారు. 2024 లోక్‌సభ ఎన్నికలు చాలా కీలకమని రాహుల్ తెలిపారు. ఒక రాజకీయ పార్టీ, ఆ పార్టీ నేతలు రాజ్యాంగాన్ని తిరగరాస్తామని, రాజ్యాంగాన్ని బుట్టదాఖలా చేస్తామని తొలిసారి చాలా స్పష్టంగా చెబుతున్నారని పరోక్షంగా బీజేపీని ఉద్దేశించి విమర్శించారు. రాజ్యాంగాన్ని చెరిపేద్దామా? రాజ్యాంగాన్ని తుడిచిపెట్టే శక్తి ఈ ప్రపంచంలో ఎవరికైనా ఉందా? అని ప్రజలను ఉద్దేశించి రాహుల్ ప్రశ్నించారు. రాజ్యాంగాన్ని ప్రజలే పరిరక్షించుకోవాలని, రాజ్యాంగమే ప్రజా వాణి, ప్రజా భవిష్యత్తు అని స్పష్టం చేశారు. ఈ దేశంలో పేద ప్రజలకు ఏది చేసినా, రైతులకు సహాయపడినా, హరిత విప్లవం తెచ్చినా రాజ్యాంగంతోనే సాధించామని చెప్పారు. రాజ్యాంగానికి చరమగీతం పాడాలని నరేంద్ర మోదీ కోరుకుంటున్నారని, రాజ్యాంగం కనుమరుగైతే ఇక ప్రభుత్వ రంగమనేదే ఉండదని, ఉద్యోగాలు ఉండవని, ద్రవ్యోల్బణం తారాస్థాయికి చేరుకుందని, రిజర్వేషన్లకు స్వస్తి పలుకుతారని, ప్రజల హక్కులు ఒక్కొక్కటి ఊడలాక్కుంటారని రాహుల్ హెచ్చరించారు. కేవలం ఎంపిక చేసిన 22-25 మంది కుబేరుల కోసం రైతులు, కార్మికులు, యువత, తల్లులు, సోదరీమణుల హక్కులను హరిస్తారని ఆరోపించారు.లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ 140 సీట్లు సాధించడం కూడా కష్టమేనని సమాజ్‌వాదీ పార్టీ చీఫ్ అఖిలేష్ యాదవ్ అన్నారు. నాలుగు విడతల ఎన్నికలు పూర్తయ్యే సరికే బీజేపీ ఓటమిదశకు చేరుకుందన్నారు. వారి రథం మునకలేస్తోందని, 400 సీట్లు తమ లక్ష్యమని నినాదాలిచ్చినా ప్రజలు 140 సీట్లకే పరిమితం చేయనున్నారని చెప్పారు. రాజ్యాంగాన్ని, ప్రజల హక్కులను మార్చాలనుకుంటున్న వారిని ప్రజలే మార్చాలనుకుంటున్నారని అన్నారు. అమేథీలో కాంగ్రెస్ అభ్యర్థిగా గాంధీ కుటుంబం విధేయుడుగా పేరున్న కిషోరి లాల్ శర్మ పోటీ చేస్తుండగా, బీజేపీ అభ్యర్థిగా కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ, బీఎస్పీ అభ్యర్థిగా నాన్హె సింగ్ చౌహాన్ పోటీ పడుతున్నారు.



# జాతీయ ఆరోగ్య మిషన్ ఉద్యోగులకు పెండింగ్ వేతనాలు చెల్లించాలని ఆరోగ్య కమిషనర్ ఆర్.వి. కర్ణన్‌కు వినతి

**వరంగల్ అక్షిత బ్యూరో:**

వరంగల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ సందర్శించిన వైద్య ఆరోగ్య శాఖ కమిషనర్ ఆర్వి కర్ణన్ కి జాతీయ ఆరోగ్య మిషన్ కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు రెండు నెలల పెండింగ్ వేతనాలు మార్చ్,ఏప్రిల్ వేతనాలు వెంటనే చెల్లించాలని వినతి పత్రాన్ని ఏఐటియుసి ట్రేడ్ యూనియన్ నేషనల్ హెల్త్ మిషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా ఆధ్వర్యం లో ఇచ్చారు ఆర్.బీ.ఎస్.కె. డాక్టర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ గుండా రవీందర్ ఏడు నెలల



పి.ఆర్.సి ఏరియర్స్ ఇవ్వాలని వినతి పత్రం అందజేశారు. కమిషనర్ ఆర్వి కర్ణన్ మాట్లాడుతూ సాధ్యమైనంత త్వరగా పరిష్కారం దిశగా జీతాలు చెల్లిస్తారని ఉద్యోగులకు హామీ ఇచ్చారు .ఈ కార్యక్రమంలో ఆర్. బి.ఎస్.కే. డాక్టర్స్ అసోసియేషన్ కోశాధికారి డాక్టర్ దుర్గాప్రసాద్, మేనేజర్ మేర్గు అనిల్ కుమార్ , ఎన్ హెచ్ ఎం రాష్ట్ర ఎగ్జిట్ కమిటీ మెంబర్ నుర సంపత్ కుమార్ , సైకాలజిస్ట్ ప్రశాంత్, ఫిజియోథెరపిస్ట్ పవన్ తదితరులు పాల్గొన్నారు.

## సూర్యాపేట పట్టణంలోని పాత జాతీయ రహదారి పనులను పరిశీలించిన అడిషనల్ కలెక్టర్ ( లోకల్ బాడీస్) చౌక్క ప్రియాంక



**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి:**

సూర్యాపేట పట్టణంలో ఎస్.వి .కళాశాల నుండి పి.ఎస్.ఆర్ సెంటర్ వరకు జరిగిన రోడ్డు విస్తరణ లో భాగంగా చేప్పట్టిన అభివృద్ధి పనులను జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) చౌక్క ప్రియాంక పరిశీలించి పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఇంకా అసంపూర్తి వున్న పనులను వెంటనే పూర్తి చేయించాలి అని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఇ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ బోళ్ల శ్రీనివాస్, ఇ.ఇ.జి.కె.డి.ప్రసాద్, డి.ఇ.సత్యారావు,ఎ.ఇ లు సుమంత్ ,వరుణ్ ,ఎస్.ఎస్.ఆర్.ప్రసాద్, రంజిత్ పాల్గొన్నారు.

## డీ జే యస్ వ్యవస్థాపక అధ్యక్షులు బొజ్జ యాదగిరిని పరామర్శించిన తెలంగాణ రాష్ట్ర ఆయిలిఫాం రైతు సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడు....



**నంగునూరు, అక్షిత ప్రతినిధి:**

ఇటీవల ఘనపూర్ గ్రామంలో దళిత జన సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు బొజ్జ యాదగిరి తండ్రి మృతి చెందిన విషయం తెలిసిందే వారి కుటుంబ సభ్యులను రాష్ట్ర ఆయిల్ ఫామ్ రైతు సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడు ఎడ్ల సోమిరెడ్డి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో నంగునూరు మండల్ మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కరెడ్ల లక్ష్మారెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షులు అల్లూరి విజయ రెడ్డి, పాల్గొన్నారు

## బెస్ట్ అవైలబుల్ స్కీం కింద దరఖాస్తుల ఆహ్వానం

**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి:**

సూర్యాపేట జిల్లాలో చదువుతున్న యస్.సి. విద్యార్థినీ/విద్యార్థుల కొరకు 2024-25 విద్యా సంవత్సరమునకు బెస్ట్ అవైలబుల్ స్కీం క్రింద ఇంగ్లిష్ మీడియం 1వ తరగతి ( డే స్కాలర్ ), 5వ తరగతి ( రెసిడెన్సియల్) విద్యార్థినీ/ విద్యార్థుల నుండి ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా షెడ్యుల్డ్ కులముల అభివృద్ధి అధికారి కె. లత శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల విద్యార్థినీ/ విద్యార్థులు వారి తల్లిదండ్రుల వార్షిక ఆదాయం తేది 01.04.2024 తర్వాత రూ. 1,50,000/- లోపు గ్రామీణ ప్రాంతములలో నివసించేవారికి, 2,00,000/- లోపు పట్టణ ప్రాంతములలో నివసించే వారికి ఉండవలెను. కుల, ఆదాయ, జనన ధృవీకరణ పత్రము ( మీ సేవాచే ధృవీకరణ పత్రము సమర్పణ), రేషన్ కార్డ్, ఆధార్ కార్డ్, ప్రస్తుతము చదువుతున్న పాఠశాల బోనోఫైడ్, రెండు పాస్ పోర్ట్ సైజు ఫోటోలతో తేది 18.05.2024 నుండి కార్యాలయ పని దినాలలో జిల్లా షెడ్యుల్డ్ కులముల అభివృద్ధి అధికారి కార్యాలయం, రూమ్ నెం.3, మొదటి అంతస్తు, కలెక్టరేట్ కాంప్లెక్స్, సూర్యాపేట నందు దరఖాస్తు ఫారములుపొందవచ్చు అన్నారు. పూర్తి చేసిన దరఖాస్తు ఫారములను తేది. 07.06.2024 సాయంత్రం 5-00 గంటల వరకు జిల్లా పెడ్యుల్డ్ కులముల అభివృద్ధి అధికారి కార్యాలయము, సూర్యాపేట నందు సమర్పించాలన్నారు.

# బాధితులకు బాసటగా నిలుస్తున్న భరోసా కేంద్రం

## వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా



**వరంగల్, అక్షిత బ్యూరో:**

వరంగల్ పోలీస్ కమిషనరేట్ భరోసా కేంద్రం లైంగిక దాడులకు గురైన బాధితులను అక్కున చేర్చుకోని వారికి అండగా నిలుస్తోందని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో నమోద్కైన లైంగిక దాడుల కేసుల్లో బాధితులు వైద్య, వసతి, ఆర్థిక, న్యాయపరంగా సహకారం అందిస్తున్న భరోసా కేంద్రంలో ఈ కేసుల్లోని నిందితులకు శిక్షలు పడేవిధంగా భరోసా కేంద్రం అధికారులు, సిబ్బంది పనితీరును అభినందిస్తూ తెలంగాణ మహిళా భద్రత విభాగం అడిషనల్ డ్కెరక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ షీకాగోయెల్ జారీచేసిన ప్రశంస పత్రాలను వరంగల్ పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా భరోసా కేంద్రం అధికారులు, సిబ్బందికి అందజేసారు. ఈ సందర్భంగా వరంగల్ పోలీస్ కమిషనర్ ముందుగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ భరోసా కేంద్రం సిబ్బందిని అభినందిస్తూ లైంగిక దాడులకు పాల్పడిన నిందితులకు శిక్షలు పడటంలో భరోసా కేంద్రం సిబ్బంది పనితీరు అభినందనీయమని, ఈ కేంద్రం సిబ్బంది ఇప్పటి వరకు 24కేసుల్లో బాధితులకు బాసటగా నిలవడంతో పాటు నిందితులకు కోర్టు శిక్షలు విధించడంలో కీలకంగా నిలిచారు. అలాగే 335 బాధితులకు మొత్తం కలిపి ఒక కోటి ఇరువై లక్షల రూపాయలను పరిహారం క్రింద అందజేయడంతో పాటు మరో ఎనిమిది మందికి మొత్తం 14 లక్షల16 వేల రూపాయలను పరిహారాన్ని జిల్లా లీగల్ సర్వీస్ అథారీటి అందజేసారని పోలీస్ కమిషనర్ తెలిపారు. ప్రశంస పత్రాలు అందుకున్న వారిలో భరోసా కేంద్రం ఇన్స్‌స్పెక్టర్ సువర్ణ, ఎస్.ఐ శ్రావణి, ఇతర సిబ్బంది నీరజ, నవ్య, సాగరిక, సుమలత,రజిత,పవిత్ర, మౌనిక పాల్గొన్నారు.

## నంబర్ ప్లేట్ లేకుంటే వాహనం సీజ్: తెలంగాణ పోలీస్



**వరంగల్, అక్షిత బ్యూరో:**

ఇటీవల హైదరాబాద్ పరిస ర ప్రాంతాల్లో చైన్ స్నాచింగ్ కేసులు ఎక్కువయ్యాయి. రోడ్డుపై ఒంటరిగా వెళ్తున్న మహిళలను లక్ష్యంగా చేసుకుని కొందరు చైన్ స్నాచర్లు మెడలో వస్తు వులు కట్టేస్తున్నారు.బిఒక్కోసారి మహిళలు తీవ్రంగా గాయపడడమే కాదు.. మృత్యువాత పడు తున్న ఘటనలు అనేకం వెలుగులోకి వస్తున్నాయి. అలాంటి వారిని పట్టుకోవాలంటే పోలీసులకు నెంబర్ ప్లేట్లు చాలా ముఖ్యం.అయితే ఇటీవల ఇలాంటి సందర్భాల్లో సీసీ కెమెరా లను పరిశీలించగా చాలా మంది నంబర్ ప్లేట్ లేని వాహనాలను నడుపు తున్నట్లు తేలింది. కాగా దొంగలు నడిపే బైక్స్, కార్ల నెంబర్ ప్లేట్ కనిపించకుండా చేస్తు.. అర్థం కాని నెంబర్ల ఉపయోగిస్తున్నారు. దీంతో దొంగలను పట్టుకో వడం పోలీసులకు పెద్ద సవాల్‌గా మారింది.ఈ క్రమంలో హైదరాబాద్ పోలీసులు కీలక నిర్ణయం తీసుకున్నారు. నెంబర్ ప్లేట్ లేని వాహనాలను ఎక్కడ పడితే అక్కడ సీజ్ చేయాల ని ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు.ఈ మేరకు స్పెషల్ డ్రైవ్‌లు నిర్వహిస్తున్నారు. సెంట్రల్ జోన్ డీసీపీ ఆధ్వర్యంలో సైఫాబాద్ పోలీసులు చేపట్టిన డ్రైవ్‌లో నంబర్ ప్లేట్లు లేని పలు వాహనా లను ఈరోజు సీజ్ చేశారు. తొలిరోజు 20కి పైగా బైక్‌ల ను సీజ్ చేశారు.సిబుక్ లో ఉన్న కొత్త నంబర్ ప్లేట్లను బిగించిన తర్వాతే వాహనాలను ఇస్తామని పోలీసులు అంటున్నారు.నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడుపుతున్న వారిలో యువతే ఎక్కువని అధికారులు చెబుతున్నారు.ఈ విషయంలో తల్లిదండ్రు లు తమ పిల్లలను అప్రమ త్తం చేయాలని కోరారు. నెంబర్ ప్లేట్ తారుమారు చేసినా, స్టిక్కర్లు కనిపించ కున్నా బండిని సీజ్ చేస్తా మని పోలీసులు వార్నింగ్ ఇచ్చారు.

# బిఆర్ఎస్ శ్రేణులపై పోలీసు వేధింపులు ఆపాలి

**నిబంధనలు అతిక్రమించిన అధికారులపై చర్యలు తీసుకోవాలి**

**వేధింపులు కొనసాగితే ఉద్యమం తప్పదు**

**బిఆర్ఎస్ శ్రేణుల పై దాడులు సహించే ప్రసక్తే లేదు**

**ఓపిక ను ప్రశ్నిస్తే రణ రంగమే**

**అక్రమ అధికారుల చిట్టా త్వరలోనే బట్టబయలు చేస్తాం**

**- బడుగుల లింగయ్య యాదవ్**

**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి:**

సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా బిఆర్ఎస్ నేతలు, కార్యకర్తలపై అక్రమ కేసులు, దాడులు,వేధింపులపై జిల్లా ఎస్పీ ని కలసి వినతి పత్రం అందజేసిన పార్టి జిల్లా అధ్యక్షులు బడుగుల లింగయ్య యాదవ్ బిఆర్ఎస్ న్యాయ విభాగం నేతలు, జతంగి, గొంద్రాల అశోక్, పాల్గోన్న రాష్ట్ర నాయకులు ఒంటెద్దు నరసింహారెడ్డి రెడ్డి, నిమ్మల శ్రీనివాస్ గౌడ్. సూర్యాపేట నియోజకవర్గం తొ పాటు జిల్లా వ్యాప్తంగా బి ఆర్ఎస్ నేతలు కార్యకర్తలపై జరుగుతున్న అక్రమ కేసులు,దాడులను , వేధింపులను వెంటనే ఆపివేయ్యాలని మాజీ రాజ్యసభ సభ్యుడు, సూర్యాపేట జిల్లా బారాసా అద్యక్షుడు బడుగుల లింగయ్య యాదవ్ గారు డిమాండ్ చేశారు. గత కొంతకాలంగా జరుగుతున్న అధికార పార్టి ఆగడాలు, వారి ఆగడాలకు సహకరిస్తున్న పోలీస్ అధికారులపై చర్యలు తీసుకోవాలంటూ జిల్లా పోలీసు కార్యలయం లో ఎస్పీ రాహుల్ హెగ్డే ను కలసి వినతి పత్రం అందజేశారు. కొంతమంది పోలీసు అధికారులు ఉద్దేశ్య పూర్వకంగా బిఆర్ఎస్ నేతలను టార్గెట్ చేస్తూ అసభ్య పదజాలం తొ దూషిస్తున్నారని ఆరోపించారు. వివిధ పనుల పైన, గ్రామస్తులు తరుపున పోలీసు స్టేషన్ల కు వెళితే నిల్చోబెట్టి పరుష పదజాలంతో తో అవమానిస్తున్నారని ఆరోపించారు. చిన్న చితక విషయాలకు కేసులు కడుతూ ఇబ్బంధులకు గురి చేయడం మంచి పద్ధతి కాదన్నారు.. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఒక్క రాజకీయ కేసు కూడా లేదన్నారు. వేధింపులు ఇలానే కొనసాగితే ఉద్యమం తప్పదని హెచ్చరించారు.ఇప్పటికైనా జిల్లా ఎస్పి గారు బిఆర్ఎస్ శ్రేణులపై జరుగుతున్న వేధింపుల విషయం లో జోక్యం చేస్కుని, నిబంధనలు అతిక్రమించిన పోలీసులపై చర్యలు తీసుకోవాలని కోరారు.



# ఎమ్మెల్సీ అభ్యర్థి బరిగెల దుర్గ ప్రసాద్ మహారాజును భారీ మెజారిటీతో గెలిపించండి

**- మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలుపుకు సహకరించాలి**

**- ధర్మసమాజ్ పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా కన్వీనర్ నల్ల నరేందర్ మహారాజ్**

**యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి**



నల్లగొండ ఖమ్మం వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బరిగెల దుర్గ ప్రసాద్ మహారాజు ను గెలిపించుకోవాలి విద్యార్థుల సమస్యలపై పోరాడే వ్యక్తి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని ధర్మసమాజ్ పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా కన్వీనర్ నల్ల నరేందర్ మహారాజ్ కోరారు.యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలో ఉన్నటువంటి బీసీ ఎస్సీ ఎస్టీ పట్టభద్రులారా మే 27న జరగబోయే పట్టభద్రుల ఎన్నికల్లో ధర్మ సమాజ్ పార్టీ నుంచి ఉన్నత విద్యావంతుడు ప్రజల సమస్య పట్ల నిరంతరం కొట్లాడి మహనీయులైనటువంటి పూలే అంబేద్కర్ కాన్షిరం అడుగు జాడల్లో పది సంవత్సరాల నుంచి బహుజనల గుండెల్లో జ్ఞానాన్ని నింపుతూ ఉన్నతంగా వెళుతున్నటువంటి ధర్మసమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి బరిగెల దుర్గ ప్రసాద్ మహారాజును మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని నల్ల నరేందర్ మహారాజ్ ఒక ప్రకటనలో తెలియజేశారు.ఈ విషయాన్ని అందరూ ఉన్నత విద్యావంతులందరూ అర్థం చేసుకొని ఉద్యోగులు,విద్యార్థులు, సామాన్యులు, ఎన్నికల్లో పోటీ చేసి విజయం సాధించాలంటే అగ్రవర్ణ పార్టీల మద్యానికి డబ్బులకు మాయ మాటలకు ప్రలోభాలు పడోద్దని మన ఓటు మనం వేసుకొని ఈ రాజ్యాంగంలో పరిషత్ స్థానం సంపాదించుకోవాలని తెలియజేశారు.

## శ్రీ షిరిడి సాయిబాబా విగ్రహ ప్రతిష్ట..కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి




**వనస్థలిపురం, అక్షిత ప్రతినిధి**

శుక్రవారం బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని విజయపురి కాలనీ ఫేస్ 1 శ్రీశ్రీశ్రీ శిరిడి సాయిబాబా విగ్రహ ప్రతిష్టాపన 22వ వార్షిక ఆరాధన ఉత్సవాల కార్యక్రమానికి బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి హాజరై ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి ఆ షిరిడి సాయిబాబా దివ్య ఆశీస్సులను పొందడం జరిగింది. ఈ కార్యక్రమంలో విజయపురి కాలనీ ఫేస్ కాలనీ అధ్యక్షులు వెంకట రెడ్డి, కాలనీ ఉపాధ్యక్షులు మరియు ఆలయ కార్యదర్శి విష్ణువర్ధన్ రావు ,ఆలయ చైర్మన్ పర్వత రెడ్డి ,మరియు ఆలయ పిఆర్ఓ సాయిరాం , కనకరాజు ,రమణ, శ్రీనివాస రావు, అనిరుద్ మరియు పార్టీ డివిజన్ ఉపాధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, విజయ్, శశిహరి, విజయ్ కుమార్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలి....

**బచ్చన్నపేట మండల కేంద్రంలో ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశం...**



**జనగామ, అక్షిత ప్రతినిధి:**

శుక్రవారం రోజు జనగామ డిసిసి అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి, బచ్చన్నపేట మండల అధ్యక్షులు నూకల బాల్ రెడ్డి అధ్యక్షతన ఉమ్మడి వరంగల్ ఖమ్మం నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక సన్నాహక సమావేశం జనగామ నియోజకవర్గం బచ్చన్నపేట మండలం శ్రీనివాస గార్డెన్ లో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న గెలుపును ఉద్దేశించి ఎన్నికలలో భాగంగా జనగామ నియోజకవర్గానికి కరీంనగర్ తీన్మార్ మల్లన్న టీం జిల్లా అధ్యక్షులు ఇంచార్జ్ గా మహ్మద్ అఖిల్ పాష, మండల అద్యక్షులు నూకల బాల్ రెడ్డిలు మాట్లాడుతూ తీన్మార్ మల్లన్న గెలుపుకు అందరం సమిష్టిగా పనిచేయాలి అని ఓటర్లను రెండవ నెంబర్ పై మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాల్సిందిగా సూచించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బచ్చన్నపేట మండలానికి చెందినటువంటి అన్ని గ్రామాల ఎంపిటిసిలు,మాజీ ఎంపీటీసీ , సర్పంచులు, మండల ఉపాధ్యక్షులు, మండల జనరల్ సెక్రెటరీ, మండల బీసీ ,ఎస్సీ ,ఎస్టీ సెల్ అధ్యక్షులు, మైనార్టీ నాయకులు, అన్ని అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు,అన్ని గ్రామాల అధ్యక్షులు ,ఉపాధ్యక్షులు ,కార్యదర్శిలు ,ప్రధాన కార్యదర్శులు మరియు మాజీ సర్పంచులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మహిళా కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు అందరూ పాల్గొన్నారు.



www.aakshitha.com People's voice అక్షిత AKSHITHA NATIONAL DAILY జాతీయ దినపత్రిక

**సంపాదకీయం...**

# 'సెకి'తో పిపిఎలకు ఎపిఇఆర్‌సి ఆమోదం




అదానీ గ్రూపుకు చెందిన రాజస్థాన్ లోని ప్రాజెక్టుల నుండి 'సోలార్ పవర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా' (సెకి) ద్వారా 7000 మెగా వాట్ల (ఏడాదికి 17,000 మిలియన్ యూనిట్లకు మించకుండా) సౌర విద్యుత్‌ను కొనుగోలు చేసేందుకు ఆంధ్రప్రదేశ్ విద్యుత్ పంపిణీ కంపెనీలు చేసుకున్న విద్యుత్ కొనుగోలు ఒప్పందాలకు రాష్ట్ర విద్యుత్ నియంత్రణ కమిషన్ (ఎపిఇఆర్‌సి) ఆమోదం పొందేవరకు జరిగిన వ్యవహారం ఆద్యంతం వివాదాస్పదంగా నడిచింది. ఎపిఇఆర్‌సి నియంత్రణా ప్రక్రియలో పాటించాల్సిన ప్రాథమిక సూత్రాలైన పారదర్శకత, జవాబుదారీతనం, ప్రజల భాగస్వామ్యాలకు తిలోదకాలిచ్చే వ్యవహారంగా మారింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ఆశ్రిత పెట్టుబడిదారీ విధానానికి మార్గాన్ని సుగమం చేసే వ్యవహారంగా మారింది. సమగ్ర పరిశీలన లేకుండా, బహిరంగ విచారణలు జరపకుండా ఈ ఏర్పాటు వల్ల డిస్కాంల, వినియోగదారుల ప్రయోజనాలకు కలిగే హానిని పరిగణించకుండా, ప్రజా ప్రయోజనం పరిరక్షించాలని కోరుకునేవారు చేసిన వివరమైన నివేదనలను పట్టించుకోకుండా, ప్రభుత్వాల నిర్ణయాలకు ఏకపక్షంగా ఆమోద ముద్ర వేసింది.రాష్ట్ర ప్రభుత్వ ఆదేశం మేరకు డిస్కాంలు చేసిన ప్రతిపాదనలపై ఎటువంటి విచారణ, బహిరంగ విచారణ జరపకుండా, 'సెకి', రాష్ట్ర ప్రభుత్వంతో త్రైపాక్షిక ఒప్పందం చేసుకొనేందుకు ఎపిఇఆర్‌సి, 2021 నవంబర్ 11న వివాదాస్పద అనుమతి ఇవ్వటం తీవ్ర విమర్శలకు గురైంది. అదానీ గ్రూపును ఎంపిక చేస్తూ 'సెకి' అనుసరించిన టెండరు ప్రక్రియను, త్రైపాక్షిక ఒప్పందం చేసుకునేందుకు ఎపిఇఆర్‌సి ఇచ్చిన అనుమతి, చార్జీలను నిర్ణయిస్తూ కేంద్ర విద్యుత్ నియంత్రణ కమిషన్ ( సిఇఆర్‌సి ) ఇచ్చిన ఉత్తర్వును సవాలు చేస్తూ దాఖలైన రెండు పిటిషన్లు ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో పెండింగులో ఉన్నాయి. త్రైపాక్షిక ఒప్పందం చేసుకునేందుకు ఎపిఇఆర్‌సి ఇచ్చిన అనుమతిని, దానికి సమర్ధనగా చేసిన వాదనలను ప్రశ్నిస్తూ, ఆ ఏర్పాటు వల్ల రాష్ట్ర ప్రభుత్వ విద్యుత్ సంస్థలకు, సిబ్బందికి, వినియోగదారులకు వాటిల్లే నష్టాన్ని వివరిస్తూ, బహిరంగ విచారణలు జరపాలని కోరుతూ 2021 డిసెంబరు 27న 2022-23 సంవత్సరానికి డిస్కాంల వార్షిక ఆదాయ అవసరాలు, చార్జీల ప్రతిపాదనలపై చేసిన నివేదనలలో భాగంగా 16 పేజీల నివేదనలు చేశాము. ఆ సంవత్సరానికి కమిషన్ జారీ చేసిన చార్జీల ఉత్తర్వులో మా నివేదనలను ఏ కమిషన్ పొందుపర్చలేదు. ఆ అంశాలపై నిర్దిష్టంగా తన ప్రతిస్పందనలను తెలపకుండా, త్రైపాక్షిక ఒప్పందం చేసుకునేందుకు అనుమతిస్తూ ఇచ్చిన తన ఉత్తర్వులోని వాదనలనే కమిషన్ పునరుద్ఘాటించింది. ఆ తరువాత రెండేళ్ళలో జరిగిన బహిరంగ విచారణలలో కూడా ఆ అంశాలను లేవనెత్తాము. అయినా, కమిషన్ వాటిని పట్టించుకోలేదు.'సెకి'తో త్రైపాక్షిక ఒప్పందాన్ని 2021 డిసెంబరు 1న చేసుకున్నా, దానికి ఆమోదం తెలపాలని కోరుతూ మూడేళ్ళుగా కమిషన్‌లో పిటిషన్ ఎందుకు దాఖలు చేయలేదని గత జనవరి 29న బహిరంగ విచారణలో మేము ప్రశ్నించిన తరువాత డిస్కాంలు మరుసటి రోజే (కమిషన్ బహిరంగ విచారణలు ఫిబ్రవరి మొదటి తేదీ వరకు వరుసగా నాలుగు రోజుల పాటు కొనసాగుతుండగా) పిటిషన్ దాఖలు చేశాయి. 'సెకి'తో చేసుకున్న ఒప్పందాలకు ఆమోదం తెలపాలని కోరుతూ మూడు డిస్కాంలు, రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌పై విద్యుత్ కొనుగోలు ఒప్పందాలకు, అనుబంధ ఒప్పందానికి అనుమతిస్తూ ఎపిఇఆర్‌సి ఏప్రిల్ 12వ తేదీన క్లుప్తంగా తొమ్మిది పేజీల ఉత్తర్వు ఇచ్చింది. గత ఫిబ్రవరి 21న జరిపిన విచారణలో, "ఈ విద్యుత్‌ను కొనుగోలు చేసేది ప్రభుత్వం గనుక, విద్యుత్ చట్టంలోని సంబంధిత సెక్షన్ ఈ విద్యుత్ కొనుగోలు ఒప్పందాలకు వర్తించక పోవచ్చు" అని అభిప్రాయపడుతూ, ఈ పిటిషన్ చెల్లుబాటు పైనే కమిషన్ సందేహం వెలిబుచ్చింది. ఇటువంటి అంశంపై ఒక పిటిషన్‌లో సిఇఆర్‌సి ఉత్తర్వు ఇచ్చాక, అదే ప్రయోజనం కోసం ప్రస్తుత పిటిషన్ చెల్లుతుందని పిటిషనర్లు చెప్పగలరా అని కమిషన్ ప్రశ్నించింది. పిటిషన్‌ను ఉపసంహరించుకోవాలని కూడా కమిషన్ విచారణ సందర్భంగా డిస్కాంలకు సలహా ఇచ్చింది. వాస్తవానికి, సిఇఆర్‌సి 2022 జూన్ 26న ఇచ్చిన ఉత్తర్వులో పిపిఎలకు అనుమతి అంశాన్ని దాటవేసింది తప్ప ఆమోదం తెలపలేదు. ఎందుకంటే అది సిఇఆర్‌సి పరిధిలో లేదు. విద్యుత్ కొనుగోలు ఒప్పందాలకు ఎపిఇఆర్‌సి ఆమోదం తెలపటం తాను అంతకు ముందు వెలిబుచ్చిన అభిప్రాయాలు న్యాయపరంగా చెల్లేవి కాదని కమిషనే అంగీకరించినట్లు స్పష్టం చేస్తున్నది.డిస్కాంల పిటిషన్లను, సంబంధిత పత్రాలను కమిషన్ వెబ్‌సైట్లో పెట్టకుండా, బహిరంగ విచారణ జరపకుండా, కమిషన్ ఆ పిటిషన్‌ను విచారణకు చేపట్టిన తీరుపై కొన్ని పత్రికలలో గత ఫిబ్రవరి 23న వచ్చిన విమర్శలపై కమిషన్ విడుదల చేసిన ఒక పత్రికా ప్రకటనలో దీనిపై బహిరంగ విచారణ జరపాల్సిన అవసరం లేదనే అభిప్రాయాన్ని వెలిబుచ్చింది. ఫిబ్రవరి 21న జరిపిన విచారణ అంశాలను కమిషన్ వెబ్‌సైట్లో ఉంచినా, కమిషన్ ప్రకటన పత్రికలలో వార్తగా వచ్చినా, ఏప్రిల్ 12న జరిగిన తుది విచారణలో ఏ అభ్యంతరదారు కమిషన్ ముందు హాజరు కాలేదని కమిషన్ తన ఉత్తర్వులో పేర్కొంది. కమిషన్ బహిరంగ విచారణ జరిపించాలని నిర్ణయించి, ఆసక్తిగలవారు తమ నివేదనలు చేయాలని కోరుతూ పబ్లిక్ నోటీసు ఇచ్చి, పిటిషను ప్రతిని, సంబంధిత పత్రాలను కమిషన్ వెబ్‌సైట్లో పెడితే, వాటిని అధ్యయనం చేసి లిఖితపూర్వక నివేదనలు చేసి, బహిరంగ విచారణలో అభ్యంతర దారులు పాల్గొని తమ వాదనలు వినిపించటం ఎపిఇఆర్‌సి ఏర్పడినప్పటి నుండి పాటిస్తున్న ప్రామాణిక విధానం.

# అదరగొట్టిన హెచ్‌ఎఎల్ క్యూ4 లాభాల్లో 52% వృద్ధి

## 10 శాతం ఎగిసిన షేర్

**న్యూఢిల్లీ :**

ప్రభుత్వ రంగంలోని హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ (హెచ్‌ఎఎల్) ఆకర్షణీయ ఆర్థిక ఫలితాలు ప్రకటించింది. గడిచిన ఆర్థిక సంవత్సరం (2023-24) మార్చితో ముగిసిన నాలుగో




త్రైమాసికం (క్యూ4)లో 52 శాతం వృద్ధితో రూ.4,309 కోట్ల నికర లాభాలు సాధించింది. ఇంతక్రితం ఏడాది ఇదే క్యూ4లో రూ.2,831 కోట్ల లాభాలు నమోదు చేసింది. రక్షణ రంగ, విమానయాన సేవల ఈ సంస్థ రెవెన్యూ రూ.12,495 కోట్లుగా ఉండగా.. గడిచిన మార్చి త్రైమాసికంలో 18 శాతం వృద్ధితో రూ.14,769 కోట్లకు చేరింది.2023-24 ఆర్థిక సంవత్సరంలో కంపెనీ స్థూల రెవెన్యూ 30,381 కోట్లుగా.. నికర లాభాలు రూ.7,621 కోట్లుగా నమోదయ్యాయి. ఇంతక్రితం 2022-23లో రూ.26,927 కోట్ల రెవెన్యూతో రూ.5,828 కోట్ల లాభాలను ప్రకటించింది. గురువారం బిఎస్ఇలో హెచ్‌ఎఎల్ షేర్ ఏకంగా 10.03 శాతం పెరిగి రూ.4,603.40కు చేరింది. హెచ్‌ఎఎల్‌కు ఇండియన్ ఆర్మీ, నేవీ, ఎయిర్ ఫోర్స్ సహా ఎయిర్‌బస్, బోయింగ్ కంపెనీలు ప్రధాన క్లయింట్లుగా ఉన్నాయి. గడిచిన త్రైమాసికంలో 135 శాతం వృద్ధితో రూ.17,600 కోట్ల ఆర్డర్లను సాధించింది.

# శ్రీలంకకూ ఫోన్‌పే సేవల విస్తరణ

**న్యూఢిల్లీ :**

ప్రముఖ ఫిన్‌టెక్ సంస్థ ఫోన్‌పే కొత్తగా తన సేవలను శ్రీలంకకు విస్తరించినట్లు ప్రకటించింది. ఆ దేశంలో లంకాపేతో కలిసి సేవలను అందించనున్నట్లు గురువారం వెల్లడించింది. ఇకపై భారతీయులు అక్కడ ఫోన్ పే యాప్‌తో లంకా పే క్యూఆర్ కోడ్‌ని స్కాన్ చేసి చెల్లింపులు చేయవచ్చని తెలిపింది. భారత పర్యాటకులు శ్రీలంక అంతటా యుపిఐ సేవలను వినియోగించువకోచ్చని పేర్కొంది. కరెన్సీ మారకం రేటును చూపుతూ.. మొత్తం భారత రూపాయిలో డెబిట్ అవుతుందని వెల్లడించింది. శ్రీలంక వెళ్లే భారతీయ పర్యాటకులకు సురక్షితమైన చెల్లింపు పద్ధతిని ఉపయోగించి లావాదేవీలు జరపవచ్చని ఫోన్‌పే ఇంటర్‌నేషనల్ పేమెంట్స్ సిఇఒ రితేష్ పారు తెలిపారు. ఇది ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక ఆర్థిక భాగస్వామ్యాన్ని బలోపేతం చేస్తుందని సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ శ్రీలంక గవర్నర్ నందలాల్ వీరసింగ్ పేర్కొన్నారు.

# భారత్‌లో మొబైల్ ఛార్జీలు పెరగాల్సిందే..!

## మూడే టెల్కోలు చాలు..

## ఎయిర్‌టెల్ సిఇఒ గోపాల్ విట్టల్

**న్యూఢిల్లీ :**

ప్రస్తుత సార్వత్రిక ఎన్నికలు ముగియగానే మొబైల్ ఫోన్ రీచార్జ్ బాదుడు షురూ కానుందని వచ్చిన రిపోర్టులకు భారతీ ఎయిర్‌టెల్ సిఇఒ గోపాల్ విట్టల్ వ్యాఖ్యలు బలం చేకూర్చాయి భారత్‌లో మొబైల్ ఛార్జీలు పెరగాల్సిన అవసరం ఉందని గోపాల్ విట్టల్ అన్నారు. ఇతర దేశాలతో పోల్చితే భారత్‌లోనే టెలికం టారీఫ్‌లు తక్కువగా ఉన్నాయన్నారు. ప్రస్తుత సమయంలో వినియోగదారుడి నుంచి సగటు రాబడి (ఎఆర్‌పియు) రూ.300కు చేరాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుతం రూ.200 పైన ఎఆర్‌పియు ఉందన్నారు. ప్రపంచంలోనే ఇది తక్కువన్నారు. భారతీ ఎయిర్‌టెల్ మార్చి త్రైమాసికం ఫలితాల వెల్లడి అనంతరం బుధవారం గోపాల్ విట్టల్ మాట్లాడుతూ.. పెట్టుబడికి తగిన ప్రతిఫలం పెరగాలంటే టారిఫ్‌లు పెరగాల్సిన అవసరం ఉందన్నారు. 5జి పెట్టుబడులకు ప్రతిఫలం తక్కువగానే ఉందన్నారు. ఇటీవల వొడాఫోన్ ఐడియా రూ.18,000 కోట్ల ఫాలో ఆన్ పబ్లిక్ ఆఫర్ నిధుల సమీకరణ స్వాగతించదగ్గ పరిణామమని అన్నారు. భవిష్యత్‌లో ఆ సంస్థకు అంతా మంచి జరగాలని కోరుకుంటున్నానని తెలిపారు. దేశంలో మూడు బలమైన ప్రయివేటు టెలికం ఆపరేటర్లతో సేవలు సరిపోతాయని అన్నారు.

దీంతో పరోక్షంగా బిఎస్‌ఎన్‌ఎల్‌కు ఎసరు పెట్టాలని సంకేతాలు ఇవ్వడం గమనార్హం.ప్రస్తుత ఎన్నికల ఫలితాల తర్వాత ఛార్జీల పెంపునకు టెలికం కంపెనీలు ప్రణాళికలు వేస్తున్నాయని బ్రోకరేజీ సంస్థ ఆక్సిస్ కాపిటల్ ఓ రిపోర్ట్‌లో తెలిపిన విషయం తెలిసిందే. ప్రస్తుత ధరలపై 25 శాతం వరకు ధరలు పెంచాలని యోచిస్తున్నాయి. టెలికం పరిశ్రమలో పోటీ, టెక్నాలజీ కోసం పెట్టుబడులు పెరిగాయనే సాకుతో ప్రస్తుత ప్రభుత్వ మద్దతుతో టారిఫ్ ధరల పెంపునకు ప్లాన్లు వేస్తున్నాయని వెల్లడించిన విషయం తెలిసిందే.ఆర్థిక సంవత్సరం 2023-24లో భారతీ ఎయిర్‌టెల్ నికర లాభం రూ.7,467 కోట్లుగా నమోదయ్యింది. మరోవైపు ఆదాయం 7.7 శాతం పెరిగి రూ.1,49,982 కోట్లకు చేరింది. మార్చి త్రైమాసికంలో రూ.2,072 కోట్ల నికర లాభాన్ని ప్రకటించింది. గడిచిన మార్చి త్రైమాసికంలో ఒక్కో వినియోగదారుడిపై కంపెనీకి సగటు రాబడి 8 శాతం పెరిగి రూ.193 నుంచి రూ.209కు చేరిందని గోపాల్ విట్టల్ తెలిపారు. మార్చి ముగింపు నాటికి 7.2 కోట్ల 5జి వినియోగదారులకు ఉన్నారని.. ప్రతీ నెల 20-25 లక్షల మంది కొత్త వినియోగదారులను జోడించుకుంటున్నట్లు పేర్కొన్నారు. 5జి ప్లాన్లలకు ఉచిత డాటాను అందించడం ద్వారా ఎఆర్‌పియు తగ్గుతుందన్నారు. 4జి ధరలోనే ఉచితంగా 5జి డాటా పొందుతున్నారని అన్నారు. దీంతో ఆయన 5జికి ప్రత్యేక ప్లాన్లు ఉండాలని సంకేతాలు ఇచ్చినట్లు స్పష్టమవుతోంది. అదే జరిగితే వినియోగదారులపై మరింత భారం పడనుంది.



www.aakshitha.com People's voice అక్షిత AKSHITHA NATIONAL DAILY జాతీయ దినపత్రిక

**బిజినెస్..**

# జెట్ ఎయిర్‌వేస్ నరేష్ గోయల్ సతీమణి మరణం

**ముంబయి :**

జెట్ ఎయిర్‌వేస్ వ్యవస్థాపకులు నరేష్ గోయల్ భార్య అనితా గోయల్ మరణించారు. గత కొంతకాలంగా ఆమె క్యాన్సర్‌తో బాధపడుతున్నారు. ముంబయిలోని ఓ హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ.. ఆరోగ్యం క్షీణించడంతో గురువారం కన్నుమూశారు. నరేశ్ గోయల్ కూడా గత కొన్ని రోజులుగా క్యాన్సర్‌తో బాధపడుతున్నారు. కెనరా బ్యాంక్‌కు రూ.539 కోట్ల అప్పుల చెల్లింపుల్లో నరేష్ గోయల్ విఫలం కావడంతో పాటు బ్యాంక్‌ల నుంచి తీసుకున్న రుణాలను మనీలాండరింగ్‌కు ఉపయోగించిన ఆరోపణలపై సిబిఐ, ఇడి విచారణ జరుపుతోంది. ఈ కేసులో ఇడి నరేష్ గోయల్‌ను గత సెప్టెంబర్‌లో అరెస్ట్ చేసింది. అప్పటి నుంచి జైల్లో ఉన్న ఆయన భార్య అనారోగ్యం కారణంగా కొద్ది రోజుల క్రితమే బెయిల్‌పై బయటకు వచ్చారు.

# సామ్‌సంగ్ నుంచి కొత్త ఎఐ రిఫ్రిజిరేటర్లు

**గూర్‌గావ్ :**

సామ్‌సంగ్ ఎలక్ట్రానిక్స్ కొత్తగా భారత మార్కెట్లోకి తదుపరి తరం ఎఐ ఇన్వర్టర్ కంప్రెసర్ టెక్నాలజీ గల మూడు కొత్త రిఫ్రిజిరేటర్లను ఆవిష్కరించినట్లు ప్రకటించింది. వీటిలో 809 లీటర్లు, 650 లీటర్ల



నాలుగు డోర్ల రిఫ్రిజిరేటర్లు ఉన్నాయని.. వీటి ధరల శ్రేణీ రూ.1.72 లక్షలు, రూ.1.88లక్షలు, రూ.3.55 లక్షలుగా నిర్ణయించింది. కంప్రెషర్‌కు 20 ఏళ్ల వారంటీ ఇస్తున్నట్లు తెలిపింది. 10 శాతం వరకు ఇంధన ఆదా సామర్థ్యం కలిగి ఉన్నాయని తెలిపింది.

# బాసటగా నిలుస్తున్న భరోసా కేంద్రం

## వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

**వరంగల్, అక్షిత ప్రతినిధి :**

:వరంగల్ పోలీస్ కమిషనరేట్ భరోసా కేంద్రం లైంగిక దాడులకు గురైన బాధితులను అక్కున చేర్చుకోని వారికి అండగా నిలుస్తోందని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో నమోదైన లైంగిక దాడుల కేసుల్లో బాధితులు వైద్య, వసతి, ఆర్థిక, న్యాయపరంగా సహకారం అందిస్తున్న భరోసా కేంద్రంలో ఈ కేసుల్లోని నిందితులకు శిక్షలు పడేవిధంగా భరోసా కేంద్రం అధికారులు, సిబ్బంది పనితీరును అభినందిస్తూ తెలంగాణ మహిళా భద్రత విభాగం అడిషినల్ డైరక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ షీకాగోయెల్ ప్రశంస పత్రాలను జారీచేసారు. వరంగల్ పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా భరోసా కేంద్రం అధికారులు, సిబ్బందికి దీనిని అందజేసారు. ఈ సందర్భంగా వరంగల్ పోలీస్ కమిషనర్ ముందుగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ భరోసా కేంద్రం సిబ్బందిని అభినందించారు. లైంగిక దాడులకు పాల్పడిన నిందితులకు శిక్షలు పడటంలో భరోసా కేంద్రం సిబ్బంది పనితీరు అభినందనీయమని, ఈ కేంద్రం సిబ్బంది ఇప్పటి వరకు 24కేసుల్లో బాధితులకు బాసటగా నిలవడంతో పాటు నిందితులకు కోర్టు శిక్షలు విధించడంలో కీలకంగా నిలిచారు. అలాగే 335 బాధితులకు మొత్తం కలిపి ఒక కోటి ఇరువై లక్షల రూపాయలను పరిహారం క్రింద అందజేయడంతో పాటు మరో ఎనిమిది మందికి మొత్తం 14 లక్షల16 వేల రూపాయలను పరిహారాన్ని జిల్లా లీగల్ సర్వీస్ అథారీటి అందజేసారని పోలీస్ కమిషనర్ తెలిపారు. ప్రశంస పత్రాలు అందుకున్న వారిలో భరోసా కేంద్రం ఇన్స్పెక్టర్ సువర్ణ, ఎస్.ఐ శ్రావణి, ఇతర సిబ్బంది నీరజ, నవ్య, సాగరిక, సుమలత,రజిత,పవిత్ర, మౌనిక వున్నారు.

# హనుమకొండ డిటిడిఓ ప్రేమకళ రెడ్డి అవినీతి

## అక్రమాలపై సమగ్ర విచారణ జరిపించాలి

## ట్రైబల్ వెల్ఫేర్ డైరెక్టర్‌కు వినతిపత్రం అందచేత

**వరంగల్, అక్షిత ప్రతినిధి :**

గిరిజన అభివృద్ధి అధికారి ప్రేమకళ అవినీతి అక్రమాలపై విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ డైరెక్టర్ నర్సింహారెడ్డికి మెమోరండం ఇవ్వడం జరిగింది. సందర్భంగా అజ్మీర వెంకట్ మాట్లాడుతూ హనుమకొండ జనగామ జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి ప్రేమ కళ గత మూడు సంవత్సరాల క్రితం వచ్చినప్పటినుండి గిరిజన సంక్షేమ శాఖను భ్రష్టు పట్టించిందన్నారు. అక్రమార్జనే ధ్యేయంగా పనిచేస్తూ హాస్టల్ వెల్ఫేర్ ఆఫీస్ దగ్గర నుండి మధ్యవర్తి ఒక వార్డెన్ ద్వారా లక్షల రూపాయలు వసూలు చేస్తూ, ఇబ్బందులకు గురి చేస్తూ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందన్నారు. జనగామ హన్మకొండ జిల్లాలో పనిచేస్తున్నటువంటి ఒక్కొక్క వార్డులకు రెండు మూడు హాస్టల్లో ఇన్చార్జి బాధ్యతలు అప్పగిస్తూ వారి దగ్గర నుండి హాస్టల్ లో ప్రతినెల డైట్ బిల్స్ లో 20శాతం తీసుకొని పిల్లల హాజరు శాతం 100 వేసుకోండి అని వార్డెన్లకు చెపుతూ కోట్ల రూపాయలు అక్రమంగా సంపాదించినట్లు ఆరోపించారు. అలాంటి ప్రేమకళ పై ఏసీబీ విచారణ చేసి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. అదేవిధంగా కొంతమంది వార్డెన్లను ప్రిన్సిపాల్ లను హనుమకొండ లో ఉన్న డి టి డి ఓ ఆఫీస్ లో ఖాళీగా కూర్చోబెట్టి జీతాలు ఇస్తున్నారు. అన్ని అంశాలపై సమగ్రమైన విచారణ జరిపించాలని ప్రేమకళపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేసారు. లేని పక్షంలో ఎన్ హెచ్ పి హెచ్ ఆధ్వర్యంలో దశలవారీగా పోరాటాలు ఆందోళనలు చేపడతామని హెచ్చరిక చేసారు.

# గ్రూప్-4 ఉద్యోగాల భర్తీ.. త్వరలో సర్టిఫికెట్ వెరిఫికేషన్

**హైదరాబాద్,అక్షిత ప్రతినిధి :**

గ్రూప్-4 ఉద్యోగాల భర్తీకి సంబంధించి త్వరలోనే సర్టిఫికెట్ వెరిఫికేషన్ నిర్వహించనున్నట్లు టీఎస్‌పీఎస్సీ వెల్లడించింది. జనరల్ ర్యాంకింగ్ జాబితాను ఈ ఏడాది ఫిబ్రవరి 9వ తేదీన టీఎస్‌పీఎస్సీ విడుదల చేసిన సంగతి తెలిసిందే. జనరల్ అభ్యర్థులను 1:3 నిష్పత్తిలో, పీడబ్ల్యూడీ అభ్యర్థులను 1:5 నిష్పత్తిలో పిలవనున్నారు. కమ్యూనిటీ, నాన్ క్రిమి లేయర్(బీసీలకు), పీడబ్ల్యూడీ సర్టిఫికెట్స్, స్టడీ లేదా రెసిడెన్స్ సర్టిఫికెట్స్(క్లాస్ 1 నుంచి ఏడు వరకు), రిజర్వేషన్ కలిగి ఉంటే దానికి సంబంధించి డాక్యుమెంట్లు, ఏజ్ రిలాక్సేషన్, క్వాలిఫికేషన్ సర్టిఫికెట్లు రెడీగా ఉంచుకోవాలని టీఎస్‌పీఎస్సీ సూచించింది. సర్టిఫికెట్ వెరిఫికేషన్ సమయంలో వీటిలో ఏ డాక్యుమెంట్ సమర్పించకపోయినా ఆ అభ్యర్థులను పరిగణనలోకి తీసుకోబోమని స్పష్టం చేసింది.

# ప్రతిపక్ష నేతల ప్రసంగాల్లో అభ్యంతరకర పదాలు

## ఎన్నికల ప్రసంగం నుంచి తొలగించిన ప్రసారభారతి

**న్యూఢిల్లీ,అక్షిత ప్రతినిధి :**

ప్రతిపక్ష నేతల ప్రసంగాల్లోని పదాలను దూరదర్శన్, ఆకాశవాణిలు తొలగించాయి. సిపిఐ(ఎం) ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ నాయకుడు జి.దేవరాజన్ ప్రసంగాల్లోని కొన్ని పదాలను ఇవి తొలగించాయి. 'మత నియంతృత్వం, క్రూరమైన చట్టాలు, ముస్లింలు' వంటి పదాలను వారి ప్రసంగాల నుండి తీసివేశారు. ఢిల్లీలోని దూరదర్శన్ స్టూడియోలో సీతారాం ఏచూరి ఇచ్చిన టెలివిజన్ ప్రసంగం నుండి రెండు పదాలను తొలగించగా, 'దివాలా' ప్రభుత్వం పదాన్ని 'వైఫల్య' ప్రభుత్వంగా మార్చారు. కాగా, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ నాయకుడు జి.దేవరాజన్ ప్రసంగంలో నుండి 'ముస్లింలు' అనే పదాన్ని తొలగించారు. లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా, ఆకాశవాణి, దూరదర్శన్‌లలో కేటాయించిన ప్రసార సమయంలో చేసిన ప్రసంగాలలో ఈ చర్య తీసుకోబడింది. అదే సమయంలో ఎన్నికల సంఘం ప్రవర్తనా నియమావళి ప్రకారం చర్యలు తీసుకున్నామని, ఇంతకుముందు కూడా ఇలాంటి చర్యలు చేపట్టామని ప్రసార భారతి అధికారులు వివరించారు. ఈ చర్యపై వివిధ వర్గాల నుంచి తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

# ధాన్యం కొనుగోళ్లలో రేవంత్ సర్కార్ విఫలం

## మంత్రి ఉత్తమ్ వెంటనే రాజీనామా చేయాలి

## బిజెపి ఎమ్మెల్యే ఏలేటి డిమాండ్




**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

కల్లాల్లో ఉన్న ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని బీజేపీ ఎమ్మెల్యేలు డిమాండ్ చేసారు. శుక్రవారం బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. రేవంత్ సర్కార్ బోగస్ ప్రభుత్వంగా మారిపోయిందని విమర్శలు గుప్పించారు. వడ్ల కొనుగోలులో సీఎం రేవంత్ సర్కార్ విఫలమైందన్నారు. ఎప్పుడు పడిపోతుందో.. తెలియని ప్రభుత్వాన్ని రేవంత్ నడుపుతున్నారంటూ వ్యాఖ్యలు చేశారు. తాము కాంగ్రెస్‌తో కాదు.. కాంగ్రెస్ ఎమ్మెల్యేలే బీజేపీతో టచ్‌లో ఉన్నారన్నారు. సివిల్ సప్లైల శాఖామంత్రిగా ఉత్తమ్ కుమార్ రెడ్డి విఫలమన్నారు. ధాన్యాన్ని కొనుగోలు చేయించలేని ఉత్తమ్.. మంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఉత్తమ్‌కు రైతాంగ సమస్యలపై అవగాహన లేదన్నారు. కోమటిరెడ్డి బ్రదర్స్, జగ్గారెడ్డి మాటలకు జవాబు చెప్పాల్సిన అవసరం లేదన్నారు. వడ్ల కొనుగోలులో రైస్ మిల్లర్లు రైతులను దోపిడీ చేస్తున్నారని ఆరోపించారు. రైస్ మిల్లర్లు రైతులను బెదిరించటాన్ని ఖండిస్తున్నామన్నారు. ఎన్నికలు అయ్యాక.. సన్న బియ్యానికి మాత్రమే రూ.500 బోనస్ ఇస్తామనటం అన్యాయమని ఏలేటి మహేశ్వర్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. వరి ధాన్యం కొనుగోలులో రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం చేస్తోందని బీజేపీ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్‌బాబు విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి రివ్యూ చేస్తున్నా ఫలితాలు రావడం లేదన్నారు. గన్నీ బ్యాగుల విషయంలో కావాలని కొరత సృష్టిస్తున్నారని మండిపడ్డారు. వర్షాలతో కల్లాల్లో ధాన్యం కాపాడుకునేందుకు రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ప్రభుత్వం టార్పాలీన్ కూడా ఇవ్వలేదని అన్నారు. అకాల వర్షాలతో నష్టపోయిన రైతులకు ఎకరాకు 30 వేల నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఫసల్ భీమా యోజన కింద విధివిధానాలు తయారు చేసి వానాకాలం పంటకైనా సాయం చేయాలని ఎమ్మెల్యే తెలిపారు. సీఎం రేవంత్ , మంత్రులకు పాలనపై పట్టు దొరకలేదని వ్యాఖ్యలు చేశారు. మార్కెట్‌లో సీసీ టీవీలు పెడతామన్నారని.. ఎక్కడ పెట్టారని ప్రశ్నించారు. తేమ, తాలు పేరుతో తూకాల్లో తేడాతో రైతులను మోసం చేస్తున్నారని మండిపడ్డారు. సీఎం రేవంత్ రెడ్డి రివ్యూ మీటింగ్‌కు వ్యవసాయశాఖ మంత్రి పోలేదంటే వీరి పాలన ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే ఎంఎస్పీని అమలు చేయలేని అసమర్థ ప్రభుత్వం అంటూ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్‌బాబు వ్యాఖ్యలు చేశారు.

# స్థానిక సమరంపై నేతల వ్యూహం

## వర్గపోరు లేకుండా కాంగ్రెస్ కసరత్తు

## ఉమ్మడి జిల్లాలో 1,740 జీపీలు, 72 మండలాలు

**వరంగల్,అక్షిత ప్రతినిధి :**

పార్లమెంట్ఎన్నికల పోలింగ్ ముగియడంతో ఇక అందరి దృష్టి స్థానిక సమరంపై పడింది. జూన్‌లో ఎంపీ ఎన్నికల ఫలితాలు వచ్చాక స్థానిక ఎన్నికల నోటిఫికేషన్ ఇస్తామని రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించిన సంగతి తెలిసిందే. దీనికి సంబంధించి అన్ని జిల్లాల్లో ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఎన్నికల మెటీరియల్, అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 1,740 గ్రామ పంచాయతీలు, 72 మండలాలు ఉన్నాయి. ఇప్పుడున్న రిజర్వేషన్ల ప్రకారంగానే ఎన్నికలు జరుగుతాయని ప్రభుత్వం క్లారిటీ ఇచ్చింది. కొత్త చట్టం ప్రకారం రెండు టర్ముల వరకు ఒకటే రిజర్వేషన్లు ఖరారు చేశారు. మొదటి టర్మ్‌కు సంబంధించి ఫిబ్రవరిలో పంచాయతీల పాలన ముగియగా, జూలైలో జిల్లా పరిషత్ల పాలకవర్గాల పదవీ కాలం ముగుస్తుంది. కాబట్టి జూన్‌లో ఎన్నికల నోటిఫికేషన్ రానుంది. పంచాయతీ వార్డులు మొదలు జడ్పీ చైర్మన్ స్థానం వరకు ఇప్పుడున్న రిజర్వేషన్లే యథావిధిగా కొనసాగనున్నాయి. అయితే, అసెంబ్లీ ఎన్నికల టైంలో అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం కొత్తగా కొన్ని మండలాలు ప్రకటించింది. వీటి విషయంలో కాంగ్రెస్ సర్కార్ నుంచి క్లారిటీ రావాల్సి ఉంది. ఇవి మినహా ఇతర స్థానాల రిజర్వేషన్లలో ఎలాంటి మార్పు ఉండదు. నేరుగా ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేసి, వారం, పదిరోజు ల్లో ఎన్నికల ప్రచారం, నామినేషన్ల ప్రక్రియ ముగించాలని భావిస్తోంది. ముందుగా ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు నిర్వహించి, కొద్ది రోజుల తేడాతో సర్పంచ్ఎన్నికలు నిర్వహిస్తే రాజకీయంగా ఎలాంటి సమస్యలు ఉండవని ప్రభుత్వం ఆలోచన చేస్తోందని అధికారులు చెబుతున్నారు. దీని వల్ల మెజార్టీ స్థానాలను కాంగ్రెస్ కైవసం చేసుకోవడమే కాకుండా వలసొచ్చిన నేతలతో వర్గపోరు తలెత్తకుండా ఉంటుందని జిల్లా మంత్రులు అభిప్రాయపడుతున్నారు. కష్టపడ్డ నేతలకే లోకల్‌బాడీ ఎన్నికల్లో ప్రియార్టీ ఇచ్చేందుకు జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకట్రెడ్డి ఇప్పటికే బంపర్‌ఆఫర్ ప్రకటించారు. ఎంపీ ఎన్నికల్లో మెజార్టీ సాధించి పెట్టిన స్థానిక లీడర్లకే ప్రాధాన్యత ఇస్తామన్నారు. పైగా వాళ్ల ఎన్నికల ఖర్చు కూడా తానే భరిస్తానని హామీ ఇచ్చారు. దీంతో ఎంపీ ఎన్నికల్లో జడ్పీ చైర్మన్, జడ్పీటీసీ, సర్పంచ్ పదవులపై ఆశలు పెట్టుకున్న వారంతా ఎంపీ ఎన్నికల్లో కష్టపడ్డారు. నల్గొండ నియోజకవర్గంలోని తిప్పర్తి మండలంలో 80 శాతానికి పైగా పోలింగ్ నమోదైంది. ఇక్కడి నుంచే ప్రస్తుత జడ్పీటీసీ పాశం రాంరెడ్డి వచ్చేసారి జడ్పీ చైర్మన్ సీటు ఆశిస్తున్నారు. దీనిలో భాగంగానే తిప్పర్తి క్లాక్ టవర్ జంక్షన్‌అభివృద్ధికి రూ.5 కోట్ల నిధులు కూడా మంజూరు చేయించారు. అదే విధంగా కనగల్మండల జంక్షన్ అభివృద్ధికి మరో రూ.5 కోట్లు మంత్రి కోమటిరెడ్డి మంజూరు చేయించారు. ఇలా లోకల్బాడీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తిరుగులేకుండా ఉండేందుకే ఇప్పటి నుంచే అభివృద్ధి పనులపైనే ఫోకస్ పెట్టారు. ఎంపీ ఎన్నికల్లో డబుల్ డిజిట్ స్థానాలు కైవసం చేసుకుంటామని కాంగ్రెస్ పార్టీ ధీమా వ్యక్తం చేస్తోంది. అదే జోష్తో స్థానిక ఎన్నికలు నిర్వహిస్తే మళ్లీ ఐదేళ్ల వరకు ఎన్నికలు ఉండవని భావిస్తోంది. ఈ ఏడాది చివరి నాటికి మున్సిపాలిటీ, సహకార సంఘాల ఎన్నికలు కూడా పూర్తవుతాయి. అంతకంటే ముందే జరిగే గ్రామ పంచాయతీ, జిల్లా పరిషత్ ఎన్నికలను కాంగ్రెస్ పక్కాగా ప్లాన్ చేస్తోంది. అసెంబ్లీ, పార్లమెంట్ఎన్నికల టైంలో బీఆర్ఎస్ నుంచి స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు కాంగ్రెస్‌లో చేరారు. వీళ్లలో చాలా మంది పాత కాంగ్రెస్ లీడర్లతోపాటు కొత్తగా బీఆర్ఎస్ నుంచి ఎన్నికైన ప్రజాప్రతినిధులూ ఉన్నారు. వలసనేతలు, కరుడుగట్టిన కాంగ్రెస్ లీడర్ల మధ్య స్థానిక ఎన్నికల్లో విభేదాలు తలెత్తకుండా ఇప్పటినుంచే జాగ్రత్త పడుతున్నారు. పంచాయతీ, జడ్పీ ఎన్నికలకు కలిపి ఒకటే సారి ఎన్నికల నోటిఫికేషన్ ఇస్తే ప్రత్యర్థులకు ఛాన్స్ ఉండదని, పైగా లోకల్‌బాడీలను హస్తగతం చేసుకునేందుకు మార్గం సులువుగా ఉంటుందని కాంగ్రెస్ భావిస్తోంది.

# మానవత్వం మరచిన తనయులు

## ఆస్తి పంపకాల్లో తేడాతో రెండ్రోజులు

## తల్లి దహన సంస్కారాలు నిలిపివేత

## చివరకు పంచాయితీ తెగడంతో దహనం

## సూర్యాపేట జిల్లాలో కలచివేసిన ఘటన

**సూర్యాపేట,అక్షిత ప్రతినిధి :**

మానవత్వం మంట కలిసిపోతుంది. మానవ సంబంధాలు, విలువలు రోజురోజుకు దిగజారుతూ అంతరించిపోతున్నాయి. కుటుంబ సభ్యుల మధ్య ఒకప్పుడు ప్రేమానురాగాలు ఉండేవి. రాను రాను డబ్బుపై వ్యామోహం పెరిగి బంధుత్వాలు తగ్గుకుంటూ వస్తున్నాయి. ఆస్తి పాస్తులు ఉంటే చాలు తల్లిదండ్రులు కూడా అవసరం లేదని రుజువు చేస్తున్న ఘటనలు చూస్తున్నాం. తల్లిదండ్రులు తమ బిడ్డలను ఎంతో ప్రేమానురాగాలతో పెంచి పెద్ద చేస్తారు. కానీ చివరికి అలాంటి తల్లిదండ్రులని పట్టించుకోని దీన స్థితి నెలకొంది. బంగారం, డబ్బుల కోసం చివరకు చనిపోయిన తల్లి అంత్యక్రియలు నిర్వహించకుండా రెండు రోజులు రోజులు ఆపిన ఘటన సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండలంలోని కందులవారి గూడెం గ్రామంలో వెలుగులోకి వచ్చింది. దీనికి సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.కందులవారిగూడేనికి చెందిన వేము వెంకటరెడ్డి, లక్ష్మమ్మ (80) దంపతులకు ఇద్దరు కుమారులు, ముగ్గురు కుమార్తెలున్నారు. గతంలోనే లక్ష్మమ్మ భర్త వెంకటరెడ్డి, చిన్న కుమారుడు కూడా చనిపోయారు . దీంతో నేరేడుచర్లలో ఉంటున్న చిన్న కుమార్తె వద్ద గత ఐదేళ్లుగా లక్ష్మమ్మ ఉంటుంది. లక్ష్మమ్మ ఇటీవల కాలు జారి కింద పడింది. దాంతో ఆమెను మిర్యాలగూడలోని ఓ ఆస్పత్రిలో చేర్పించి చికిత్స అందించారు . ఆమె పరిస్థితి విషమించడంతో ఇంటికి తీసుకెళ్లండని డాక్టర్లు సూచించారు. దీంతో లక్ష్మమ్మను ఆక్సిజన్ సపోర్ట్‌తో చిన్నకుమార్తె తన ఇంటికి తీసుకెళ్లింది. బుధవారం రాత్రి 9 గంటలకు ఇంటి ముందు ఉన్న వెంచర్ వద్ద అంబులెన్స్ వచ్చి ఆగింది. ఈలోగా లక్ష్మమ్మ కుమారుడు అక్కడికి చేరుకుని.. పెద్దమనుషులతో పంచాయితీ పెట్టించారు. లక్ష్మమ్మను కందులవారిగూడెం తీసుకెళ్తానని చెప్పడంతో.. మిగతా కూతుళ్లు ఆస్తి పంపకాలు తేలే వరకు అంబులెన్స్ కదిలేది లేదని పట్టుపట్టారు. చివరకు రాత్రి 11 గంటల సమయంలో లక్ష్మమ్మ కన్నుమూశారు. మృతదేహాన్ని కందులవారిగూడెం తరలించినా కొడుకు కూతుళ్ల పంచాయితీ మాత్రం ఆగలేదు. లక్ష్మమ్మ గతంలో రూ.21 లక్షల వరకు పలువురికి అప్పులిచ్చారు. ఆమె ఒంటిపై 20 తులాల బంగారు ఆభరణాలున్నాయి. అయితే లక్ష్మమ్మ వైద్య ఖర్చులు భరించిన చిన్నకూతురికి రూ.21 లక్షల్లోంచి రూ.6 లక్షలు ఇవ్వాలని ఒప్పందం చేసుకున్నారు. మిగిలిన రూ.15 లక్షలకు సంబంధించిన పేపర్లను కుమారుడికి అప్పజెప్పారు. 20 తులాల బంగారు ఆభరణాలను ముగ్గురు కూతుళ్లు పంచుకున్నారు. అంతా అయిపోయిందిలే అనుకుంటున్నా సమయంలోనే కుమారుడు కొత్త పేచీ పెట్టాడు. తాను అంత్యక్రియల ఖర్చు భరించలేనని, తనకు డబ్బులిస్తేనే తలకొరివి పెడతానన్నాడు. శుక్రవారం ఉదయం పెద్ద మనుషులు అంత్యక్రియల ఖర్చుకు రెండు లక్షలు ఇప్పియడంతో ఆ పంచాయితీ కొలిక్కి వచ్చింది. తర్వాత ఆమె అంత్యక్రియలను నిర్వహించారు.

# ఇంటర్ అడ్వాన్స్ సప్లిమెంటరీ హాల్‌టిక్కెట్లు విడుదల

**హైదరాబాద్,అక్షిత ప్రతినిధి :**

ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు ఈ నెల 24 నుంచి ప్రారంభం కానున్నాయి. జూన్ 3వ తేదీ వరకు పరీక్షలను నిర్వహించనున్నారు. ఉదయం 9 నుంచి మ. 12 గంటల వరకు ఫస్టియర్ విద్యార్థులకు, మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5.30 వరకు సెకండియర్ విద్యార్థులకు పరీక్షలను నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలకు సంబంధించిన హాల్ టికెట్లను ఇంటర్మీడియట్ బోర్డు విడుదల చేసింది. సప్లిమెంటరీ పరీక్షలు రాసే విద్యార్థులు నేరుగా ఇంటర్ బోర్డు వెబ్‌సైట్ నుంచి హాల్ టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. హాల్ టికెట్ డౌన్ లోడ్ చేసుకున్న తర్వాత విద్యార్థులు తమ ఫొటో, సంతకం, పేరు, మీడియంతో పాటు ఏయే సబ్జెక్టులు రాస్తున్నామో వాటిని గమనించాలి. వాటిలో ఏవైనా తప్పులు ఉంటే తక్షణమే సంబంధిత కాలేజీ ప్రిన్సిపాల్‌ను సంప్రదించాలి. హాల్ టికెట్లపై ప్రిన్సిపాల్స్ సంతకాలు లేకపోయినప్పటికీ పరీక్ష రాసేందుకు అనుమతించాలని ఇంటర్ బోర్డు చీఫ్ సూపరింటెండెంట్లకు ఆదేశాలు జారీ చేసింది.



# సంక్షేమంలో కెసిఆర్ బాటలు వేశారు

## కాంగ్రెస్ ఎందుకు అమలుచేయదు : ఎంపి




**మహబూబాబాద్,అక్షిత ప్రతినిధి :**

రైతు సంక్షేమంలో కేవలం కెసిఆర్ మాత్రమే ఆచరించి చూపారని మానుకోట ఎంపీ మాలోత్ కవిత అన్నారు. రైతులకు బోనస్, రుణమాఫీల విషయంలో కాంగ్రెస్ పూర్తిగా విఫలం అయ్యిందన్నారు. రైతుల సంక్షేమం కోసం కెసిఆర్ చేపట్టిన పథకాలు కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగించడం లేదన్నారు. రైతులకు అండగా నిలిచేలా పెట్టుబడి పథకం దేశం ఎక్కడైనా అమలు చేస్తున్నారా చెప్పాలన్నారు. కాంగ్రెస్ ఇలాంటి పథకాలు ఎందుకు అమలు చేయడం లేదో కాంగ్రెస్ నేతలు చెప్పాలన్నారు. కాంగ్రెస్ నేతలు ప్రజలను మభ్యపెట్టలేరని అన్నారు. ప్రతి వర్గానికి చేదోడువాదోడుగా నిలిచేలా పథకాలు అమలు చేసిన కెసిఆర్ మాత్రమే తెలంగాణకు అండగా నిలిచారని అన్నారు. రైతుల కోసం తమ ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులు కేటాయించి వారంతా ఆనందంగా ఉండేలా చేసిందని అన్నారు. నాయకులు తమ స్వలాభం కోసం, స్వార్థం కోసం సిద్ధాంతాలను విస్మరించడం వల్లే బిఆర్ఎస్ అధికారం కోల్పోయిందని, మళ్లీ ఎంపి ఎన్నికల్లో సత్తా చాటబోతున్నామని స్పష్టం చేశారు. తండాలన్నీ కొత్త పంచాయతీలుగా ఏర్పాటు చేసి ఎన్నికలు జరిపిన ఘనత కెసిఆర్దన్నారు. అడవుల విస్తీర్ణం తగ్గడంతో వర్షాలు సమృద్ధిగా కురువడం లేదన్నారు. పర్యావరణాన్ని పరిరక్షించాలంటే అందరూ మొక్కలు నాటడమే మార్గమని హరితహారం కొనసాగించామని అన్నారు. రైతులు వర్షంపై అధారపడి పంటలు పండిస్తారని వానలు కురవాలంటే మొక్కలు నాటి వాటిని సంరక్షించుకోవాలని తెలిపారు. మొక్కల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతని అన్నారు.

# సంస్కరణల పేరుతో పన్నుల భారం

## ప్రజా సంక్షేమంలో తీరని నిర్లక్ష్యం

**అనంతపురం,అక్షిత ప్రతినిధి :**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రపంచ బ్యాంకు సంస్కరణల అమలులో భాగంగా పేద ప్రజలపై పన్నుల భారం మోపి, పేదల నడ్డి విరుస్తున్నాయని పలు ప్రజా సంఘాలు విమర్శించారు. స్థానిక సంస్థలు విధించాల్సిన పన్నులను ప్రభుత్వాలు విధించడం చట్టవిరుద్ధమన్నారు. నీటి, చెత్త పన్నులు పెంచుతూ వీధి కొళాయిలను తీసివేస్తున్నారని, చెత్తను తొలగించేందుకు ప్రయివేటు కంపెనీలకు అప్పజెప్పుతున్నారని, దీని కారణంగా పేదలపై భారం పడుతోందన్నారు. దీనికి వ్యతిరేకంగా అన్ని వర్గాలను కలుపుకొని ఉద్యమాలు చేసినా స్పందన లేదన్నారు. ప్రపంచ బ్యాంకు నుండి అప్పులు పొందడం కోసం వారి ఒత్తిడి మేరకు ప్రజలపై పన్నుల భారాన్ని మోపుతున్నారని తెలిపారు. పంచాయతీ పాలకులు అరకొరగా సిమెంటు రోడ్లపై చెత్తను ఊడ్పించేసి అభివృద్ధి పనులకు వెచ్చించాల్సిన నిధులను తాము ఊడ్చుకుంటుంటారు. పంచాయతీ పరిధిలో మంజూరైన నిధులతో చేబట్టిన అభివృద్ధి పనులకన్నా ఆ నిధులను పాలకుల సొంత అభివృద్ధికే ఎక్కువ వెచ్చించుకున్నట్లు పంచాయతీలోని గ్రామాలను పరిశీలిస్తే ఎవ్వరికైనా అనుమానాలు రాక మానవు. ఇందుకు అధికారులు కూడా పూర్తి స్థాయిలో సహకరించినట్లు ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. పంచాయతీ పరిధిలో అభివృద్ధి అంటే గ్రామాల ప్రజలకు నీటి సరఫరాలో లోటు చేయకుండా చర్యలు చేబట్టడం, ప్రతి గ్రామంలోనూ రాత్రివేళల్లో విద్యుత్ స్తంభాలకు బల్బులు వుండే విధంగా చూసుకోవడం. అన్ని చోట్లా ప్రజలు వీటినే ఆశిస్తారు. పంచాయతీ అభివృద్ధికి అవసరమైన నిధులు పెద్ద ఎత్తున మంజూరైనప్పటికి ఎవ్వరు కూడా పాలకుల్నిగానీ, అధికారుల్ని గాని ప్రశ్నించరు. గ్రామంలోని చేతి పంపులో నీళ్ళు రావడం లేదని మండల పరిషత్ కార్యాలయంలోని అధికారుల దృష్టికి తీసుకెళ్తే పైపులు తక్కువ పడ్డాయని పైపులు వేయడానికి బిల్లులు మంజూరు కావాలంటే సుమారు రెండు మాసాలు పడుతుండటంతో మేమేం చేయలేమని అధికారులు మాట దాట వేస్తున్నారు. ముఖ్యంగా పంచాయతీలో నిధులున్నప్పటికి వాటి వినియోగం కోసం మంజూరు చేయాలంటే జిల్లా కలెక్టర్ అనుమతి అవసరమని అధికారులు తెలిపారు. కలెక్టర్ గ్రామాలకు అవసరమైన నీటి సరఫరా విషయంలో నిధులను మంజూరు చేసే విషయంలో జాప్యం చేయకుండా వెటనే స్పందించాలని ప్రజలు కోరుతున్నారు. ప్రస్తుతం కానరాని వర్షాల కారణంగా ప్రతి గ్రామంలోని చేతిపంపులు, బోర్లలోని నీళ్ళు అడుగంటి ప్రజలు నీళ్ళ కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా చాలా బోర్లల్లో నీళ్ళు కొంచెం అడుగంటిన విషయం వాస్తవమైనా కూడా ఆ నీళ్ళు అందడానికి అవసరమైన పైపులు బోర్లల్లో కనిపించడం లేదు.

# వివేకా హత్యపై ప్రస్తావన

## కడప కోర్టుపై సుప్రీం స్టే

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

సుప్రీంకోర్టులో వైసీపీ అధినేత, సీఎం వైయస్ జగన్‌కు మరో ఎదురు దెబ్బ తగిలింది. వైయస్ వివేకా హత్య కేసు అంశాన్ని ఎన్నికల ప్రచారంలో ప్రస్తావించ కూడదంటూ కడప కోర్టు ఇచ్చిన ఆదేశాలపై సుప్రీంకోర్టు శుక్రవారం స్టే విధించింది. అలాగే వైయస్ షర్మిలతో పాటు ఇతరులపై దాఖలైన కోర్టు ధిక్కరణ కేసులపైనా కూడా సుప్రీంకోర్టు స్టే విధించింది. ఎన్నికల ప్రచారంలో వైయస్ వివేకా హత్య కేసు ప్రస్తావించవద్దంటూ కడప కోర్టు ఇచ్చిన ఉత్తర్వులు భావ ప్రకటనా స్వేచ్ఛకు విరుద్ధంగా ఉన్నాయని సుప్రీంకోర్టు ఈ సందర్భంగా అభిప్రాయపడింది. దీంతో ఈ అంశంలో వైయస్ షర్మిల, సునీత నర్రెడ్డిలకు ఊరట లభించినట్లు అయింది. అయితే ఇప్పటికే ఎన్నికలు ముగియడంతో ఇప్పుడు పెద్దగా లాభించే అవకాశం లేదు. కడప లోక్‌సభ స్థానం నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పీసీసీ అధ్యక్షురాలు వైయస్ షర్మిల బరిలో దిగారు. ఆ క్రమంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా తన చిన్నాన్న వైయస్ వివేకా హత్య అంశాన్ని పదే పదే ప్రస్తావించారు. ఈ హత్య కేసులో అసలు సిసలు సూత్రధారులంటూ కడప ప్రస్తుత ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి, వైయస్ భాస్కరరెడ్డిలను ఆమె వివిధ సందర్భాల్లో గుర్తు చేస్తున్నారు. అయితే ఈ హత్య కేసులో ప్రమేయమున్న వైయస్ అవినాష్ రెడ్డికి మరోసారి కడప ఎంపీ టికెట్.. ఆ పార్టీ అధినేత వైయస్ జగన్ కేటాయించారంటూ వైయస్ షర్మిలతోపాటు వైయస్ వివేకా కుమార్తె సునీత నర్రెడ్డి నేరుగా ప్రజల్లోకి వెళ్లి ఆరోపణలు సంధిస్తున్నారు. దీంతో ఎన్నికల ప్రచారంలో వైయస్ వివేకా



హత్య కేసు అంశాన్ని వైయస్ షర్మిల, సునీత ప్రస్తావించ కుండా ఆదేశాలు ఇవ్వాలంటూ.. కడప జిల్లాలోని వైసీపీ నాయకులు స్థానిక జిల్లా కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ నేపథ్యంలో ఎన్నికల ప్రచారంలో వైయస్ వివేకా హత్య కేసు అంశాన్ని ప్రస్తావించ వద్దంటూ 'వారిని' కోర్టు ఆదేశించింది. దీనిపై వైయస్ షర్మిల, సునీత నర్రెడ్డిలు.. సుప్రీంకోర్టును ఆశ్రయించారు. దీంతో వైయస్ వివేకా హత్య కేసు అంశంలో కడప కోర్టు ఇచ్చిన ఆదేశాలపై సుప్రీంకోర్టు తాజాగా స్టే విధించింది.

# మిషన్ భగీరథ పేరుతో అతిగా ప్రచారం

## ఫ్లోరైడ్ ప్రాంతాలకు నేటికీ కలగని విముక్తి

## నక్కలగండి పూర్తయినే ఈ ప్రాంతానికి మోక్షం

**నల్లగొండ, అక్షిత ప్రతినిధి :**

మిషన్ భగీరథ పూర్తిస్థాయిలో అమల్లోకి వచ్చివుంటే ఈ పాటికి నల్లగొండ జిల్లాలో ఫ్లోరైడ్ భూతం అదుపులోకి వచ్చేది. కానీ బిఆర్ఎస్ పథకం ఆచరణ కన్నా ఆర్భాటపు ప్రచారానికి ప్రాధనా÷-యం ఇచ్చింది. మిషన్ భగీరథతో నల్లగొండ ఫ్లోరైడ్‌ను తరిమికొట్టామని అబద్దాలు అతిగా ప్రచారం చేశారు. నిజానికి శుద్ద జలం పంపిణీ జరిగితే తప్ప ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఫ్లోరైడ్ నివారణ జరిగేలా కనిపించడం లేదు. ఇంటింటికి నీరు వస్తేనే ఇది దూరం అవుతుంది. భూగర్భ జలాల వినియోగం తగ్గితేనే ఇది సాధ్యం కాగలదు. శాశ్వత కరువు, ఫ్లోరోసిస్ నివారణకు కృష్ణా జలాలు అందించాలన్న పథకం ముందుకు సాగక పోవడంతో ఫ్లోరైడ్ గ్రామాలకు శాప విమోచనం కలగలేదు. జిల్లాలోని దేవరకొండ, మునుగోడు ప్రాంత ప్రజలు ఫ్లోరైడ్‌తో పోరాడుతున్నారు. ఫలితంగా నక్కలగండి ఎత్తిపోతల ద్వారా కృష్ణా జలాలు అందించనున్నట్టు గత ప్రభుత్వం ప్రకటించి, ముప్పై లక్షలు కేటాయించింది. కానీ ప్రభుత్వం ఈ పథకాన్ని పూర్తి చేయకపోవడంతో ప్రజలకు మంచినీటి లక్ష్యం నెరవేరలేదు. శ్రీశైలం ఎడమగట్టు సొరంగం పథకాన్ని చేపట్టి గ్రావిటీ ద్వారా 30 టీఎంసీల నీరు నల్గొండ జిల్లాలో అదనంగా మూడు లక్షల ఎకరాలకు సాగునీరు, 700 గ్రామాలకు తాగునీరు అందించాలని జిల్లా ప్రజలు ఆందోళన చేపట్టారు. దీంతో గతంలో నిపుణుల కమిటీ ఇచ్చిన నివేదిక ఆధారంగా శ్రీశైలం కుడి, ఎడమ కాల్వలకు శంకుస్థాపన చేశారు. అయితే కుడి కాలువ పనులు పూర్తయ్యాయి. ఎడమ కాలువ పనులు మాత్రం నత్తనడకన సాగాయి. ఎస్ఎల్‌బీసీని పెండింగ్‌లో పెట్టి ఎత్తిపోతల పథకాన్ని చేపట్టడం జరిగింది. శ్రీశైలం సొరంగం పథకాన్ని చేపట్టాలన్న జిల్లా ప్రజల ఆందోళనతో అనుమతిచ్చారు. అందులో రెండు టన్నల్స్‌కు 1950 కోట్లతో ఇపిసితో టెండర్ పిలిచి జేపీ అసోసియేషన్స్ వారితో ఒప్పందం జరిగింది. దీన్ని నాలుగేళ్లలో పూర్తిచేయాల్సి ఉండగా, ప్రభుత్వం నిధులు కేటాయించనందున పూర్తికాలేదు. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే యాభై ఏళ్లు గడిచినా ఈ ప్రాజెక్టు పూర్తికాదు. కాబట్టి తక్షణమే పూర్తిచేసి అందులో అంతర్భాగమైన నక్కలగండి (లోయర్‌డిండి) రిజర్వాయర్ పనులను వెంటనే ప్రారంభించాలి. ఈ పథకంలో ఎస్ఎల్‌బీసీ సొరంగమార్గం ద్వారావచ్చే నాలుగువేల క్యూసెక్కులలో మూడువేల క్యూసెక్కులను దిగువ డిండి (నక్కలగండి) జలాశయం నుంచి రెండు స్టేజీలలో ఎగువ డిండికి 30 టీఎంసీల నీటిని ఎత్తిపోసి 3.4 లక్షల ఎకరాలకు సాగునీరందించే సౌకర్యం ఉన్నది. శ్రీశైలం సొరంగ మార్గం ద్వారా వచ్చే నీటిని నక్కలగండి (చందంపేట మండలం) వద్ద 7. టీఎంసీల సామర్థ్యంతో లోయర్ డిండి రిజర్వాయర్‌ను ఏర్పాటు చేస్తారు. అక్కడి నుంచి ఎడమ కాలువ ద్వారా ఏఎమ్మార్పీకి సరఫరా చేస్తారు. గోనబోయినపల్లి సమీపంలోని మేళ్లచెరువును మిడ్ డిండి రిజర్వాయర్‌గా 11 టీఎంసీల సామర్థ్యంతో నిర్మిస్తారు. మిడ్ డిండి నుంచి 12.75 కిలోమీటర్ల సొరంగం ద్వారా పంప్‌హౌస్‌కు నీటిని విడుదల చేసి, అక్కడి నుంచి 560 మీటర్ల పొడవు, మూడుమీటర్ల వ్యాసార్థం కలిగిన ఆరు పైపుల ద్వారా 134 మీటర్ల ఎత్తు నుంచి అప్పర్ డిండికి సరఫరా చేస్తారు. ప్రస్తుత డిండి రిజర్వాయర్ సామర్థ్యాన్ని 7.2 టీఎంసీలకు పెంచుతారు. మధ్య డిండి రిజర్వాయర్ నుంచి .7 కిలోమీటర్ల పొడవు కాల్వలు తవ్వుతారు. ఈ కాలువకు మధ్యలో కాసారం, దేవరకొండ, సామలపల్లి గ్రామాల వద్ద 7 టీఎంసీల సామర్థ్యంతో మూడు రిజర్వాయర్లు నిర్మిస్తారు. ఇవేగాక మైనంపల్లి, ఉప్పువాగు, నాంపల్లి, ఇర్విన్ వద్ద కూడా రిజర్వాయర్లు ఏర్పాటు- చేస్తారు. మిడ్ డిండి ద్వారా డిండి, దేవరకొండ, చందంపేట, గుర్రంపోడ్, ఉప్పువాగు, నాంపల్లి, మునుగోడు, చండూరు, కనగల్లు, నల్గొండ మండలాలలో సుమా రు 90,500 ఎకరాలు, అచ్చంపేట మండలంలో 1000 ఎకరాలకు సాగునీరు అందుతుంది. నల్గొండ జిల్లాలో పశ్చిమ భాగంగా ఉన్న దేవరకొండ, మునుగోడు, నల్గొండ నియోజకవర్గాల్లో 14 కరువు పీడిత మండలాలలో మహబూబ్‌నగర్ జిల్లాలోని అచ్చంపేట, కల్వకుర్తి నియోజకవర్గాల్లోని ఐదు మండలాల్లో సాగు, తాగునీరు అందించే ఈ పథకానికి ప్రణాళిక చేశారు. దీనిపై ఇప్పటికైనా సిఎం రేవంత్ రెడ్డి శ్రద్ధ పెట్టాల్సి ఉంది.

# అడవిదొంగలపై ఆలస్యంగా చర్యలు

## పోడుతో కోట్లాది వృక్ష సంపద ఖతం

## ఆలస్యంగా మేల్కొన్న అటవీ అధికారులు

**ఆదిలాబాద్, అక్షిత ప్రతినిధి :**

ఆదిలాబాద్ టేకు కలపకు ఇతర ప్రాంతాల్లో మంచి డిమాండ్ ఉండడంతో స్మగ్లర్లకు కాసుల వర్షం కురిపిస్తోంది. కోట్లాది రూపాయల కలప అ క్రమంగా తరలిపోతుంటే లక్షలాది రూపాయల అక్రమ కలపను అటవీశాఖ అధికారులు స్వాధీనం చేసుకుంటున్నారు. జిల్లా నుంచి ప్రతి రోజు లక్షలాది రూపాయల విలువ చేసే టేకు కలప కరీంనగర్, నిజామాబాద్, హైదరాబాద్ ప్రాంతాలకు అక్రమంగా తరలిపోతుందన్న విమర్శలు ఉన్నాయి. అధికారుల కన్నుగప్పి స్మగ్లర్లు ఎల్లలు దాటిస్తున్నారు జింక, దుప్పులు, అడవి పంది తదితర వన్యప్రాణులను వేటగాళ్లు హతమార్చి మాంసాన్ని కరీంనగర్, వరంగల్, హైదరాబాద్‌కు తరలిస్తున్నారు. జిల్లాలో కలప స్మగ్లర్లు, వన్యప్రాణుల వేటగాళ్లు ఎవరూ, వారు ఎక్కడికి సరఫరా చేస్తున్నారనే విషయాలు అటవీశాఖ అధికారులకు తెలిసినప్పటికీ వారు ఇచ్చే కాసులకు కక్కుర్తి పడి పట్టించుకోడం లేదనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అటవీ ప్రాంతంలోని 2 వందల ఎకరాల్లోని కోట్లాది రూపాయల విలువ చేసే టేకు వృక్షాలను గిరిజనులు పోడు వ్యవసాయం పేరిట నరికివేశారు. వందలాది ఎకరాల్లోని వేలాది టేకు వృక్షాలను నరికి అక్రమంగా కలపను ఇతర ప్రాంతాలకు ఇప్పటికే తరలించుకు పోయారు. అటవీ సంపద నాశనం కావడానికి కారకులైన ఆ శాఖ అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. అడవుల జిల్లా ఆదిలాబాద్‌ను అందినకాడికి దోచుకుంటున్నారు. ఇప్పటికే స్మగ్లర్లు అడవులను పూర్తిగా ధ్వంసం చేశారు. వన్యప్రాణుల ను ఇష్టం వచ్చినట్లుగా వేటాడారు. ఆదిలాబాద్ జిల్లా అంటే దట్టమైన దండకారణ్యంతో ఒకప్పుడు అడవుల జిల్లాగా పేరు ఉండేది. ఆకాశాన్ని ముద్దాడే టేకు వృక్షాలతో కనుచూపు మేర పచ్చని చెట్లతో, పక్షుల కిలకిలరావాల, చెంగుచెంగున ఎగిరే జింకలతో అహ్లాదకరంగా ఉండేది. స్మగ్లర్ల, వేటగాళ్ల ధన దాహానికి అటవీశాఖ అధికారుల అవినీతి, అక్రమాలు తోడవడంతో అడవి తల్లి నేలకొరగగా, వన్యప్రాణులు అంతరించిపోయే దుర్భర పరిస్థితి దాపురించింది. కవ్వాల్ అభయారణ్యంతోపాటు జిల్లాలోని ఇతర అటవీ ప్రాంతాల నుంచి టేకుతోపాటు ఇసుక, రాయి, మొరం అక్రమంగా తరలిస్తున్నారు. ఈ విషయం అంతా కింది స్థాయి నుంచి ఉన్నతాధికారుల వరకు తెలిసినప్పటికీ మామూళ్లు తీసుకుని మౌనంగా ఉంటున్నారనే ఆరోపణలు పెద్ద ఎత్తున వినిపిస్తున్నాయి. అటవీశాఖ చెక్‌పోస్టుల్లోని సిబ్బంది అడవుల నుంచి అక్రమ కలప, ఇసుక, రాయి, వన్యప్రాణుల మాంసాన్ని తరలించకుండా చర్యలు తీసుకోవాల్సి ఉండగా వాటిని ఆ వాహనాల నుంచి డబ్బులు తీసుకు ని వదిలిపెట్టడంతోపాటు- ఇతర వాహనాల నుంచి కూడా ఎంతో కొంత ముక్కుపిండి మరీ వసూలు చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. రిజర్వు ఫారెస్టులో చెరువుల నిర్మాణాలు చేపట్టరాదనే నిబంధనలు ఉన్నప్పటికీ పెంబి రిజర్వు ఫారెస్టులో చెరువులను నిర్మించారు. జిల్లా విస్తీర్ణంలో ఒకప్పుడు 40 శాతం ఉన్న అడవి ఇప్పుడు చాల తక్కువ శాతంలో ఉంది. అడవిని, కవ్వాల్ అభయారణ్యం నుంచి చిన్న కర్ర కూడా బయటకు వెళ్లకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశామని అటవీశాఖ అధికారులు చెబుతున్నారు. గతంతో పోలిస్తే భద్రతను కట్టుదిట్టం చేశామన్నారు. ఎలాంటి అక్రమాలకు పాల్పడ్డా కఠినంగా వ్యవహరిస్తున్నామని చెప్పారు.

# అధికారుల ఉదాసీనతతో వాల్టాకు తూట్లు

## విచ్చలవిడి బోర్ల తవ్వకాలతో అడుగంటిన జలాలు

**నిజామాబాద్,అక్షిత ప్రతినిధి :**

వర్షాభావంతో చాలాచోట్ల ఇష్టం వచ్చినట్లుగా బోర్ల తవ్వకం చేపడు తున్నారు. బోరుబావుల రిజిస్ట్రేషన్ చట్టం ప్రకారం ప్రతిబావి యజమానీ 10 రూపాయలను రెవెన్యూ కార్యాయలంలో చెల్లించి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి. బోరు తవ్వకం సమంలో సమీపంలోని మరోబోరు, బావికి కనీసం 200 మీటర్ల దూరం పాటించాలి. కొత్తగా బోరుబావి వేసుకునే రైతు అధికారులకు సమాచారం ఇవ్వడం ద్వారా శాస్త్రీయపద్ధతులను అనుసరించి జియాలాజికల్ అధికారులు సర్వే నిర్వహిస్తారు. అధికారులు సూచించిన ప్రదేశంలో బోరుబావి పడకుంటే రూ.10వేల వరకు బాధిత రైతుకు బీమా సౌకర్యం లభిస్తుంది. అయితే రైతుల్లో నెలకొన్న అవగాహన లోపంతో తమ ఇష్టానుసారంగా బోరుబావులు తవ్వించి ఆర్థికంగా నష్టపోతున్నారు. అధికారుల్లో నెలకొన్న ఉదాసీనత వైఖరిని కొందరు అక్రమార్కులు సొమ్ము చేసుకుంటున్నారు. ఫలితంగా వాల్టాచట్టం క్షేత్రస్థాయిలో అమలుకు నోచుకోవడం లేదు. బోరుబావుల తవ్వకం, చెట్లనరికివేత, నదులు, వాగుల నుంచి ఇసుకతీత, తాగునీటి వనరుల కలుషితం వంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలకు అడ్డుకట్టపడక పోగా, వాల్టా చట్టంలోని నియమనిబంధనలు కాగితాలకే పరిమితమవుతున్నాయి. రిగ్గుల రిజిస్ట్రేషన్ బోరుబావులు తవ్వే రిగ్గుల యజమాని రూ.10వేలు చెల్లించి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి. రిజిస్ట్రేషన్ లేకుండా బోరుబావులను తవుతున్న రిగ్గులను అధికారులు సీజ్‌చేయాల్సి ఉంటుంది. అలాంటి చర్యలేవీ లేకపోవడంతో రిగ్గుల యాజమాన్యాలు తమకు నచ్చిన ప్రదేశంలో బోరుబావి తవ్వకాలు చేపట్టి రైతుల నుంచి వేలాది రూపాయాలు వసూలు చేస్తున్నారు. పర్యావరణం, భూగర్భజలాలు, సహాజవృక్షసంపద పరిరక్షణ కోసం వాల్టా చట్టాన్ని అమల్లోకి తెచ్చారు. అమలులో పారదర్శకత కొరవడి ఉల్లంఘన చర్యలు యథేచ్ఛగా కొనసాగుతున్నాయి. జిల్లా, డివిజన్, మండల స్థాయి అధికారుల మధ్య అవగాహన లోపంతో చట్టం ఉల్లంఘనదారులపై ఎలాంటి చర్యలు చేపట్టడం లేదన్న విమర్శలు వెలువడుతున్నాయి. భవిష్యత్ అవసరాలను దృష్టి లో ఉంచుకొని ప్రభుత్వం కొన్ని నిమయనిబంధనలు అందులో పొందుపరిచారు. మునిసిపల్ కార్పొరేషన్, మునిసిపాలిటీ-, గ్రామపంచాయతీల పరిధిలో చెట్లను పరిరక్షించి వాతావారణ కాలుష్యాన్ని నియంత్రించేందుకు రెవెన్యూ, అటవీ శాఖ, గ్రామపంచాయతీ అధికారులు కృషి చేయాలి. ఎవరైనా చెట్ల యజమానిచెట్లను తన అవసరాల కోసం పడ గొట్టాలనుకుంటే అధికారుల నుంచి అనుమతిపొందాలి. చెట్లను నరికివేసిన 30 రోజుల వ్యవధిలో సమీప ప్రదేశంలో రెండు మొక్కలు నాటాల్సి ఉంటుంది. సంబంధిత అధికారులకు అప్పగించిన బాధ్యతలను క్షేత్రస్థాయిలో అమలు చేయకపోవడంతో గ్రామాల్లోని సహజ అటవీ వృక్ష సంపద తగ్గుతున్నది. బొగ్గుబట్టీల వ్యాపారులు గ్రామశివారు భూముల్లోని చెట్లను నరికించి కాల్చడంతో తయారైన బొగ్గొను ఇతరప్రాంతాలకు తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. ఫలితంగా సమీపగ్రామాల్లో వాతావరణ కాలుష్యం పెరుగుతున్నది. నీటి కలుషితంపై నియంత్రణ భూగర్భజలాలు కలుషితం కాకుండా నియంత్రించేందుకు అధికారులు చర్యలు చేపట్టాలి.

# ఇక్ఫాయ్ ఘటనలో కొనసాగుతున్న దర్యాప్తు

## ఘటనపై ఆరా తీస్తున్న పోలీసులు

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

ఇక్ఫాయి ఘటనపై ఇంకా సందిగ్ధత కొనసాగుతోంది. లా విద్యార్థిని లేఖ్య వర్ధిని ఒంటిపై గాయాలపై ఇప్పటికీ స్పష్టత రాని పరిస్థితి. వాష్ రూమ్‌లో ఏం జరిగింది అనేది ఇప్పటికీ సస్పెన్సే. అసలు ఘటన ఎలా జరిగిందనే దానిపై యూనివర్సిటీ అధికాలు ఎటూ తేల్చుకోలేకపోతున్నారు. వేడినీళ్ళ కారణంగానే ఘటన జరిగిందని క్లారిటీ ఇవ్వలేము అంటూనే యాసిడ్ ఎటాక్‌ను యూనివర్సిటీ అధికారులు తోసిపుచ్చారు. గతంలో అనారోగ్య సమస్యలు అని చెబుతూనే... అందుకు గాను ఎటువంటి ఆధారాలు లేవు అంటున్న వైనం ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది. లేఖ్య వర్ధిని ఘటనపై యూనివర్సిటీ అధికారులు కనీసం పోలీసులకు కూడా ఫిర్యాదు చేయలేదు. ప్రస్తుతం కొత్తపేట ఓమ్ని హాస్పిటల్‌లో లేఖ్య వర్ధిని చికిత్స పొందుతోంది. ఘటనపై క్లూస్ టీమ్స్ చేతిలో ఆధారాలు ఉన్నట్లు తెలుస్తోంది. మొకిలా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మే 15 న సాయంత్రం మా విద్యార్థికి గాయాలు అయ్యాయి. అమ్మాయిపై వేడి నీళ్ళు పడ్డాయి. యాసిడ్ దాడి జరగలేదు. అమ్మాయి శరీరం 40? కాలిపోయింది. విద్యార్థి తిరుపతి కు చెందిన అమ్మాయి. విద్యార్థి యూనివర్సిటీల్లో ÷నైల్ ఇయర్ లా చదువుతుంది. మే 15 న సాయంత్రం 7:28 గంటలకు సాయంత్రం రూమ్‌లో నుండి బయటికి వచ్చింది. రూమ్ నుంచి బయటికి రాగానే ర్యాష్ వచ్చిందని అమ్మాయి క్లినిక్‌కు వెళ్ళింది. హాస్టల్ రూమ్‌లో సీసీ కెమెరాలు ఉన్నాయి. పోలీసులు ఈ ఘటనపై లోతుగా దర్యాప్తు చేస్తున్నారు. కేవలం వేడి నీళ్ళు కారణంగానే అమ్మాయికు గాయాలు' అయ్యాయని వీసీ చెబుతున్నారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
www.aakshitha.com
సినిమా
CINEMA




# గాయంతోనే కేన్స్ ఫెస్టివల్‌కు ఐశ్వర్యాయ్

అంతర్జాతీయ చలన చిత్రోత్సవాల్లో ఫ్రాన్స్‌లో జరిగే కేన్స్‌కు ప్రత్యేకత ఉంది. ప్రపంచవ్యాప్తంగా ఎందరో సినీ తారలు ఈ కార్యక్రమంలో పాల్గొని రెడ్ కార్పెట్‌పై సందడి చేస్తుంటారు. ఈ కేన్స్ వేడుకల్లో బాలీవుడ్ స్టార్ హీరోయిన్, మాజీ ప్రపంచ సుందరి ఐశ్వర్యరాయ్ బచ్చన్ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుంటారు. విభిన్న కాస్ట్యూమ్స్‌తో అలరిస్తుంటుంది. కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌కు కొత్త కళ తెస్తుంటుంది ఐశ్వర్య. ఆమె రెడ్ కార్పెట్‌పై అలా నడుచుకూంటూ వస్తుంటే కెమెరా కళ్లన్నీ ఐష్ వైపే ఉంటాయి. అయితే, ఈ సారి ఆమె గాయంతోనే కేన్స్‌లో పాల్గొనబోతోంది. గాయం కారణంగా చేతికి కట్టుతోనే కుమార్తెతో కలిసి ఐశ్వర్య ఫ్రాన్స్‌కు పయనమైంది. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతోంది. ఫ్రాన్స్ వేదికగా ఏటా కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్ అట్టహాసంగా జరుగుతుందన్న విషయం తెలిసిందే.




# నిందతో వస్తున్న వరుణ్ సందేశ్

కాంద్రకోట మిస్టరీ అంటూ యథార్థ సంఘటనల నేపథ్యంలో తెరకెక్కుతోన్న చిత్రం 'నింద'లో వరుణ్ సందేశ్ హీరోగా నటించారు. ఈ మూవీని రాజేష్ జగన్నాథం నిర్మించడమే కాకుండా కథ, కథనాన్ని రాసి దర్శకత్వం వహించారు. ఇప్పటికే విడుదలైన టైటిల్ పోస్టర్, ఫస్ట్ లుక్ పోస్టర్ మంచి స్పందనను రాబట్టుకోగా.. తాజాగా ఈ మూవీ టీజర్‌ను విలక్షణ నటుడు నవీన్ చంద్ర చేతుల మీదుగా మేకర్స్ విడుదల చేశారు. ఇటీవల జరిగిన దాదా సాహెబ్ ఫాల్కే ఫెస్టివల్ అవార్డ్స్‌లో అవార్డును అందుకున్న నవీన్ చంద్ర టీజర్ విడుదల చేసిన అనంతరం చిత్రయూనిట్‌కు ఆల్ ది బెస్ట్ తెలిపారు. టీజర్ బాగుందని టీంను మెచ్చుకున్నారు. సినిమా మంచి విజయం సాధించి టీమ్ అందరికీ మంచి పేరు తీసుకురావాలని కోరారు. టీజర్ విషయానికి వస్తే.. 'జీవితంలో కొన్ని సార్లు తప్పని తెలిసినా చేయక తప్పదు'.. అనే డైలాగ్‌తో మొదలైన ఈ టీజర్‌లో ఎన్నో కోణాలున్నాయి. అందమైన ప్రేమ కథ కనిపిస్తోంది. దాంతో పాటుగా మర్డర్, క్రైమ్ మిస్టరీ కూడా ఉన్నట్టుగా తెలుస్తోంది. అలాగే టీజర్‌లోని విజువల్స్ కూడా ఎంతో న్యాచురల్‌గా ఉన్నాయి. మరీ ముఖ్యంగా ఆర్ఆర్ అయితే మూడ్‌కు తగ్గట్టుగా సాగింది. థ్రిల్లింగ్ ఎలిమెంట్స్‌ను ఫీల్ అయ్యేలా నేపథ్య సంగీతం సాగింది. ప్రస్తుతం ఈ మూవీకి సంబంధించి పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు జరుగుతున్నాయని.. త్వరలోనే సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నామని దర్శకనిర్మాత తెలిపారు.

# భారతీయుడు 2' ట్రైలర్ రిలీజ్ కోసం ప్లాన్

కమల్ హాసన్ హీరోగా శంకర్ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న చిత్రం 'భారతీయుడు 2' వీళ్లిద్దరి కాంబినేషన్‌లోనే వచ్చిన హిట్ సినిమా 'భారతీయుడు'కు సీక్వెల్‌గా ఇది రానుంది. తాజాగా దీనికి సంబంధించిన కొన్ని అప్‌డేట్స్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. మూడో భాగంపై కూడా వార్తలు వస్తుండడంతో సినీ ప్రియులు సంబర పడుతున్నారు. 'భారతీయుడు 2'తో పాటే మూడో భాగాన్ని కూడా సిద్ధం చేస్తున్నట్లు టీమ్ ఇప్పటికే ప్రకటించిన సంగతి తెలిసిందే. పార్ట్ 3కు సంబంధించిన షూటింగ్‌ను కూడా శంకర్ కంప్లీట్ చేసినట్లు వార్తలు వస్తున్నాయి. ఈ రెండు సినిమాలను ఏడాదిలోపే విడుదల చేయాలని చిత్రబృందం భావిస్తున్నట్లు సమాచారం. 'భారతీయుడు 2' ట్రైలర్ రిలీజ్ కోసం యూనిట్ ఓ భారీ ఈవెంట్‌ను ప్లాన్ చేస్తోందట. ఇప్పటికే పనులు పూర్తయినట్లు టాక్. జూన్‌లో సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకు రానున్నట్లు చిత్రబృందం గతంలోనే తెలిపింది. జూన్‌కు పోస్ట్ ప్రొడక్షన్ పనులు కష్టమని అందుకే దీన్ని జులై 12కు వాయిదా వేసినట్లు టాక్ వినిపిస్తుంది. అన్నిటికంటే ముఖ్యంగా ఈ మూవీ టీమ్ భారీ సర్‌ప్రైజ్‌కు ఎ÷-లాన్ చేసినట్లు తెలుస్తోంది. పార్ట్2 ÷-లక్లైమాక్స్‌లోనే మూడో భాగం ట్రైలర్‌ను ప్రదర్శించాలని చూస్తోందట. దానితో పాటే పార్ట్-3 విడుదల తేదీని కూడా ప్రకటించనున్నట్లు తెలుస్తోంది. 1996లో శంకర్ దర్శకత్వంలో వచ్చి సంచలనం సృష్టించింది 'భారతీయుడు'. సేనాపతి పాత్రలో కమల్ ఆహార్యం, హావభావాలు ప్రేక్షకుల్ని విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ చిత్రానికి సీక్వెల్‌గా 'భారతీయుడు 2' మరోసారి మ్యాజిక్ చేసేందుకు సిద్ధమైంది. ఇది విడుదలైన వెంటనే మూడో భాగానికి సంబంధించిన నిర్మాణాంతర పనుల్ని మొదలు పెట్టనున్నారు.





# నా బ్యాంక్ ఖాతా హ్యాక్ కాలేదన్న రేణూ

తన బ్యాంకు ఖాతా ఏమీ హ్యాక్ అవలేదని, తానే డొనేషన్ కోసం వివరాలు షేర్ చేశానని, సినీ నటి రేణు దేశాయ్ అన్నారు. జంతు సంరక్షణ కోసం రూ.3500 విరాళంగా ఇవ్వాలంటూ ఇన్‌స్టా వేదికగా ఆమె పెట్టిన పోస్ట్ వైరల్ అయింది. దీంతో పలువురు నెటిజన్లు స్పందించారు. మరికొందరేమో, ఆమె బ్యాంకు ఖాతాను గుర్తు తెలియని వ్యక్తులు హ్యాక్ చేసి, ఇలా డబ్బులు అడుగుతున్నారని సామాజిక మాధ్యమాల్లో పోస్టుల పెట్టారు. ఈ క్రమంలో రేణు దేశాయ్ వీడియో విడుదల చేశారు.

# విజయ్ చేజార్చుకున్న బిగ్ హిట్స్



చిత్ర పరిశ్రమతో పాటు, యువతలోనూ క్రేజ్ సొంతం చేసుకున్న కథానాయకుడు విజయ్ దేవరకొండ ఇటీవల ఆయన నటించిన 'ఫ్యామిలీస్టార్' ఆశించిన విజయాన్ని అందించలేకపోయింది. ప్రతీ నటుడి దగ్గరకు కొన్ని కథలు వస్తుంటాయి. అన్నింటినీ అందరూ చేయలేరు కదా! అలాగే విజయ్ దగ్గరకు వచ్చిన ఓ నాలుగు కథలు వివిధ కారణాల వల్ల ఆయన చేయలేకపోయారు. వేరే హీరోలతో చేసిన ఆ సినిమాలు బాక్సాఫీస్ వద్ద ఘన విజయాన్ని నమోదు చేశాయి. విజయ్ దగ్గరకు వచ్చిన కథల్లో 'భీష్మ' ఒకటి. వెంకీ కుడుముల దర్శకత్వంలో నితిన్, రష్మిక జంటగా నటించిన ఈ మూవీ మంచి ఎంటర్‌టైనర్‌గా అలరించింది. ఆర్గానిక్ ఫార్మింగ్ నేపథ్యంలో సాగే కథను వెంకీ తొలుత విజయ్‌కు చెప్పారు. అయితే, కొన్ని కారణాల వల్ల రిజెక్ట్ చేయాల్సివచ్చింది. ఈ మూవీ నితిన్ కెరీర్‌కు మంచి హెల్ప్ అయింది. అటు పూరి జగన్నాథ్, ఇటు రామ్ కెరీర్‌లో మైలురాయిలా నిలిచిన చిత్రం 'ఇస్మార్ట్ శంకర్'. తొలుత పూరి ఈ కథను విజయ్‌కు వినిపించారు. అయితే, డ్యూయల్ రోల్ కాన్సెప్ట్ విషయంలో విజయ్‌కు కొన్ని అనుమానాలు ఉండటంతో మూవీ చేసేందుకు ఆసక్తి చూపలేదు. దీంతో కథ రామ్ దగ్గరకు వెళ్లడం, తన ఎనర్జీని వందరెట్లు పెంచి 'ఇస్మార్ట్ శంకర్'గా రామ్ అలరించడం జరిగిపోయాయి.



# తెలంగాణ వ్యాప్తంగా పీజీఈసెట్ పరీక్ష వాయిదా

### జూన్ 10 నుంచి 13 వరకు తిరిగి నిర్వహణ

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

తెలంగాణ వ్యాప్తంగా పీజీఈసెట్ పరీక్షను వాయిదా వేయాలని జేఎన్టీయూహెచ్ నిర్ణయించింది. జూన్ 6 నుంచి 9 వరకు జరగాల్సిన టీఎస్ పీజీఈసెట్ పరీక్షలను జూన్ 10 నుంచి 13 వరకు నిర్వహించనున్నట్లు కన్వీనర్ అరుణ కుమారి తెలిపారు. స్టాఫ్ సెలక్షన్ కమిషన్, ÷ాఖాల గ్రూప్–1 ప్రిలిమినరీ పరీక్షల నేపథ్యంలో షెడ్యూల్‌లో స్వల్ప మార్పులు చేసినట్లు పేర్కొన్నారు. మరింత సమాచారం కోసం విద్యార్థులు ఉన్నత విద్యామండలి వెబ్ సైట్‌ని సందర్శించాలని తెలిపింది. పోస్ట్ గ్రాడ్యుయేట్ కోర్సు చేయడానికి ప్రభుత్వం నిర్వహించే ఎంట్రన్స్ ఎగ్జామ్ పీజీఈ సెట్. అభ్యర్థులు బీఈ, బీటెక్, బీఆర్క్, బీఎ÷–లానింగ్, బీఫార్మసీ, బీఎస్సీ ఉత్తీర్ణులైవారు అర్హులు.

# ఫీజులో డిసకౌంట్ పేరుతో మోసం

### యువకుడిని అరెస్ట్ చేసిన పోలీసులు

**హైదరాబాద్,అక్షిత ప్రతినిధి :**

యూఎస్ యూనివర్సిటీల్లో చదుతువుతున్న స్టూడెంట్స్ సెమిస్టర్ ఫీజు తమ ద్వారా చెల్లిస్తే 10శాతం డిస్కౌంట్ ఇస్తామంటూ మోసం చేసిన కనోళ్ళ అశోక్ అనే యువకుడిని పోలీసులు అరెస్ట్ చేశారు. ఏపీకి చెందిన అశోక్ కుమార్ ని హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. సుధాకర్ అనే యువకుడికి 10 శాతం డిస్కౌంట్ ఇప్పిస్తానని రూ.4 లక్షల 38 వేల 599 రూపాయలు వసూలు చేసి మోసం చేశాడు అశోక్. దీంతో బాధితుడు హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులను ఆశ్రయించాడు. విచారణ చేపట్టిన పోలీసులు అశోక్ కుమార్ పై ఐపీసీ సెక్షన్ 419, 420 కింద కేసు నమోదు చేశారు. నిందితుడు అశోక్ మొబైల్ ని పోలీసులు సీజ్ చేశారు. గతంలో అశోక్ జాం కన్‌స్టలెంట్ ఏజెన్సీలో పనిచేశాడు.

# ఎస్‌వోటి పోలీసుల దాడిలో మాదకద్రవ్యాలు స్వాధీనం

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

:కూకట్‌పల్లి ఠాణా పరిధిలోని శేషాద్రినగర్‌లో స్థానిక పోలీసులతో కలిసి ఎస్‌వోటీ పోలీసులు దాడులు నిర్వహించారు. శైలేష్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి అనే ఇద్దరు నిందితుల నుంచి 3 గ్రాముల ఎంఎండీఏ మాదకద్రవ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. మరోవైపు తులసీనగర్‌లో జగద్గిరిగుట్ట పోలీసులతో కలిసి సోదాలు నిర్వహించిన ఎస్‌వోటీ బృందం రోహిత్, తిలక్ సింగ్ అనే ఇద్దరు నిందితుల నుంచి 45 గ్రాముల గంజాయితోపాటు 3 గ్రాముల ఎంఎండీఏను స్వాధీనం చేసుకున్నారు. ఈ రెండు కేసుల్లోనూ నిందితులను అదుపులోకి తీసుకున్న పోలీసులు విచారిస్తున్నారు.

# ఎన్నికల హింసపై దర్యాప్తునకు సిట్ ఏర్పాటు

### నేడు నివేదిక సమర్పించనున్న ఇసి

**అమరావతి, అక్షిత ప్రతినిధి :**

ఏపీలో అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల సందర్భంగా పల్నాడు, తాడిపత్రి, తిరుపతిలలో పోలింగ్ రోజు, ఆ తర్వాత కూడా చెలరేగిన హింసపై దర్యాప్తునకు సిట్ ఏర్పాటైంది. ఏడీజీ స్థాయి అధికారి నేతృత్వంలో సిట్ నియామకం అయ్యింది. ఇప్పటికే ప్రాథమిక విచారణ కూడా మొదలు పెట్టినట్లు తెలుస్తోంది. శనివారంలోగా ఈసీకి సిట్ నివేదిక అందివ్వనున్నట్టు సమాచారం. పల్నాడు, తాడిపత్రి, తిరుపతిలలోని జరిగిన ఘటనలపై నివేదించనున్న తెలుస్తోంది. సిట్ నివేదిక ఆధారంగా ఈసీ తదుపరి చర్యలు తీసుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈసీ ఆదేశాలతో హింసాత్మక ఘటనలకు కారకులైన నేతల అరెస్టులు జరిగే అవకాశం ఉంటుంది. కొందరు అభ్యర్థులతో అంటకాగిన పోలీసులపైనా ఈసీ చర్యలు తీసుకునే అవకాశం కనిపిస్తోంది. కాగా హింసాత్మక ఘటనలు జరిగిన నియోజకవర్గాల్లో ఎమ్మెల్యే అభ్యర్థులను గృహ నిర్బంధం విధించారు. ఎమ్మెల్యే అభ్యర్థుల ఇళ్ల వద్ద సాయుధ పోలీస్ పికెట్లు ఏర్పాటు చేశారు. అదనంగా 25 కంపెనీల కేంద్ర సాయుధ బలగాలను మోహరించాలని దేశించిగా.. ఇప్పటికే రాష్ట్రానికి 20 కంపెనీల పారామిలిటరీ బలగాలు చేరుకున్నాయి. కౌంటింగ్, స్టాం÷–రగ్ రూమ్‌ల వద్ద మూడంచెల భద్రతను ఏర్పాటు చేయనున్నారు. స్టాం÷–రగ్ రూమ్‌ల వద్ద భద్రత, కౌంటింగ్ ఏర్పాట్లను సీఈవో పరిశీలించనున్నారు.

# ఇన్స్యూరెన్స్ డబ్బుల కోసం కోడలు దారుణం

### అత్తా, భర్తలను దుండగులతో చంపించే చత్నం

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

ఇన్స్యూరెన్స్ డబ్బుల కోసం ఓ మహిళ తన భర్త, అత్తపైనే హత్యాయత్నానికి పాల్పడింది. ఈ దారుణ ఘటన బేగంబజార్‌లో కలకలం రేపింది. బేగంబజార్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కట్టెలమండి సమీపంలో ఓ కోడలు తన బంధువులతో.. భర్త, అత్తపై దాడి చేయించింది. ఇంట్లోకి చొరబడిన దుండగులు విచక్షణా రహితంగా వారిపై దాడికి పాల్పడ్డారు. అత్తను చంపేస్తే బీమా సొమ్ము వస్తుందని కోడలు ప్లాన్ చేసినట్లు తెలుస్తోంది. స్థానికులు చూస్తుండగానే దుండగులు.. భర్త, అత్తలపై కత్తులు, కర్రలతో విచక్షణా రహితంగా దాడి చేశారు. డయల్ 100కు ఫోన్ చేసినా స్పందన లేదని బాధితులు పేర్కొన్నారు. స్థానికులు బాధితులను ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతున్నారు. ఈ దాడి దృశ్యాలు సీసీ ఫుటేజీలో నమోదయ్యాయి. ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి రాగా.. తమకు పోలీసులు న్యాయం చేయాలని బాధితులు వేడుకుంటున్నారు.

# ప్రజలు లబ్దిపొందేలా రియల్ ప్రోత్సాహకాలు

### హరిత భవనాల నిర్మాణాలకు మరింత ఆదరణ

### గ్రీన్ బిల్డింగ్ ప్రాపర్టీ షో ప్రారంభంలో మంత్రి శ్రీధర్ బాబు







**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

ప్రతి పౌరుడు లబ్ది పొందేలా తమ ప్రభుత్వ విధానాలు, కార్యక్రమాలు ఉంటాయని తెలంగాణ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. దీర్ఘకాలిక వ్యూహాలతో ముందుకెళ్తున్నామని చెప్పారు. నిర్మాణ రంగంలో హరిత భవనాలు పర్యావరణ పరిరక్షణకు ఎంతో ఉపయోగపడతాయన్నారు. నగరంలోని హైటెక్స్‌లో గ్రీన్ బిల్డింగ్ ప్రాపర్టీ షోను మరో మంత్రి ఉత్తమ్‌కుమా ర్‌రెడ్డితో కలిసి శ్రీధర్‌బాబు ప్రారంభించారు. 40 శాతం విద్యుత్‌ను నిర్మాణరంగం వినియోగిస్తోంది. కర్బన ఉద్గారాలు సైతం వెలువడుతున్నాయి. హరిత భవనాల గురించి కొనుగోలు దారులకు నిర్మాణ సంస్థలు అవగాహన కల్పించాలి. 2003లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో వీటి నిర్మాణం ప్రారంభమైంది. ప్లాస్టిక్ వినియోగంపై కేంద్రంలోని అప్పటి మన్మోహన్‌సింగ్ సర్కారు కఠిన చట్టాలను తీసుకొచ్చింది. గతంలో పౌర సరఫరాల శాఖ మంత్రిగా ఉన్నప్పుడు ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించేందుకు ఆకస్మిక తనిఖీలు చేశాను. కర్బన ఉద్గారాలను తగ్గించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి. మా ప్రభుత్వం ఏర్పడిన ఐదు నెలల్లోనే ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నాం. ఐటీ రంగంలో రూ.వేలకోట్ల పెట్టుబడులు వస్తున్నాయి. దీనివల్ల ఉద్యోగాలతో పాటు పరోక్షంగా ఎన్నో అవకాశాలు లభిస్తాయి. సులభతర వాణిజ్య విధానానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది. పెట్టుబడిదారులు, నిర్మాణ సంస్థలు, స్థిరాస్తి రంగానికి ప్రభుత్వం తోడ్పాటు అందిస్తుందని శ్రీధర్‌బాబు అన్నారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ గ్రీన్ బిల్డింగ్ కౌన్సిల్ వైస్ ప్రెసిడెంట్ శేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ స్థాయికి కోహెడ మార్కెట్ అభివృద్ధి

### ఖమ్మం మార్కెట్ అభివృద్ధికి ప్రణాళికలు

### మార్కెట్ యార్డులపై సోలార్ ప్యానెళ్ల ఏర్పాటు

### జిల్లాల్లో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లకు ప్రాధాన్యం

### టెస్కో ద్వారా శానిటరీ నాప్‌కిన్‌ల తయారీకి చర్యలు

### ఉన్నతస్థాయి సమీక్షలో మంత్రి తుమ్మల ఆదేశాలు



**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

తెలంగాణకు తలమానికంగా నిలవనున్న కొహెడ పండ్ల మార్కెట్ నుంచి అంతర్జాతీయంగా పండ్ల ఎగుమతులు జరిగేలా చర్యలు తీసుకోనున్నామని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. దీనిని అంతర్జాతీయ స్థాయి మార్కెట్‌గా అభివృద్ధి చేస్తామని అన్నారు. అధికారులతో ఆయన సమావేశమై మాట్లాడారు. అన్ని మౌలిక సదుపాయాలతో కొహెడ మార్కెట్ యార్డుని అభివృద్ధి చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని మార్కెటింగ్ శాఖ అధికారులను ఆదేశించారు. ఖమ్మం వ్యవసాయ మార్కెట్ యార్డును కూడా అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రంలో మార్కెటింగ్, గిడ్డంగుల సంస్థ గోదాములపై సౌరశక్తి ప్యానెల్స్ ఏర్పాటు దిశగా చర్యలు తీసుకోవాలి. తరచూ సంభవిస్తున్న అకాల వర్షాల నేపథ్యంలో రైతులు పంట నష్టపోకుండా ప్రతి జిల్లాలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు, తెలంగాణ రాష్ట్ర చేనేత సహకార సంఘం టెస్కో సంస్థ ద్వారా రాష్ట్రంలో 'శానిటరీ నాప్‌కిన్' తయారీ యూనిట్లు ఏర్పాటు చేయాలి. అలాగే, బుగ్గపాడు మెగా టెక్స్‌టైల్ పార్కులో వచ్చే నెలలలో పరిశ్రమల ప్రారంభోత్సవం దిశగా చర్యలు తీసుకోవాలని తుమ్మల అధికారులకు దిశానిర్దేశం చేశారు. టెస్కో ద్వారా రాష్ట్రంలో శానిటరీ నాప్ కిన్ తయారీ యూనిట్ల ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు. సచివాలయంలో తుమ్మల నాగేశ్వరరావు తన శాఖలపై పరిశ్రమల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ జయేష్ రంజన్, టీ.ఎస్.ఐ.ఐ.సి ఎండీ విష్ణువర్ధన్ రెడ్డి, జౌళిశాఖ సంచాలకులు అలుగు వర్షిణి, హార్టికల్చర్ సంచాలకులు అశోక్ రెడ్డి, వ్యవసాయ మార్కెటింగ్ శాఖ సంచాలకులు జి. లక్ష్మీబాయితో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ.. అకాల వర్షాల వలన రైతులు పంట నష్టపోకుండా ప్రతి జిల్లాలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. మార్కెటింగ్ , గిడ్డంగుల సంస్థ గోదాములపైన సోలార్ ప్యానెల్స్ ను ఏర్పాటు దిశగా చర్యలు తీసుకోవాలని మంత్రి తుమ్మల సూచించారు. కొహెడ పండ్ల మార్కెట్ నుండి అంతర్జాతీయంగా పండ్ల ఎగుమతులు జరిగేలా అన్ని మౌలికసదుపాయాల తో అభివృద్ధి చేయుటకు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని ఆయన అన్నారు. బుగ్గపాడు మెగా టెక్స్ టైల్ పార్కులో వచ్చేనెలలో పరిశ్రమల ప్రారంభోత్సవం దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. తెలంగాణకు తలమానికంగా నిలుస్తున్న కొహెడ పండ్ల మార్కెట్ నుంచి అంతర్జాతీయంగా పండ్ల ఎగుమతులు జరిగేలా చర్యలు తీసుకోనున్నట్లు చెప్పారు. ఇందులో భాగంగా అత్యాధునిక మౌలిక సదుపాయాలతో కొహెడ మార్కెట్ యార్డుని అభివృద్ధి చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ మేరకు మార్కెట్ అభివృద్ధికి సబంధించిన ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని మార్కెటింగ్ శాఖ అధికారులను ఆదేశించారు. అలాగే ఖమ్మం వ్యవసాయ మార్కెట్ యార్డును సైతం అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేయాలని, అందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశాలు మంత్రి నాగేశ్వర రావు జారీ చేశారు. దానితో పాటుగా రాష్ట్రంలో మార్కెటింగ్, గిడ్డంగుల సంస్థ గోదాములపై సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు దిశగా చర్యలు తీసుకోవాలని సూచించారు. టెస్కో సంస్థ ద్వారా రాష్ట్రంలో శానిటరీ నాప్‌కిన్ల తయారీ యూనిట్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, and Printed at Spoorthi Publications, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana, and Published at H.No.7-1059/1,Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana. Editor : Mathangi Guruvaiah, Email : akshithadaily@gmail.com, Cell: 9000556444 RNI NO.APTEL/2011/37073

19న సత్తెనపల్లి భవన్ ప్రారంభోత్సవం




వార్త 6లో




www.aakshitha.com

People's voice

అక్షిత

AKSHITHA NATIONAL DAILY

జాతీయ దినపత్రిక

# తెలంగాణ దిక్సూచి

శనివారం, 18 మే 2024 — పేజీలు : 8


# 25 నుండి జూన్ 3 వరకు ఇంటర్ సప్లిమెంటరి పరీక్షలు

ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు సజావుగా నిర్వహించాలి జిల్లా రెవెన్యూ అధికారి డి.రాజ్యలక్ష్మి



**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

ఈనెల 24 నుండి జూన్ 3 వరకు నిర్వహించనున్న ఇంటర్మీడియట్ సప్లమెంటరీ పరీక్షలలో విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని జిల్లా రెవెన్యూ అధికారి డి. రాజ్యలక్ష్మి అన్నారు. శుక్రవారం ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణపై డిఆర్ఓ ఛాంబర్ లో నిర్వహించిన జిల్లా స్థాయి సమన్వయ కమిటీ సమావేశంలో ఆమె మాట్లాడుతూ పరీక్షల సందర్భంగా ఎలాంటి విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని విద్యుత్ అధికారులను, గట్టి పోలీస్ బందోబస్తు తో పాటు, 144 సెక్షన్ ను విధించాలని పోలీస్ అధికారులను, జవాబు పత్రాలను డిఆర్ సి కేంద్రానికి పంపించడంలో జాగ్రత్తలు తీసుకోవాలని పోస్టల్ అధికారులను, ప్రతి ...మిగతా 2లో



## భూసార పరీక్షలపై రైతులకు అవగాహన

వార్త 8లో



## అమ్మ ఆదర్శ పాఠశాలల అభివృద్ధి పనుల పర్యవేక్షణ...

వార్త 8లో

## బట్టు రాధమాధవరెడ్డి వివాహ వార్షికోత్సవం



**మాడుగుల పల్లి అక్షిత ప్రతినిధి :**

శుక్రవారం మాడుగులపల్లి మండలంలో కుక్కడం గ్రామంలో గ్రామ యూత్ ఆధ్వర్యంలో కుక్కడం ఎంపిటిసి బట్టు రాధా మాధవరెడ్డి 34వ పెళ్లిరోజు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దంపతులకు శాలువాగప్పి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నూకపంగా నాగేష్ ,పందిరి అశోక్ ,నూకపంగా రమేష్ ,అఫ్జల్, నసీర్, వెంకన్న, శ్రీను. సైదులు. మధు .విక్రమ్ , తదితరులు పాల్గొన్నారు.

# గెలుపు బిఆర్ఎస్‌దే




బడుగుల లింగయ్య యాదవ్

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

నల్లగొండ, వరంగల్, ఖమ్మం శాసనమండలి పట్టభద్రుల నియోజకవర్గం నుండి 4 సార్లు బిఆర్ఎస్ గెలిచిందని ఈ సారి కూడా బిఆర్ ఎస్ అభ్యర్థి రాకేష్ రెడ్డి గెలుస్తారని మాజి ఎంపి బడుగుల లింగయ్య యాదవ్, స్థానిక మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావులు అన్నారు. శుక్రవారం సాయంత్రం స్థానిక బిఆర్ఎస్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రాకేష్ రెడ్డి సమర్థుడని,...మిగతా 2లో



## యాసంగి ధాన్యాన్ని సకాలంలో మిల్లులకు తరలించాలి...

వార్త 8లో

## సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన రాయపర్తి కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్

**రాయపర్తి అక్షిత ప్రతినిధి**

గురువారం రోజు మాదాపూర్ లో టిపిసిసి సోషల్ మీడియా కో-ఆర్డినేటర్లతో ఏర్పాటు చేసిన సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని రాయపర్తి సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ ఉబ్బని నవీన్ మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి సోషల్ మీడియా పాత్ర ఎంతో కీలకమైంది అన్నారు రానున్న గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలలో కూడా కాంగ్రెస్ గెలుపుకు సోషల్ మీడియా కార్యకర్తలు కృషి చేయాలన్నారు.



# ఆపదలో ఉన్న అవసరార్థులకు ఆప్తుడు జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి...

## 20 లక్షల ఆపరేషన్ ఉచితం....





**జనగామ, అక్షిత ప్రతినిధి:**

జనగామ నియోజకవర్గంలోని ఆపదలో ఉన్న ప్రజల, అవసరార్థుల ఆప్తుడు జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి. ఆపదలో ఉన్నామంటూ ఆరోగ్యరీత్యా ఆదుకోవాలని ఫోన్ చేసిందే తడవుగా స్పందిస్తూ నీలిమ ఆసుపత్రిలో చేర్పిస్తూ జనగామ నియోజకవర్గంలోని ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్న రాయన. క్రితం బచ్చన్నపేట మండల కేంద్రానికి చెందిన దళిత బిడ్డకు 20 లక్షల రూపాయల ఖర్చుతో కూడుకున్న బ్రెయిన్ ఆపరేషన్ ఉస్మానియా హాస్పిటల్ నందు ఉచిత ఆపరేషన్ జరుగగా 20 లక్షల రూపాయల బిల్లులను తనే స్వయంగా ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి భరించి కోలుకునే వరకు ఆసుపత్రి నందు ఉంచి మెడిసిన్ సైతం భరించి ఇంటికి క్షేమంగా పంపారు . అది మరువక ముందే మరో పేషెంట్ కు 20 లక్షల రూపాయల విలువచేసే ఆపరేషన్ చేసి వైద్య సహాయం అందించారు. నెల్లుట్ల గ్రామానికి చెందిన పూస లోజు రవి అనే విశ్వకర్మ కార్మికుడు తన వడ్రంగి పనిలో దుగోడ మిషన్ పై చేతికి గాయమై చేతిని కోల్పోయే పరిస్థితి ఏర్పడింది. దీంతో జనగామ పట్టణానికి చెందిన మాజీ కౌన్సిలర్, సీనియర్ బి ఆర్ ఎస్ నాయకులు గజ్జల నర్సిరెడ్డి వారి పరిస్థితిని చూసి చలించి సమస్యను జనగామ ఎమ్మెల్యే పళ్ళ రాజేశ్వర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఎమ్మెల్యే రాజేశ్వర్ రెడ్డి ఘట్కేసర్ లోని నీలిమ ఆసుపత్రికి తీసుకెళ్లాలని పురమయించారు. ఎమ్మెల్యే హామీతో ఘట్కేసర్ లోని నీలిమ హాస్పిటల్ కు వెళ్లి ఆధార్ కార్డు చూపించిన వెంటనే రవి పరిస్థితి ఎమర్జెన్సీగా భావించిన హాస్పిటల్ సిబ్బంది హాస్పిటల్ లో చేర్చుకొని అన్ని టెస్టులతో తో పాటు మరుసటి రోజు ఉచిత ఆపరేషన్ సైతం చేసారు. రవి శరీరంలోని కొంత స్కిన్ ని తీసి గాయమైన భాగంలో అతికించారు. ఒక్క రూపాయి తీసుకోకుండా 20 లక్షల రూపాయల విలువ చేసే ఆపరేషన్ తో పాటు మందులు వసతి ఉచితంగా కల్పించారని , ఎం ఎల్ ఏ పల్లా, ఆయన కుటుంబానికి రుణపడి ఉంటామని రవి కుటుంబ సభ్యులు భార్య తెలిపారు. నియోజకవర్గంలోని ప్రజలందరికీ ఉచిత వైద్యశాల సేవలు అందిస్తున్న ఎమ్మెల్యే పళ్ళ రాజేశ్వర్ రెడ్డికి విశ్వకర్మ సంఘం నాయకులు రామేశ్వర చారి దిగోజు నరసింహ చారి, తమ కులం తరఫున విశ్వకర్మ జాతి తరపున ఎమ్మెల్యే పళ్ళ రాజేశ్వర్ రెడ్డికి, ఆసుపత్రి సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

## వ్యక్తి అదృశ్యం



**వరంగల్, అక్షిత బ్యూరో:**

ఫొటోలో కనిపిస్తున్న వ్యక్తి పేరు ఇనిగాల బాబు : వయసు 55.శాంతి నగర్, కాశిబుగ్గ, వరంగల్. సదరు వ్యక్తి ఈ నెల తొమ్మిదిన ఇంట్లో నుండి బయిటికి వెళ్లి తిరిగి రాలేదు. ఆచూకీ తెలిసిన వాళ్ళు ఈ క్రింద నెంబర్ లకు ఫోన్ చేయగలరనీ అలాగే 15 వ తేదీన స్థానిక ఇంతేజార్ గంజి పోలీస్ స్టేషన్ లో కేసు కూడా నమోదు చేశారని బందువులు అన్నారు.ఆచూకీ తెలిసిన వారు ఈ క్రింది నంబర్లకు సమాచారం ఇవ్వాలని అభ్యర్థిస్తున్నారు. 9618124530, 9700101044,

## ఈవీయం ల వద్ద భద్రతను తనిఖీ చేసిన వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

**వరంగల్, అక్షిత బ్యూరో:**

ఈ నెల 13న జరిగిన వరంగల్ పార్లమెంట్ ఎన్నికలలో ఎనుమాముల మార్కెట్ నందు ఈవీఎం లు భద్రపరచిన స్ట్రాంగ్ రూముల బందోబస్తును వరంగల్ పోలీస్ కమిషనర్ తనిఖీ చేశారు. భద్రతా ఏర్పాట్లు ఎప్పటికప్పుడు 24గంటలు మూడంచెల భద్రతా నిఘా పెట్టాలని, అలాగే సీసీ కెమెరాలు అబ్జర్వేషన్ సక్రమంగా వుండేలా చూసుకోవాలనీ అధికారులకు ఆదేశాలు జారీచేసారు. ఈ కార్యక్రమంలో వరంగల్ పోలీస్ కమిషనర్ వెంట ఎనుమాముల పోలీస్ స్టేషన్ సీఐ రమేష్, ఎస్ఐ శ్రీకాంత్, సిఆర్పిఎఫ్ పోలీస్ సిబ్బంది ఉన్నారు.



## 25 నుండి జూన్ 3 వరకు ఇంటర్ సప్లిమెంటరి పరీక్షలు





(మొదటి పేజీ తరువాయి)

పరీక్ష కేంద్రం వద్ద ఉదయం ,మధ్యాహ్నం రెండు పూటలా ఏఎన్ఎం లను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని, అలాగే ఓఆర్ఎస్ పాకెట్లను సైతం సిద్ధంగా ఉంచాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారులను,ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలను దృష్టిలో ఉంచుకొని ఉదయం 8 గంటల నుండి అన్ని పరీక్షా కేంద్రాలకు చేరుకునే విధంగా తగినన్ని బస్సులు నడపాలని ఆర్టీసీ అధికారులను ,పరీక్ష కేంద్రాల పరిధిలో 144 సెక్షన్ తో పాటు, జిరాక్స్ కేంద్రాలను మూసి ఉంచేలా ఉత్తర్వులు జారీ చేయాలని రెవెన్యూ అధికారులను, అన్ని పరీక్ష కేంద్రాల వద్ద తాగునీరు వంటి కనీస సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు.అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి జిల్లాలో ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ పరీక్షలను ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా సజావుగా నిర్వహించేలా సహకారం అందించాలని కోరారు.కాగా ఈనెల 24 నుండి జూన్ 3 వరకు ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ పరీక్షలు జరగనున్నాయి. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షలు జరగనుండగా, మధ్యాహ్నం 2:30 గంటల నుండి సాయంత్రం 5:30 గంటల వరకు ఇంటర్మీడియట్ సెకండియర్ పరీక్షలు జరగనున్నాయి.ఈ సమావేశానికి జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి ఆర్ దశ్రు,అడిషనల్ ఎస్పి రాములు నాయక్, ట్రాన్స్కో డివిజనల్ ఇంజనీర్ సుధీర్ కుమార్, వైద్య ఆరోగ్యశాఖ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ రఫీ అహ్మద్, అసిస్టెంట్ పోస్ట్ మాస్టర్ శంకర్ నాయక్, డిప్యూటీ ఆర్ ఎం మాధవి, ఇతర అధికారులు హాజరయ్యారు.

## గెలుపు బిఆర్ఎస్‌దే

(మొదటి పేజీ తరువాయి)

విదేశాల్లో చదువుకున్న విద్యావంతుడని, ఉద్యోగ, నిరుద్యోగ, యువత, పట్టభద్రుల సమస్యలపై అవగాహన ఉన్నవాడని, ప్రశ్నించే గొంతుకని వారన్నారు. బిఆర్ఏస్ ప్రభుత్వం 1,64,000 ప్రభుత్వ, 20లక్షల ప్రైవేటు ఉద్యోగాలు కల్పించిందన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం బిఆర్ఎస్ హయాంలో ఇచ్చిన 30,000 ఉద్యోగాల నోటిఫికేషన్ ఉద్యోగాలిచ్చి మెమిచ్చామంటున్నారని విమర్శించారు. అదేవిధంగా బిజేపి ప్రభుత్వం ఏటా 2 కోట్ల ఉద్యోగాలని ఇవ్వలేదని ఆరోపించారు. ఈ నెల 21న 2000 మంది పట్టభద్రులతో టీఎన్ఆర్ గార్డెన్స్ లో విస్తృత సమావేశం ఏర్పాటు చేసినట్టు, మాజీ మంత్రి జి.జగదీష్ రెడ్డి, అభ్యర్థి రాకేష్ రెడ్డి హాజరవుతారని, 24న అభ్యర్థి రాకేష్ రెడ్డి మిర్యాలగూడలో మార్నింగ్ వాక్ ఉంటుందని తెలిపారు. సమావేశంలో మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డీ, డిసిఎంఎస్ చైర్మన్ డి.నారాయణరెడ్డి, రైతు బంధు సమితి మాజీ అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, జడ్పీ కో ఆప్షన్ సభ్యులు ఎండీ.మోహిస్సిన్ అలి, వేములపల్లి, మాడగులపల్లి పార్టీ అధ్యక్షులు నామిరెడ్డి కరుణాకర్ రెడ్డి, పాలుట్ల బాబయ్య, నాయకులు డి. చిట్టిబాబు, కట్టా మల్లేష్ గౌడ్, డి.అంజయ్య, రవీందర్ నాయక్ లు పాల్గొన్నారు.

# అమ్మ ఆదర్శ పాఠశాలల్లో పనులన్నింటిని పూర్తి చేయాలి

## పాఠశాల పునః ప్రారంభం నాటికి విద్యార్థులకు ఒక జత బట్టలను తప్పనిసరిగా ఇవ్వాలి

## రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి జిల్లా కలెక్టర్లకు ఆదేశం

**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా చేపట్టిన పనులన్నింటిని పాఠశాలలు పునః ప్రారంభమయ్యే నాటికి పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ. శాంతి కుమారి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. శుక్రవారం ఆమె హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లతో వివిధ అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా పాఠశాలల్లో పనులు చేపట్టడం వల్ల పాఠశాలలో ఎంతో పురోగతి కనిపిస్తున్నదని, అన్ని జిల్లాలలో పనులు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు ప్రభుత్వం యూనిఫామ్ పంపిణీ పై మాట్లాడుతూ 17 జిల్లాలకు బట్టలు పంపించడం జరిగిందని, తక్కిన జిల్లాలకు ఈ నెల 20 లోగా అందజేస్తామని, అన్ని జిల్లాలలో పాఠశాలల ప్రారంభం నాటికి కనీసం ఒక జత డ్రెస్ అయినా కుట్టించి విద్యార్థులకు ఇవ్వాలని చెప్పారు. ధరణిలో పెండింగ్లో ఉన్న దరఖాస్తులన్నింటిని ఈ నెలాఖరు నాటికి పరిష్కరించాలని, అలాగే ప్రజావాణి పిటిషన్లు సైతం పరిష్కరించాలన్నారు. యాసంగి ధాన్యం కొనుగోలు లో భాగంగా మిగిలిపోయిన ధాన్యం సేకరణను వెంటనే పూర్తి చేయాలని అలాగే ఆక్షన్ ధాన్యాన్ని సైతం త్వరగా లిఫ్ట్ చేసేలా చూడాలన్నారు. జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన,రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్,డిఈ ఓ భిక్షపతి,డి ఆర్ డి ఓ నాగిరెడ్డి,పౌర సరఫరాల అధికారి వెంకటేశ్వర్లు,జిల్లా మేనేజర్ నాగేశ్వర్ రావు,డిసిఓ





కరుణాకర్,వ్యవసాయ శాఖ జెడి శ్రవణ్, తదితరులు ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు.




# రుతుపవనాల రాకతో చల్లబడిన వాతావరణం



**చేర్యాల మే 17 అక్షిత ప్రతినిధి:**

సిద్దిపేట జిల్లా చేర్యాల మండలంలో కేరళ తీరం నుండి ఋతుపవనాల రాకతో రెండు రోజుల నుండి కురుస్తున్న వర్షాలకు చేర్యాల ఆకునూరు రాంపూర్ కాశ గుడిసెలు తదితర గ్రామాల్లో మూడు నెలల నుండి మండుటెండలు ఉండగా, ఒక్కసారిగా వేడి మంటలు తొలగి రుతుపవనాల రాకతో చిరుజల్లులతో కురిసిన వర్షాలకు చల్లటి వాతావరణం ఏర్పడడంతో పట్టణ మరియు గ్రామాలలో పిల్లలు పెద్దలు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ముందస్తు వర్షాలు కురుస్తున్నందున కొంతవరకు వడ్ల కొనుగోలు కేంద్రాల్లో అక్కడక్కడ గోనెసంచుల ఆలస్యం వల్ల, వర్షాలకు ధాన్యం తడిసిపోవడంతో రైతులు ఇబ్బందులకు గురవుతున్నారు. ఏది ఏమైనా చల్లటి వాతావరణం ఏర్పడడంతో ప్రజలు సంతోషంగా ఉన్నారు.

# సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ పనులను నిర్దిష్ట గడువులోగా పూర్తి చేయండి: రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ కార్యదర్శి క్రిస్టియానా జెడ్ చొంగ్తో

**వరంగల్, అక్షిత బ్యూరో:**

సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మాణ పనుల్లో వేగం పెంచి నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ కార్యదర్శి క్రిస్టియానా జెడ్ చొంగ్తో అధికారులను ఆదేశించారు. శుక్రవారం రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ కార్యదర్శి క్రిస్టియానా జెడ్ చొంగ్తో ఆ శాఖ కమిషనర్, టిఎస్ఎంఐడిసి మేనేజింగ్ డైరెక్టర్ ఆర్ వి. కర్ణన్, జాయింట్ కమీషనర్ వినయ్ కృష్ణారెడ్డి, కలెక్టర్ పి. ప్రావీణ్య లతో కలసి వరంగల్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి పనుల ప్రగతిని అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా నగరంలోని ఎం జి ఎం, ప్రభుత్వ కంటి ఆసుపత్రి, ప్రభుత్వ సికే ఎం ప్రసూతి ఆసుపత్రి, హన్మకొండ ప్రభుత్వ ఆసుపత్రి, ప్రభుత్వ టిబి ఆసుపత్రులలో ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్న విభాగాలు, ఉపస్థితిలో ఉన్న ఈక్విప్మెంట్, వరంగల్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలోకి మార్పు చేసే విభాగాలు తదితర అంశాలను ఆయా ఆసుపత్రుల పర్యవేక్షకులతో వారు కూలంకషంగా చర్చించారు. ఈ సందర్భంగా కార్యదర్శి క్రిస్టియానా జెడ్ చొంగ్తో అధికారులతో కలిసి కొనసాగుతున్న వరంగల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మాణ పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించి సమర్ధవంతంగా నిర్వహించుటకు పలు సూచనలు చేశారు. అనంతరం వారు ఎం జి ఎం ఆసుపత్రి లోని క్యాజువాలిటీ, పిడియాట్రిక్ విభాగాలను, కె ఎం సి లోని పి ఎం ఎస్ ఎస్ వై ఆసుపత్రి క్యాథ్ ల్యాబ్, డయాలిసిస్ విభాగాలను సందర్శించి ఎక్విప్మెంట్, అందిస్తున్న వైద్య సేవలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఎస్ఈ నాగేంద్ర, ఈఈ జితేందర్ రెడ్డి టిఎస్ఎంఐడిసి ఎస్ ఈ దేవేందర్, ఎం జి ఎం, ప్రభుత్వ కంటి ఆసుపత్రి, ప్రభుత్వ సికే ఎం ప్రసూతి ఆసుపత్రి, హన్మకొండ ప్రభుత్వ ఆసుపత్రి, ప్రభుత్వ టిబి ఆసుపత్రుల పర్యవేక్షకులు చంద్రశేఖర్, నిర్మల, విజయలక్ష్మి, శ్రవణ్, గిరిధర్, సికేఎం ప్రిన్సిపల్ మోహన్ దాస్, వైస్ ప్రిన్సిపల్ రాం కుమార్ రెడ్డి, ఎల్ అండ్ టి అధికారులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# స్కూల్ యూనిఫామ్ దుస్తులు కుట్టించి సకాలంలో అందించాలి...

## స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్...

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

సకాలంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులకు యూనిఫామ్ దుస్తులు అందించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ అధికారులు ను ఆదేశించారు. శుక్రవారం రఘునాదపల్లి మండలం బానాజి పేట ను సందర్శించి స్వశక్తి మహిళల స్కూల్ యూనిఫామ్ కుట్టు శిక్షణ కేంద్రాన్ని అదనపు కలెక్టర్ జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మొగు లప్ప తో కలిసి సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ...ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల సంక్షేమం కొరకు అందిస్తున్న యూనిఫామ్ దుస్తులు చేరాయని, సకాలంలో కుట్టించి అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# దుండిగల్ తండాలో కెమికల్ మాఫియా ఆగడాలు..

**మితిమీరుతున్న కెమికల్ మాఫియా ఆగడాలకు అడ్డుకట్ట పడేనా..?**

**ఫిర్యాదులు అందించిన పీసీబి అధికారులు. చుట్టపు చూపుగా. ఇలా వచ్చి అలా వెళ్తున్నారు.**

**తండా ప్రజలు తాగే మంచినీళ్ళ బోరు దగ్గర కెమికల్ వదలడం ఏమిటని. ఆందోళనలో తండావాసుల..**

**తండాలో కెమికల్ ఆగడాలకు అడ్డుకట్ట వేసే వరకు ఊరుకునె ప్రసక్తే లేదు అంటున్న స్థానిక కౌన్సిలర్. శంకర్ చౌహాన్ నాయక్..**

**మేడ్చల్ అక్షిత బ్యూరో :**







దుండిగల్ పురపాలక పరిధి దుండిగల్ తండా 2లో చెరువులు,కుంటలను అడ్డాగా చేసుకొని కెమికల్ మాఫియా సాగిస్తున్న ఆగడాలకు అడ్డుకట్ట పడడంలేదు,స్థానిక పోలీస్ ల నిఘా వైఫల్యం,పీసీబీ అధికారుల నిర్లక్ష్యం స్థానిక ప్రజలకు శాపంగా మారుతుంది,గత సంవచ్చరం వర్షాలు అంతంత మాత్రమే కురవడంతో చెరువులు,కుంటలు పూర్తిగా ఇంకిపోయాయి మూగజీవా లకు తాగేందుకు చుక్కనీరు లేకపోకడం, చెరువులను,కుంటలను అడ్డాగా చేసుకొని కెమికల్ మాఫియా ఇష్టానుసారంగా డంపింగ్ చేస్తుండడంతో వాటిని తాగిన మూగజీవాలు ప్రమాదాల బారిన పడుతున్నాయి దుండిగల్ తాండా,గాగిల్లపూర్ తాండా లోని చెరువులు,కుంటలు,డంపింగ్ యార్డులను అడ్డాగా చేసుకొని కెమికల్ మాఫియా సాగుస్తున్న ఆగడాలు అంతా ఇంతా కాదు తాండాలోని డంపింగ్ యార్డ్ నిత్యం రావణ కాష్టంలా రగులుతుందంటే కెమికల్ మాఫియా ఆగడాలు ఏపాటిదో ఇట్టే అర్ధమవుతుంది,పక్కనే ఉన్న రాంకీ పరిశ్రమ వల్ల భూగర్భ జలాలు కలుసితం అవుతూ ప్రజలు ముక్యంగా గర్భిణీ స్త్రీలు రోగాల బారిన పడుతుండగా కెమికల్ మాఫియా ఆగడాలతో దుర్వాసన వేదజల్లుతూ ప్రజలు దీర్ఘకాలిక రోగాల బారిన పడుతున్నారు, తండా టూ లో కొందరు కెమికల్ దందా జోరుగా కొనసాగిస్తున్న స్థానికుల సమాచారం వస్తున్నది త్వరలో సీసీ కెమెరాల ఫొటోస్ ద్వారానైనా కెమికల్ ఆగడాలకు అడ్డుకట్ట వేసే విధంగా చర్యలు చేపడతామంటున్న స్థానిక కౌన్సిలర్ శంకర్ చౌహాన్ నాయక్. తండా టూ లో మంచినీళ్ల బోర్ దగ్గర కెమికల్ వదలటం ఇంతవరకు సమంజసం. ఆ నీళ్లు తండా ప్రజలు తాగి రోగాల బారిన పడే అవకాశాలు ఉన్నాయి అసలే కెమికల్ వాసనతో తండవాసులు ఉక్కిరిబిక్కిరి అవుతున్నామంటున్న ఓ పక్కన కెమికల్ మాఫియా. పై వెంటనే స్థానిక కౌన్సిలర్ పీసీబీ అధికారులు ఫోన్ లో సమాచారం ఇచ్చిన వెంటనే స్పందించిన పిసిబి అధికారులు మంచినీళ్ల బోర్ దగ్గరికి వచ్చి కెమికల్ షాంపిల్ క్యాన్ లో తీసుకొని వెళ్లారు దీనిపై ఎలాంటి నివేదిక వస్తుందో త్వరలోనే చర్యలు చేపడతామన్నారు. పిసీబీ అధికారులు..

# విశ్వసేవారత్న బిరుదు అందుకున్న కంజర్ల కృష్ణమూర్తి చారి.



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

కంజర్ల కృష్ణమూర్తి చారి ఫౌండేషన్ తరపున చేసిన వివిధ సామాజిక సేవలను గుర్తించి హైదరాబాద్ రవీంద్ర భారతి లో తెలంగాణ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ మాతృ సంఘం నిర్వహించిన విశ్వబ్రాహ్మణ ప్రజ్ఞ విశిష్టులకు గౌరవ బిరుదు ప్రధానోత్సవంలో, విశ్వ సేవారత్న బిరుదు తో సత్కరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర తొలి స్పీకర్ బ్రహ్మశ్రీ సిరికొండ మధుసూదనాచారి విశ్వ జ్యోతిర్లింగ పీఠాధిపతి రామడుగు నరసింహచార్యులు ముఖ్య అతిథులుగా పాల్గొనడం జరిగింది, ఈ కార్యక్రమం తెలంగాణ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం అధ్యక్షులు డాక్టర్ వేములవాడ మదన్మోహన్ ఆచారి, కమిటీ సభ్యులు చొల్లేటి కృష్ణమాచారి, రాగి ఫణి రవీంద్ర చారి ఘనంగా నిర్వహించారు. కంజర్ల కృష్ణమూర్తి చారి తన సేవలను గుర్తించిన తెలంగాణ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ మాతృ సంఘం అధ్యక్షులు వేములవాడ మదన్మోహన్ ఆచారి మరియు కమిటీ సభ్యులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# మరో మూడు నిరుపేద కుటుంబాలకు ఆర్థిక సాయం అందించిన...కోడూరు శివకుమార్ గౌడ్...

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

శుక్రవారం రోజు కొన్నే గ్రామంలో వివిధ రకాల అనారోగ్య సమస్యలతో బాధపడుతు మందులు కూడా కొనలేని స్థితిలో ఉన్న మూడు కుటుంబాలను పరామర్శించి వారికి మనోధైర్యం చెప్పి మీకు కొండంత అండగా నేనున్నానని చెప్పి వారికి ఆర్థిక సాయం అందించిన కోడూరు శివకుమార్ గౌడ్ ఆర్థిక సాయం పొందిన ఏనుగుల శ్రీలత. కుందాపూ ధనుంజయ. చీర మాధవి. గార్ల కుటుంబాలు శివకుమార్ కు ధన్యవాదాలు తెలిపారు.



# పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికలకు సంబంధించి ఓటర్ స్లిప్పుల పంపిణీ వంద శాతం పూర్తి చేయాలి

ఖమ్మం/అక్షిత బ్యూరో :



పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికలకు సంబంధించి ఓటర్ స్లిప్పుల పంపిణీ వంద శాతం చేపట్టాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. శుక్రవారం నూతన కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి ఆర్డీవోలు తహశీల్దార్లతో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల నిర్వహణ ధరణి పెండింగ్ దరఖాస్తులపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటర్ కు తమ ఓటు ఏ పోలింగ్ కేంద్రంలో వుందో తెలియాల్సిన అవసరం ఉందని ఈ దృష్ట్యా ఓటర్ స్లిప్పుల పంపిణీ నమోదైన ప్రతి ఓటరుకు అందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఓటర్ స్లిప్పుల పంపిణీ సంబంధిత బిఎల్ఓ ద్వారా చేపట్టాలని ప్రతిరోజు సాయంత్రం 6 గంటలకు పంపిణీ పురోగతిపై నివేదిక సమర్పించాలని అన్నారు. ఎమ్మెల్సీ ఉప ఎన్నికలకు బ్యాలెట్ బాక్సులు సిద్ధం చేయాలని ఏవేని చిన్న చిన్న మరమ్మత్తులు ఉంటే వెంటనే పూర్తి చేయాలని తెలిపారు. ఎన్నికల సిబ్బందికి ఎస్ఆర్ అండ్ బిజీఎన్ఆర్ డిగ్రీ కళాశాలలో మొదటి విడత శిక్షణ ఈ నెల 20న రెండో విడత శిక్షణ ఈనెల 26 న చేపట్టబడునని ఆయన అన్నారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రం ఎస్ఆర్ అండ్ బిజీఎన్ఆర్ డిగ్రీ కళాశాల గ్రౌండ్ లో ఏర్పాట్లు చేయాలన్నారు. ఈనెల 26న డిస్ట్రిబ్యూషన్ కేంద్రం నుండి పోలింగ్ సామాగ్రి తీసుకొని సంబంధిత పోలింగ్ కేంద్రానికి వెళ్లి, అక్కడే బస చేయాలన్నారు. రిసిప్షన్ కేంద్రం నల్గొండ లోని నాగార్జున కళాశాలలో ఉంటుందని ఈ నెల 27న పోలింగ్ పిమ్మట నేరుగా రిసిప్షన్ కేంద్రానికి పోలీస్ ఎస్కార్ట్ తో వెళ్లాలని ఆయన తెలిపారు. ఎన్నికల నిర్వహణకు 15 రూట్లు ప్రతి రూటుకు రూట్ ఆఫీసర్ ని నియమించామన్నారు. తహశీల్దార్లు సెక్టార్ అధికారులుగా నయాబ్ తహశీల్దార్లు ఫ్లయింగ్ స్క్వాడ్ గా ఆర్ఐ లు ప్రత్యేక వీడియో టీమ్ లుగా నియమించినట్లు శుక్రవారం నుండే తమ విధుల నిర్వహణ చేపట్టాలని ఆయన తెలిపారు. ప్రత్యేక వీడియో టీమ్ కు వీడియోగ్రాఫర్ ఏర్పాటు చేసుకోవాలన్నారు. అదనపు కలెక్టర్ ఆర్డీవోలు సహాయ రిటర్నింగ్ అధికారులుగా వ్యవహరిస్తారని ఆయన అన్నారు. ఓటింగ్ విధానంపై ఓటర్లకు అవగాహన కలిగేలా విస్తృత ప్రచారం చేపట్టాలని, ఓటింగ్ విధానం చేయదగినవి చేయకూడని పనులపై ఫ్లెక్సీ రూపొందించి పోలింగ్ కేంద్రాల వద్ద ప్రదర్శించాలన్నారు. పోలింగ్ కేంద్రంలోకి మొబైల్ ఫోన్ అనుమతించవద్దని ఆయన అన్నారు. ఇండిలిబుల్ ఇంక్ ఎడమచేతి మధ్య వ్రేలుకు పెట్టాలన్నారు. ధరణి పెండింగ్ దరఖాస్తుల పరిష్కారంలో వేగం పెంచాలన్నారు. ప్రతిరోజు తహసీల్దార్ కనీసం 20 ఫైళ్లు సమర్పించాలన్నారు. రిజిస్ట్రేషన్ లలో పెండింగ్ స్లాట్లపై ప్రత్యేక దృష్టిపెట్టాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్ డిఆర్డీఓ ఎం. రాజేశ్వరి ఎడి సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శ్రీనివాసులు పౌరసరఫరాల జిల్లా మేనేజర్ శ్రీలత కలెక్టరేట్ ఏవో అరుణ సూపరింటెండెంట్లు మదన్ గోపాల్ అనురాధ బాయి రాంబాబు సత్యనారాయణ ఓఎస్డీ నాగేశ్వరరావు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వలిగొండ మండలంలో ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి



వలిగొండ అక్షిత ప్రతినిధి:

మండల వ్యాప్తంగా ఐకెపి మరియు సింగల్ విండో కేంద్రాల్లో లారీల కొరత గన్ని బ్యాగుల కొరతతో నిలిచిపోయిన ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయంలో అందుబాటులో ఉన్న డిప్యూటీ తహసిల్దార్ కు వినతి పత్రం అందించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి మాట్లాడుతూ రైతులు మార్కెట్లో ధాన్యం పోసి నెలలు గడుస్తున్న లారీల కొరత గన్ని బ్యాగుల కొరత వల్ల కొనుగోళ్లు సక్రమంగా జరగకపోవ డం,అకాల వర్షాల కారణంగా రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని వెంటనే ప్రభుత్వం స్పందించి లారీల కొరత గన్ని బ్యాగుల కొరతను నివారించాలని డిమాండ్ చేశారు మండల వ్యాప్తంగా రైతులు పండించిన ధాన్యానికి 'ఏ గ్రేడ్' కిందనే కొనుగోలు చేయాలని,రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన 500 రూపాయల బోనస్ ను వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు అకాల వర్షాల కారణంగా ధాన్యం తడిసే పరిస్థితులు నెలకొన్నాయని వెంటనే టార్పాలిన్ కవర్లను మార్కెట్లలో రైతులకు అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి గర్దాసు నరసింహ,సిపిఎం మండల కమిటీ సభ్యులు కవిడే సురేష్,మండల నాయకులు కందగట్ల సాయి రెడ్డి, వేముల లక్ష్మయ్య,వేముల నాగరాజులు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ రహదారిపై లారీలు నిలిపితే చర్యలు తప్పవు



గోవిందరావుపేట, అక్షిత ప్రతినిధి

పస్రా గ్రామంలోనిజాతీయ రహదారిపై ఇరువైపులా ఇసుక లారీలు నిలిపితే చట్టపరంగా చర్యలు తప్పవని ఎస్సై కమలాకర్ వాహనదారులకు సూచించారు. శుక్రవారం ఎస్సై కమలాకర్ తన సిబ్బందితో కలిసి పసర లోని కోటగడ్డ క్రాస్ రోడ్డు వద్ద వాహన తనిఖీ చేయటం జరిగింది. జాతీయ రహదారిపై లారీ లు ఆగి ఉండటం వల్ల వచ్చి పోవు వాహనాలకు ఇబ్బంది కలుగుతుండటం తో ఎస్సై కమలాకర్ స్వయం గా వెళ్లి లారీలు అన్నిటిని పంపివేయడం జరుగింది. ఈ సందర్భం లొనే ప్రతి వాహనం ను అపివాహనలయొక్క అన్ని పత్రాలను పరిశీలించడం జరిగింది. సరి అయిన డాకుమెంట్స్ లేని వాహనాలకు చాలన్స్ విధించటం జరిగింది.

# పోగొట్టుకున్న సెల్ ఫోన్ ను తిరిగి అప్పగించిన ఎస్ ఐ

చేర్యాల: మే 17 అక్షిత ప్రతినిధి:

పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ ను సీఈఐఆర్ టెక్నాలజీతో ఫోన్ స్వాధీనం చేసుకుని తిరిగి బాధితునికి అప్పగించిన చేర్యాల ఎస్ఐ దామోదర్. ఈ సందర్భంగా ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం, ధూల్మిట్ట మండలంలోని జాలపల్లి గ్రామానికి చెందిన వలబోజు నర్సింహా చారి అనే వ్యక్తి తన సామ్ సంగ్ మొబైల్ ఫోను ను అక్టోబర్ 10- 2023న పోగొట్టుకున్న విషయాన్ని చేర్యాల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా, ఈ క్రమంలో ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన సీఈఐఆర్ అనే టెక్నాలజీతో ఫోను దొరికిన వ్యక్తి నుండి సెల్ఫోన్ స్వాధీనం చేసుకొని, శుక్రవారం పోలీస్ స్టేషన్ కార్యాలయంలో పోగొట్టుకున్న వ్యక్తికి సెల్ఫోన్ తిరిగి అందజేశామని ఎస్ఐ తెలిపారు.




# నేను మీ ఖమ్మం బిడ్డను మొదటి ప్రాధాన్యత ఓటుతో ఆదరించండి

ఖమ్మం/ అక్షిత బ్యూరో :

ఖమ్మం నగరానికి చెందిన ప్రవేట్ కళశాల ఆధ్యాపకుడు ఉన్నతా విధ్యావంతుడు కొడిరెక్క ఉమా శంకర్ నల్గొండ-వరంగల్ -ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానం నుండి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. నిన్న ఖమ్మంలో ప్రవేట్ అధ్యాపకుల బృందాలను యువకులను కలిసి ఖమ్మం వాసిని మీ యొక్క మొదటి ప్రాధాన్యత ఓటు వేసి ఆదరించాలని విస్త్రత ప్రచారంతో దూసుకపోతున్నారు.



# 19న సత్తెనపల్లి భవన్ ప్రారంభోత్సవం

-ప్రారంభకులు కేరళ మాజీ ఆరోగ్యశాఖ మంత్రి కెకె శైలజా టీచర్

-ముఖ్య అతిథి సీపీఐ (ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం

-సీపీఐ (ఎం) ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు

**ఖమ్మం/ అక్షిత బ్యూరో :**

ఖమ్మం ఖానాపురం హవేలీ ప్రాంత అభివృద్ధిలో సీపీఐ (ఎం) కీలక భూమిక పోషించిందని ఆ పార్టీ ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఖమ్మం కార్పొరేషన్ లో విలీనానికి ముందు దాదాపు 20 ఏళ్ల పాటు హవేలీ సర్పంచ్, ఎంపీటీసి పాలనా బాధ్యతలను నిర్వహించిన సీపీఐ (ఎం) హయాంలో ఆ ప్రాంతం ప్రగతి పథంలో నడిచిందన్నారు. అటువంటి సీపీఐ (ఎం) హవేలీ కమిటీ ఆధ్వర్యంలో ఆ ప్రాంతానికి చెందిన పోరాట యోధుడు సత్తెనపల్లి రామకృష్ణ పేరుతో స్థానిక ఇందిరానగర్ సెంటర్లో నిర్మించిన సీపీఐ (ఎం) ఖానాపురం హవేలీ కమిటీ నూతన కార్యాలయాన్ని ఆదివారం ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. సుందరయ్య భవనంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నాగేశ్వరరావు మాట్లాడారు. ఆదివారం సాయంత్రం 6 గంటలకు ఈ భవనాన్ని కేరళ రాష్ట్ర శాసనసభ్యులు ఆ రాష్ట్ర మాజీ ఆరోగ్యశాఖ మంత్రి సీపీఐ (ఎం) కేంద్ర కమిటీ సభ్యురాలు కేకే శైలజ టీచర్ ప్రారంభిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఐ (ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు హాజరవుతారని వివరించారు. ఆఫీస్ పక్కనే ఉన్న వినియోగదారుల ఫోరం స్థలంలో బహిరంగ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. సీపీఐ (ఎం) హయాంలో కార్పొరేషన్ కు దీటుగా ఖానాపురం హవేలీ ప్రాంతం అభివృద్ధి చెందిందని తెలిపారు. పార్టీ ప్రస్తుత జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలుగా ఉన్న బుగ్గవీటి సరళ ఆనాడు సర్పంచ్ గా ఈ ప్రాంత అభివృద్ధిని ముందుకు తీసుకువెళ్లారని చెప్పారు. సీపీఐ (ఎం) పోరాటాల ఫలితంగానే ఈ ప్రాంత పేదలకు ఇళ్ల స్థలాలు సమకూరాయని తెలిపారు. ఫ్లోరైడ్ రహిత మంచినీటి సరఫరా ప్రారంభమైందన్నారు. రస్తోగినగర్ వేణుగోపాల్ నగర్ లో పేదలకు ఇళ్ల స్థలాలు పంపిణీ జరిగిందన్నారు. వైయస్సార్ నగర్ స్థలాలు కూడా నాడు సీపీఐ (ఎం) చేసిన పోరాట ఫలితంగానే సిద్ధించాయని పేర్కొన్నారు. హవేలీ ప్రాంతంలో ఇందిరమ్మ ఇళ్ల కాలనీలు కూడా తమ పోరాట ఫలితంగానే ఏర్పడ్డాయని ఈ పోరులో భాగంగా 250 మందికి పైగా సీపీఐ (ఎం) కార్యకర్తలు అరెస్టై జైలు పాలయ్యారని తెలిపారు. ఖమ్మం నగరానికి తలమానికంగా ఉన్న అపార్ట్మెంట్ నిర్మాణాలు కూడా హవేలీ ప్రాంతం నుంచే ప్రారంభమయ్యాయని అన్నారు. సిసి రోడ్లు లింకు రోడ్ లు ఇలా అనేకం హవేలీ ప్రాంతంలో సీపీఐ (ఎం) కృషి ఫలితంగా ఏర్పడ్డాయని అన్నారు. ఖమ్మం నగరానికి తలమానికంగా హవేలీ ప్రాంతం అభివృద్ధి చెందిందంటే దాంట్లో సిపిఎం పాత్ర ఎనలేనిదని పేర్కొన్నారు. సన్న రకం ధాన్యానికే రూ.500 బోనస్ ఇస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించడం సరికాదన్నారు. దాదాపు 80 శాతం ధాన్యం దొడ్డు రకాలే ఉంటాయని అన్నారు. ఏ రకమైన ధాన్యమైనా బోనస్ చెల్లించాలని డిమాండ్ చేశారు. వర్షానికి దెబ్బతిన్న ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలని కోరారు. ఆదాయం పేరుతో రిజిస్ట్రేషన్ ఫీజుల పెంపు ఆలోచనను ప్రభుత్వం విరమించుకోవాలన్నారు. సామాన్య ప్రజలపై భారం వేసే చర్యలు సరికాదన్నారు. సంపద సృష్టించి ప్రజలకు ఇస్తామన్న ఉప ముఖ్యమంత్రి భట్టి ఆ దిశగా చర్యలు తీసుకోవాలి తప్ప ప్రజలపై భారం వేసే దిశగా ఆలోచన చేయడం సరికాదని తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో సీపీఐ (ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బుగ్గ వీటి సరళ వై. విక్రమ్ హవేలీ కార్యదర్శి పాల్గొన్నారు.

# స్ట్రాంగ్ రూమ్స్ వద్ద మూడంచెల భద్రతను పరిశీలించిన పోలీస్ కమిషనర్



**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

ఈవీఎం యంత్రాలను భద్రపరచిన స్ట్రాంగ్ రూమ్ వద్ద ఏర్పాటు చేసిన మూడంచెల భద్రతను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఖమ్మం రూరల్ మండలం పొన్నెకల్ గ్రామంలోని శ్రీచైతన్య ఇంజనీరింగ్ కళాశాల భవనంలో ఈవీఎం యంత్రాలను భద్రపరచిన స్ట్రాంగ్ రూమ్స్ నలువైపులా కేంద్ర పోలీస్ బలగాలు జిల్లా ఆర్మ్ డ్ పోలీస్ సివిల్ పోలీసులతో మూడంచెల భద్రతతో పాటు నిరంతరం సీసీ కెమెరాల పర్యవేక్షణలో పటిష్టమైన రక్షణ వుందని పోలీస్ కమిషనర్ తెలిపారు. కౌంటింగ్ ప్రక్రియ పూర్తయ్యేంత వరకూ అప్రమత్తంగా ఉండాలని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు కూడా తావు లేకుండా పోలీసు అధికారులు ఆకస్మిక తనిఖీలు చేపడుతూ సిబ్బందిని నిరంతరం అప్రమత్తం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ మౌనిక ఖమ్మం రూరల్ ఏసీపీ తిరుపతిరెడ్డి సిఐ రాజిరెడ్డి పాల్గొన్నారు.

# రెవెన్యూ రికార్డుల ప్రకారం నాలా సర్వే నిర్వహించండి: బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే



**వరంగల్, అక్షిత బ్యూరో:**

రెవెన్యూ రికార్డుల ప్రకారం నాలా సర్వే నిర్వహించాలని బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. శుక్రవారం నయీం నగర్ నాలాను కమీషనర్ క్షేత్రస్థాయిలో పర్యటించి కొనసాగుతున్న బ్రిడ్జి పనులను పరిశీలించారు. అనంతరం కమీషనర్ మాట్లాడుతూ నాలా కు ఇరువైపులా రిటైనింగ్ వాల్స్ నిర్మించాల్సి ఉన్నందున 3-4 రోజుల్లో ఇరిగేషన్ డిపార్ట్మెంట్ వారు ప్రెసిడెన్సీ స్కూల్ నుండి డబ్బాల బ్రిడ్జి వరకు రెవెన్యూ రికార్డుల ప్రకారం సర్వే పూర్తి చేయాల్సిన అవసరం ఉందని సర్వే పూర్తి ఐన తర్వాత రిటైనింగ్ వాల్స్ ను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపిన కమీషనర్ ఇందుకు సంబంధించిన మ్యాప్ ను పరిశీలించి నాలా హద్దులకు చెందిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకొని ఇట్టి పరిధి లో ఉన్న కోర్టు కేసుల గురించి టౌన్ ప్లానింగ్ అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇట్టి కార్యక్రమంలో సిటీ ప్లానర్ వెంకన్న ఆర్డిఓ దత్తు డి సి పి ప్రకాష్ రెడ్డి బల్దియా ఈఈ రాజయ్య ఇరిగేషన్ ఈ ఈ ఆంజనేయులు ఇరిగేషన్ డి ఈ ఈ హర్షవర్ధన్ హన్మకొండ తహాశీల్దార్ విజయ్ కుమార్ స్మార్ట్ సిటీ పి ఏం సి ఆనంద్ ఓలేటి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రవి కుమార్ యాదవ్ జన్మదిన వేడుకలు..



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

శేరిలింగంపల్లి కంటెస్టెడ్ ఎమ్మెల్యే , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్ యాదవ్ జన్మదిన సందర్భంగా దీప్తి శ్రీనగర్ కాలనీ లోని షిరిడి సాయి వృద్ధాశ్రయంలో అన్నదానం నిర్వహించారు. అనంతరం అభిమానులు లింగంపల్లి డివిజన్ రాజీవ్ గృహకల్ప లో ఘనంగా బిజెపి కార్యకర్తల నడుమ కేక్ కటింగ్ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ శాసనసభ్యులు బిక్షపతి యాదవ్ ఈ కార్యక్రమంలో రాఘవేంద్రరావు ,ఎల్లేష్, రమేష్ రాజేష్ గౌడ్, అశోక్, రవి ముదిరాజ్, శ్రీనివాస్, శ్రీధర్ గౌడ్, బాబు, శివ, నరసింహ, విజయలక్ష్మి ,జ్యోతి, సుశీల, తదితరులు పాల్గొన్నారు



# యువత మంచి మార్గాన్ని ఎంచుకుని సమాజ నిర్మాణానికి మొదటి పెట్టుగా నిలవాలనే శ్రీ కృష్ణ యూత్ లక్ష్యం

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి**

నవ సమాజ నిర్మాణానికి కీలక పాత్ర యువతే అని,సమాజంలో ప్రత్యేక గుర్తింపు యువతకు మాత్రమే ఉంటుందని,శ్రీ కృష్ణ యూత్ 1998సం నుంచి సమాజ నిర్మాణానికి మరియు ప్రజలకు మేలు చేసే విధంగా శ్రీ కృష్ణ యూత్ కార్యాలయం ఏర్పాటు చేసి ఎన్నో కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని అన్నారు వ్యవస్థాపకులు వి.జగదీశ్వర్ గౌడ్ శుక్రవారం నల్లగండ్ల గ్రామంలోని శ్రీ కృష్ణ యూత్ కార్యాలయంలో నందు కృష్ణ గౌడ్ 52వ జయంతిని పురస్కరించుకుని గ్రామ సభ్యులు,యూత్ సభ్యులు,నియోజకవర్గ నాయకులతో కలిసి వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి,బాలరాజు ముదిరాజ్,శ్రీ కృష్ణ యూత్ ప్రెసిడెంట్ ఆదిత్య ముదిరాజ్,మాజీ అధ్యక్షులు ప్రదీప్,భాస్కర్,జయ సాయి,సభ్యులు మధు యాదవ్, శివానంద్ రెడ్డి,సాయిరాజ్,సతీష్,నియోజకవర్గ నాయకులు రామారావు ,చంద్ర రెడ్డి,రాజీ రెడ్డి,గోపాల్,ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలు, రైతుల ఆర్ధిక ప్రగతి పెంచేందుకు సహకార సంఘాలు ...

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్....

**జనగామ, అక్షిత ప్రతినిధి:**





నిరుపేదలు, రైతుల ఆర్థిక ప్రగతి పెంచేందుకు ఆయా కుటుంబాలను బలోపేతం చేసేందుకు గ్రామస్థాయిలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, రైతు సేవ సహకార సంఘాలు, పాల ఉత్పత్తుల సహకార, సంఘాలు మరియు మత్స్య సహకార సంఘాలు, కల్లుగీత కార్మిక సహకార సంఘాల ద్వారా సేవలు అందిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ తెలిపారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా సహకార అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ తో కలిసి నిరుపేదలు, రైతుల ఆర్దిక ప్రగతి పెంచేందుకు సహకార సంఘాల ద్వారా సేవలు అందిస్తున్నట్లు సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో ప్రజల అవసరాలను గుర్తించి అందుకు తగినట్టుగా ప్రాధాన్యత గల అంశాలను ఎంచుకొని గ్రామస్థాయిలో సహకార సంఘాల ఆధ్వర్యంలో పెట్రోల్ బంక్ ల నిర్మాణం మరియు జన ఔషధ మందుల షాపుల ఏర్పాటుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు . తొలి విడతగా సహకార శాఖ గుర్తించిన సహకార సంఘాలలో పెట్రోల్ బంక్ ల నిర్మాణం మరియు జన ఔషధ మందుల షాపుల ఏర్పాటుకు కృషి చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. మత్స్య సహకార సంఘాలు, పాల ఉత్పత్తుల సహకార సంఘాలు అభివృద్ధి పరిచేందుకు ప్రణాళిక రూపొందించాలన్నారు. జిల్లాలో రైస్ మిల్స్ పెట్రోల్ బంక్స్ వంటి వాటికి కొరత ఉన్నందున సహకార సంఘాల ద్వారా పైన పేర్కొన్నవాటిని ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. గోడౌన్ల నిర్మాణం చేపట్టడం ప్రశంసనీయమన్నారు. గొర్రెల పెంపకానికి డిమాండ్ ఉన్నందున పశుసంవర్ధక శాఖ సహకారంతో గొర్రెల పెంపకం, విక్రయాలు, మార్కెట్ సదుపాయాలతో నిరుపేదల ఆర్థిక అభివృద్ధి పెరిగే అవకాశం ఉన్నందున దృష్టి సారించాలన్నారు. మలిదశగా హౌసింగ్, కల్లుగీత కార్మికుల సహకార సంఘాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ సహకారంతో మహిళా సంఘాల సహకారం తీసుకోవాలని తద్వారా మహిళలు మరింత అభివృద్ధి సాధించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సమావేశంలో జడ్పి సిఈఓ అనిల్ కుమార్, సహకర శాఖ అధికారి రాజేందర్ రెడ్డి, వ్యవసాయ శాఖ అధికారి వినోద్ కుమార్, పశుసంవర్ధక శాఖ అధికారి మనోహర్, మత్స్యశాఖ అధికారి నాగులు, డీసీసీబీ అధికారి నవీన్, విజయ డైరీ అధికారి హరి కృష్ణ మరియు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కార్యాలయంలో దొంగలుపడ్డారు

## జరిగింది తహసిల్దార్ కార్యాలయంలో

## దొంగిలించింది వాడుకలో లేని ఇన్వర్టర్ బ్యాటరీ

## ప్రభుత్వ కార్యాలయంలో సీసీ కెమెరాలు లేవు

**గరిడేపల్లి అక్షిత న్యూస్**

సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల ప్రభుత్వ కార్యాలయంలో దొంగలు పడ్డారు. వివరాలలోకి వెళితే గరిడేపల్లి మండల తహసీల్దార్ కార్యాలయంలో గురువారం రాత్రి సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు దొంగతనం చేశారు. దొంగలు కార్యాలయం వెనుక భాగం నుండి వచ్చి వెనక గేటు (గ్రిల్ ) తాళాన్ని పగులగొట్టి వాడుకలో లేని ఇన్వర్టర్ బ్యాటరీని దొంగిలించడం జరిగింది. శుక్రవారం ఉదయం కార్యాలయానికి వచ్చిన అటెండర్ గమనించి పై అధికారులకు విషయాన్ని చేరవేసినారు. ముందుగా తాళం పగలగొట్టి ఉండడంతో ప్రభుత్వ కార్యాలయంలో ఉన్న రికార్డ్ రూమ్ సిబ్బంది పనిచేసే రూమ్ తాళాలు పగలకొట్టారా లేక కేవలం ఈ ఒక్క దొంగతనం మాత్రమే జరిగిందా అనే దానిని పరిశీలించడం జరిగింది.



రికార్డు రూమ్, సిబ్బంది రూమ్, తహసిల్దార్ రూమ్ తాళాలు ఏమీ ముట్టుకోకపోవడంతో కార్యాలయ సిబ్బంది ఊపిరి పీల్చుకున్నారు. ఏది ఏమైతే నేమి మండల పరిధిలో ఉన్న వేలాది ఎకరాల ప్రభుత్వ, ప్రైవేటు భూముల రికార్డులు భద్రపరిచిన రికార్డు రూమ్, సిబ్బంది రూమ్ లో ఉండే సిస్టంలో మండలానికి సంబంధించిన డేటా ఉండడం, అదేవిధంగా తహసీల్దార్ రూమ్ లో సిస్టంలో ప్రత్యేకమైన డేటా లు ఉండడం జరుగుతుంది. ఇన్ని ప్రత్యేకమైన అంశాలు ఉండే కార్యాలయంలో రాత్రి సమయంలో కాపలాదారు లేకపోవడం మరియు కార్యాలయంలో సీసీ కెమెరాలు లేకపోవడం లో ఆంతర్యం ఏమిటి అని ప్రజలు వాపోతున్నారు. ఇకనైనా కార్యాలయ సిబ్బంది పై అధికారులైన రెవెన్యూ డివిజనల్ అధికారి, జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకుపోయి ఈ సీసీ కెమెరాలు ఏర్పాటు చేయించి రాత్రి కాపలాదారును ఏర్పాటు చేయించి రికార్డు రూమ్ లో ఉన్న రికార్డులు మరియు సిస్టంల లో ఉన్న డేటా ను భద్రంగా ఉండే విధంగా చేసి మరలా ఇలాంటి అవాంతరాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని కోరుకుంటున్నారు.



# ఉప్పును తగ్గిస్తే బీపీ తగ్గుతుంది .. లక్షల ప్రాణాలు కాపాడొచ్చు

## జీవనశైలిలో మార్పులు చేసుకోవాలి

## జిల్లా వైద్యా మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్. కోట చలం

**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి:**

ఉప్పు వాడకం అధికం కావడం వల్ల అధిక రక్తపోటు, గుండె జబ్బులు, గుండెపోటు సంభవించే అవకాశం ఎక్కువగా ఉన్నదని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కోటచలం అన్నారు. సూర్యాపేటలోని వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయంలో శుక్రవారం వైద్య సిబ్బందికి బీపీ పరీక్షలు నిర్వహించారు. అందులో భాగంగా మాట్లాడుతూ రక్తపోటుని తరచుగా పరీక్షించుకోవాలని , అధిక రక్తపోటు ఉన్నవారు ప్రతిరోజు తగు జాగ్రత్తలు తీసుకోవాలని క్రమం తప్పకుండా మందులు వాడాలని సూచించారు. లి రోజుకు ఒక టీ స్పూన్ కంటే ఎక్కువ ఉప్పు తింటే రక్తపోటు పెరుగుతుందని తెలియజేశారు. ఉప్పు వాడకాన్ని తగ్గిస్తే ఏటా లక్షల మంది ప్రాణాలు కోల్పోకుండా కాపాడవచ్చని తెలిపారు. 5 గ్రాముల పరిమితి కంటే ఉప్పు తీసుకుంటే అధిక ముక్కు ఉంటుందని ఎక్కువ ఉప్పు కలిగిన ఆహార పదార్థాలు తినడం వల్ల అన్నాశయ క్యాన్సర్, ఊబకాయం, ఆస్టియో పోరోసిస్, మెనియర్స్, మూత్ర పిండాల వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నదని తెలిపారు. అధిక ఉప్పు వాడకం వల్ల బీపీ పెరిగి మరణాలు సంభవిస్తున్నాయి అని తెలిపారు. తాజా, తక్కువగా ప్రాసెస్ చేసిన ఆహారం తినడం ద్వారా ఉప్పు వాడకాన్ని తగ్గించొచ్చని సూచించారు. జిల్లా అసంక్రమిత వ్యాధుల నివారణ అధికారి డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి మాట్లాడుతూ జీవనశైలి వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రోగ్రాం అధికారి డాక్టర్ పెండెం వెంకటరమణ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ప్రతిరోజు కనీసం అరగంట వ్యాయామం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి , డాక్టర్ వెంకటరమణ, డాక్టర్ జయ శ్యాంసుందర్ , సాంబశివరావు, అంజయ్య, శ్రీనివాస్ , యమున, ఇతర ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.



# యాసంగి ధాన్యాన్ని సకాలంలో మిల్లులకు తరలించాలి...

## ఈ నెలాఖరుకల్లా పెండింగ్ ధరణి, ప్రజావాణి దరఖాస్తులను పూర్తిచేయాలి....

**జనగామ, అక్షిత ప్రతినిధి:**



శుక్రవారం నాడు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి హైదరాబాద్ లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయం నుంచి రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులతో కలిసి ధాన్యం కొనుగోళ్లు, పెండింగ్ ధరణి, ప్రజావాణి దరఖాస్తులు, విద్యార్థుల యూనిఫాం కుట్టు పనులు, పాఠశాలల మౌలిక వసతులపై అన్ని జిల్లాల కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని కలెక్టర్ కార్యాలయం నుంచి అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) పింకేశ్ కుమార్, (రెవెన్యూ) రోహిత్ సింగ్, సంబంధిత అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. అనంతరం సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సమావేశం నిర్వహించి మాట్లాడారు. జిల్లాలో తీసుకోవాల్సిన చర్యలపై తగు సూచనలు, సలహాలు జారీ చేశారు. ఈ సందర్భంగా జూన్ 12న పాఠశాలల రీఓపెనింగ్ ఉన్నందున అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ద్వారా గుర్తించిన పనులను వేగవంతం చేయాలన్నారు. టాయిలెట్స్, విద్యుత్, తాగునీరు, ఫర్నీచర్ పై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఇప్పటికే జిల్లాకు యూనిఫాం క్లాత్ వచ్చినందున నాణ్యతను సరిచూసుకోవాలని, విద్యార్థుల యూనిఫాం కుట్టు పనులను త్వరగా పూర్తిచేయాలన్నారు. ఈ పనులపై ప్రతి రోజూ నివేదికను సమర్పించాలని అధికారులను ఆదేశించారు. పెండింగ్ లో ఉన్న ధరణి, ప్రజావాణి దరఖాస్తులను ఈ నెలాఖరుకల్లా పూర్తిచేయాలని సూచించారు. మిగిలిన ధాన్యం కొనుగోళ్లను త్వరితగతిన పూర్తిచేసి, సకాలంలో రైస్ మిల్లులకు తరలించాలని పేర్కొన్నారు. అదే విధంగా రోజువారీ లక్ష్యాలుగా సీఎంఆర్ బియ్యాన్ని ఎఫ్సీఐకి పెట్టాలని తెలిపారు. ఈ సమావేశంలో ఆర్డీఓలు కొమురయ్య, వెంకన్న, జెడ్పీ సీఈఓ అనిల్ కుమార్, డీసీఎస్ఓ రోజా రాణి, డీఆర్డీఓ మొగులప్ప, డీఈఓ రాము, డీఏఓ వినోద్ కుమార్, డీఎం సీఎస్ ప్రసాద్, మునిసిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, వివిధ శాఖల సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# భూసార పరీక్షలపై రైతులకు అవగాహన

## కే.వి.కే-గడ్డిపల్లి శాస్త్రవేత్త ఎ. కిరణ్

**గరిడేపల్లి అక్షిత న్యూస్.**

గరిడేపల్లి మండలం గారకుంట తండాలో శుక్రవారం నాడు భూసార పరీక్ష కు మట్టి నమూనా సేకరించే విధానం పై అవగాహణ కార్యక్రమం నిర్వహించినట్లు శ్రీ అరబిందో కృషి విజ్ఞాన కేంద్రం-గడ్డిపల్లి మృత్తిక శాస్త్రవేత్త ఎ.కిరణ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా శాస్త్రవేత్త మాట్లాడుతూ, ప్రతి రైతు తమ నేల యొక్క భూసారాన్ని తెలుసుకుని దానికి అనుగుణంగా ఎరువులు వాడాలి అని, తద్వారా ఎరువుల వాడకంలో అనవసర ఖర్చులు తగ్గించి భూసారాన్ని కాపాడుకుంటూ అదిక మరియు సుస్థిర దిగుబడులు పొందవచ్చని. భూసార పరీక్షలు చేయడం ద్వారా పోషకాల పరిమాణం కాకుండా భూమిలోని చౌడు, సున్నం శాతాన్ని గుర్తించవచ్చుని, రైతులు తమ పొలంలోని మట్టిని సేకరించి కే.వి.కే-గడ్డిపల్లి కి పంపించినట్లు అయితే రైతులకు భూసార పరీక్ష చేసి భుఆరోగ్య పత్రాలు అందజేస్తామని తెలిపారు. మట్టి నమూనాలు సేకరించే విధానానికి 7893989055 నెంబర్ కి కాల్ చేసి తెలుసుకోవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో కే.వి.కే సిబ్బంది ఎ .నరేష్, బచ్చు వెంకటేశ్వర్లు, రైతులు జి. నరేందర్ నాయక్, జి. కళ్యాణి, సరోజన, బి. గోపి తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ ఆదర్శ పాఠశాలల అభివృద్ధి పనుల పర్యవేక్షణ...

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్....

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

శుక్రవారం నాడు, జిల్లా కేంద్రంలోని స్టేషన్ రోడ్డులో గల మండల ప్రజా పరిషత్ పాఠశాల (ఎంపీపీఎస్)ను సందర్శించి, అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ద్వారా గుర్తించిన అభివృద్ధి



పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా తాగునీటి సంపులు, మరుగుదొడ్లను



పరిశీలించి, పకడ్బందీగా నిర్మించాలని సూచించారు. అలాగే వాష్ ఏరియా బేసిన్ లలో ట్యాప్ లను పటిష్టంగా ఏర్పాటు చేయాలని సిబ్బందిని ఆదేశించారు. విద్యుత్తు, కాంపౌండ్ వాల్, గేట్, తదితర మౌలిక సదుపాయాలపై ఆరా తీసి, తగిన సూచనలు చేశారు. ఎటువంటి నిర్లక్ష్యం తగదని, ఈ గుర్తించిన పనులను వేగవంతం చేసి, ఈ నెల 25 లోగా పూర్తిచేయాలని తెలిపారు. ఈ పరిశీలనలో ఆయన వెంట డీఈఓ రాము, సంబంధిత సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ టీచర్‌ను హత్య చేసిన నిందితులు అరెస్ట్

## మూడు రోజులలో మిస్టరీని చేదించిన పోలీసులు.

**తాడ్వాయి, అక్షిత ప్రతినిధి**



ఈనెల 14మండలంలోని తాడ్వాయి,కాటాపూర్ మార్గమధ్యలోని అడవి ప్రాంతంలో అంగన్వాడి టీచర్ రడం సుజాత ను హత్య చేసిన నిందితులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు ములుగు డిఎస్పి రవీందర్ తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ లో విలేకరులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సిసి పుటేజీలు, సాంకేతిక పరిజ్ఞానంతో నిందితులను ఆచూకీ లభ్యం అయిందని ఇందులో భాగంగా శుక్రవారం ఉదయం కాటాపూర్ క్రాస్ రోడ్డు దగ్గర పసర సిఐ శంకర్,తాడ్వాయి యస్ ఐ శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో వాహనాలు తనిఖీ చేస్తుండగా మోటార్ సైకిల్ పై వస్తున్న ఇద్దరు వ్యక్తులు పోలీసులను గమనించి పారిపోవుటకు ప్రయత్నించగా వారిని పట్టుకుని విచారించారని ఇందులో భాగంగా అంగన్వాడి టీచర్ ను అత్యాచారం చేసి హత్య చేసి మూడు తులాల బంగారు గోపి తాడు పుస్తెలను తీసుకెళ్లినట్లు ఒప్పుకున్నారని వివరించారు. నిందితులు ఎటునాగరం మండలం రొయ్యూరు గ్రామానికి చెందిన ఆకుదారి రామయ్య ,పగిడి జంపయ్య యలు ముందస్తు ప్రణాళిక ప్రకారమే ఆమెను హత్య చేశారని తెలిపారు. నిందితులు హత్యకు గురైన అంగన్వాడీ టీచర్ కు గతంలోనే పరిచయం ఉందని విచారణలో తేలిందని వివరించారు . నిందితుల వద్ద నుంచి హీరో గ్లామర్ మోటార్ సైకిల్ తో పాటు మూడు తులాల గోపి తాడు పుస్తెలు స్వాధీన పరచుకుని నిందితులను రిమాండ్ కు తరలించినట్లు డిఎస్పి తెలిపారు. మూడు రోజులలో మర్డర్ కేసును చేదించి నిందితులను పట్టుకొని రిమాండ్ కు తరలించి న సీఐ, ఎస్ఐలను డి ఎస్ పి అభినందించారు. ఈ కార్యక్రమంలో పసర సీఐ శంకర్,తాడ్వాయి ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డి ,ఏఎస్ఐ నారాయణ ,హెడ్ కానిస్టేబుల్ కిషన్,కానిస్టేబుల్స్ పి రమేష్, జే సాంబయ్య ,ఏ రమేష్, రాజీవ్ ,రాజేష్ ,తదితరులుపాల్గొన్నారు.

# మంత్రి తుమ్మలను కలిసిన పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ని మర్యాదపుర్వకంగా కలిసిన ఖమ్మం-వరంగల్- నల్గొండ పట్టభద్రుల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న ( చింతపండు నవీన్). తన గెలుపుకి మీ సహకారం అందించాలని కోరారు. తీన్మాన్ మల్లన్న ను తుమ్మల శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ దొండపాటీ వెంకటేశ్వరరావు ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ రైతు సంఘం నాయకులు నల్లమల వెంకటేశ్వర రావు తదితరులు ఉన్నారు.